REGISTER No. M

చందా సం|| 1-8 రూ. 24-0-0 ప్రతిపత్రిక 1-8 0-1-6.

ఆంధ్రపత్రిక

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. 31701 5 Telephone No. 2544

సంపుటము 17 | చెన్నపట్టణము 1930-వ సం|| జనవరినెల 24-వ తేది శుక్రవారము | సంచిక 248
Vol. 17 | MADRAS, FRIDAY, 24th JANUARY 1930 | No. 248

శ్రీ శుక్లనామ సంవత్సర పుష్య బహుళ [illegible]

చెన్నపురి బజారు ధరలు

1930 వ సం॥ జనవరినెల 24-వ తేది శుక్రవారము

1. ధాన్యములు

చిత్తూరుజిల్లా		
కుసుమ శెనగలు ,, క 45 గంట రు	12 0 0	13 4 0
... ,, డిటో 43	,, 13 8 0	14 0 0
... ,, డిటో 46	,, 16 0 0	17 0 0
రాగులు ... 154 బస్తా 1-8	,, 11 0 0	13 0 0
నువ్వులు ,,	,, 19 0 0	30 0 0

2. ధాన్యము పప్పులు

కందులు బస్తా 1-కి 8 208	,, 16 0 0	10 7 0
పెసలు ,, డిటో	,, 17 0 0	19 0 0
శెనగలు ,, డిటో	,, 14 0 0	16 0 0
మినుములు ,, డిటో	,, 17 0 0	18 0 0
ఉలవలు ,, 195	,, 8 4 0	8 8 0

3. నూనెవస్తువులు

నువ్వులనూనె కా 1-కి	,, 110 0 0	118 0 0
... 1-కి	,, 14 0 0	19 0 0
వేరుసెనగపప్పు కా 1-కి	,, 40 0 0	41-0-0
వేరుసెనగనూనె ... కా 1-కి రు.95		...90
ఆముదము కా 1-కి	99 0 0	102 0 0

4. చిల్లరవస్తువులు

... కా 1-కి	108 0 0	110 0 0
... ,,	60 0 0	65 0 0
మిరపకాయలు (గుంటూరుజిల్లా) కా 1-కి	98 0 0	112 0 0
ధనియాలు ,, కా 1-కి	28 0 0	43 0 0
గుంటూరుపొగాకు ... 1-కి రు 40		45
బెల్లము కా 1-కి	రు 28 0 0	49 0 0
... బస్తా 1-కి	,, 23 15 0	24 2 0
చింతపండు కా 1-కి	,, 38 0 0	58 0 0

5. ఇనుము

... కా 1-కి	,, 80 0 0	81 0 0
...	,, 34 0 0	80 0 0
...	,, 34 0 0	80 0 0

6. నూలు

నం 30 ...	రు 7 12 0
నం 6 ,, ...	,, 4 9 0
నం 24 ,, ...	,, 8 10 0
నం 40 ... 10 ...	,, 10 0 0
నం 20½ ...	,, 6 14 0
నం 40 ...	,, 8 14 0
నం 4 ...	,, 4 8 0
44 ...	,, 5 3 8

7. లోహములు

వెండి 100 తులం 1-కి	రు 50 4 0	రు 50 2 0
బంగారు తులం 1-కి	,, 21 13 6	22 0 0
... 1-కి		18 5 8
... కా 1-కి	,, 245 0 0	247-0-0
... కా 1-కి	,, 8-5-0-0	86-0-0

8. రంగులు

...	
... 1-కి ... 300 రు	రు 47 0 0
,, ... 1 ...	1 10 0
,, 14 రకము	1 10 6
,, 28 రకము	1 9 0
,, 56 రకము	1 8 6
,, 1 ...	1 8 0
... (...)	3 4 0
... 3 ...	1 0 0
... 4	1 3 0

శాసనసభా ప్రశ్నోత్తరములు

(28-1-30 తేది సమావేశము)

పారశాలలందు మహమ్మదీయ బాలికలకు బుడ్లు సప్లయి చేయబడుట.

అబ్దుల్ హమీదుఖాను గారు

ప్రశ్న:— (ఏ) రాయవేలు గవర్నమెంటు వారి శాసనములకు పోవు బాలికలకును, యీ ... మహమ్మదీయ బాలికా పాఠశాల లన్నిటికిని, బుడ్లు సప్లయిచేయబడు విషయమునుగూర్చి గత శాసన సభలో ఆమోదింపబడిన తీర్మానమును కార్యరూపమున పెట్టుటకు యేమి ప్రయత్నములు చేయబడినవి?

(బి) ఎట్టి ప్రయత్నము చేయబడకున్నచో, అందుకు కారణము లేమి?

జవాబు — (ఏ) (బి) గవర్నమెంటు మహమ్మదీయ బాలికా పాఠశాలలలో ఆయిదవ తరగతికంటె తక్కువ తరగతుల బాలికలకు మాత్రమే బుడ్లు సప్లయి చేయబడవలెనను నిబంధన మార్చబడి, అయిదవ తరగతికంటె తక్కువతరగతుల బాలికలలో పదేండ్లకెక్కువవయసు గల బాలికలకుగూడ అట్టి సౌకర్యము నొసంగుటకు ఆయాపాఠశాలల మేనేజ్మెంటులకు అధికారమొసగబడినది.

ఏ. రంగనాథ మొదలియారు గారు

అనుబంధ ప్రశ్న — ఈ సౌకర్యము మహమ్మదీయ బాలికలకు మాత్రమేనా? లేక, ... స్త్రీ లందరికిని కూడానా?

జవాబు — ... మహమ్మదీయ బాలికలకు మాత్రమే.

... డిపార్టుమెంటులలో ప్రమోషనులు

ఏ. రంగనాథ మొదలియారు గారు ప్రశ్న-(ఏ) రెండు లేక అంత కెక్కువ గ్రేడ్లతో గూడిన సర్కారి శేటు సర్వీసుగల డిపార్టుమెంటులేవి?

(బి) తక్కువగ్రేడునుండి యెక్కువగ్రేడుకు ప్రమోషనులకు సంబంధించిన నిబంధనలు, అన్ని డిపార్టుమెంటులలో ఒక్క రీతిగానే యున్నవా? లేనిచో, వివిధడిపార్టుమెంట్లకు వర్తించు ప్రత్యేకనిబంధన లేవి? అట్టి నిబంధనలు ప్రత్యేకముగా వర్తించు డిపార్టుమెంటు లేవి?

జవాబు —(ఏ-బి) ఫోర్టుసెంటు ... లో ఉన్న ... ప్రకటింపబడిన నిబంధనలు మరియు 908 ప్రశ్నకు 15-10-29 తేదిని యొసగబడినజవాబును చూడండి. 3-7-29 తేదిని ప్రకటింపబడిన పబ్లికువారి ప్రకటన నం॥ 293 క్రింద సాధారణనిబంధన 14 ప్రకారము సర్కారీ శేటు సర్వీసులలో ప్రమోషనులు సాధారణముగా జరుగుచున్నవి. కాని ... ప్రత్యేక సంస్థలలో ... ప్రమోషనులు ... నిర్ణయింపబడుచున్నవి.

ఏ. రంగనాథ మొదలియారుగారు అనుబంధ ప్రశ్న — ... ప్రత్యేకసంస్థలు యెట్టివి?

జవాబు — ఇంతర డిపార్టుమెంటులలో వలెనే, యీ డిపార్టుమెంటులయందును ... ప్రమోషనులు ... కూడా వర్తింపజేయబడినవి.

ప్రశ్న — ... ప్రమోషనులకు ... మార్పు చేయ ... ఉన్నదా?

జవాబు — లేదు

నెల్లూరు

(ప్రత్యేకవిలేఖరి)

పినాకినీసత్యాగ్రహాశ్రమమున 8½ నెలలలో జరిగిన అద్భుతమైన పని

జనవరి 21 — శ్రీ పినాకిని సత్యాగ్రహాశ్రమము శ్రీ గాంధిమహాత్మునిచే నెలకొల్పబడి 1921 సంవత్సరమునుండి ఉండియున్నదనుట ఎల్లరకును విదితము. కీ॥ శే॥ మహాశయుడగు మద్దూరి హనుమంతరావుగారు ఈ ఆశ్రమమును స్థాపించుటకై ఇందుచేరి పనిచేసియుండిరి. వారి మరణానంతరము ఆశ్రమము పని కొంతకాలము కొన్ని లోటుపాటులుకలిగి అందునిమిత్తము ఆశ్రమ పునరుద్ధరణమునకై శ్రీ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు, దేశభక్త వెంకటప్పయ్య పంతులుగారును పాటుపడియుండిరి. శ్రీ గాంధిమహాత్ముడు ఈ విషయమును కొంత తెలిసికొనిన పిమ్మట శ్రీ దేశభక్త వెంకటప్పయ్యగారిని ఆశ్రమము పనిని మరింత మెరుగుపడునట్లుగా నియమించిరి. అంతట శ్రీ పంతులవారు ఇప్పటికి పదేండ్లకాలము వ్యక్తులును విచారించి ఇతరముఖ్యులను కలసి మాటలాడి ఆశ్రమమున వృద్ధిపొందుచు ఇతర్యములు పోషితగా నిలబడియుండినందున వానికొరకై పాటుపడవలసినది అవసరమనే అభిప్రాయము మెరుగుపడి కొంతవిరాళములను ఏర్పరచియుండిరి. శ్రీ గాంధీమహాత్మకు ఆంధ్రదేశ పర్యటనము చేయుచున్నప్పుడు నెల్లూరునందు ఆశ్రమవిషయమైన మాటలను మాటలాడునప్పుడు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య ముఖ్యులుగా నెల్లూరివారి యభిప్రాయము తెల్లడియయ్యెను. మహాత్మకుడు పనిచేయువారు ఆశ్రమమునందే నివసింపవలసిన ఆవశ్యకత లేదనియు వారి మతాచారములకు భంగమని తోచినయెడల ఆశ్రమము వెలుపలనుండి అప్పటికి వచ్చి దినమంతయు పనిచేయవచ్చుననియు పరిస్థితులనుబట్టి అంగీకరించిరి. ఆ పైనుకే ఆశ్రమమునందు ఎందరేని పనిజరుగునట్లు ప్రయత్నము జరుగుచుండెను.

ఈనల శ్రీయుత దేశభక్త వెంకటప్పయ్యగారిని మహాత్ముడు ఆశ్రమము విచారణకై (ఏజంటుగా) నియమింపగా వారు తమతరఫున శ్రీయుత వెన్నెలకంటి రాఘవయ్యగారిని ఆశ్రమ విచారించుకొనవలసినదిగా ఏర్పాటుచేసిరి. ఆ ప్రకారము 10-9-29 తేదివాటినుండి ఆశ్రమము, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి విచారణలో నుండియున్నది. అదాది, డిసెంబరు ఆఖరువరకు సుమారు 3½ నెలలలో అయినపని చూచినయెడల వీరు పడిన శ్రమయు ఆశ్రమముయొక్క భావిపురోభివృద్ధియు చదువరులకు గోచరమగును.

విరాళములు వసూలు చేసినది	రు 580/-
మహాత్ముడు గ్రాంటుగా ఇచ్చినది.	రు 1000/-
	కల్లు రు 1580/-లు

విరాళము లిచ్చినవారిలో ఈ క్రిందివారిని పేర్కొనవలెను.

శ్రీయుతులు తిక్కవరపు వెంకటరామిరెడ్డిగారు	రు 350/-
„ చివుకుల మాలకొండయ్య (స్లీపరు)	100/-
„ కూనములూరు శివరామయ్య „	100/-
„ రా. బ. అరుంధల్ల సుబ్బలక్ష్మిరావు గారు	50/-
„ వెన్నెలకంటి రాఘవయ్యగారు	80/-

ఇప్పటికి ఆశ్రమమునందు పనుమీద పెట్టుబడి పెట్టినది రు 580/-లు మాత్రమే అయినను, ఆశ్రమపు వ్యాపారము రు 830/-ల మించియున్నది.

పినాకినీ సత్యాగ్రహ ఆశ్రమమునకు రెండుశాఖలు ఏర్పడుచున్నవి. మైపాడు గ్రామమునందు నేతనేయు మగ్గముల నేర్పరచియున్నారు. వెంకటపాలెం అను గ్రామమునందు ఆప్రక్క చిన్నగ్రామములలోను నడుపుటకు ఏర్పాట్లు గావింపబడినవి. ఈ రెండును బ్రాంచీలుగా చేయవచ్చును. ఇదిగాక ఆశ్రమములోనే కొన్ని మగ్గములు పనిచేయుచున్నవి. ఈ 3½ నెలలకు ఖర్చు ఈవిధముగా నున్నది.

పనిచేయువారి జీతములక్రింద రు 1.8 14-5 (అనగా నెలకు సరాసరి రు 50-లు ఫడేంవి. ఇది చాలతక్కువ అనియు, విశేష త్యాగబుద్ధితో పనిచేయుచున్నారనుటయు ఇందువలన తెలియుచున్నది).

పాకలింది చేయుటకు ఖర్చు	రు 28	10	0
సాదరు నాకితము కలము ఖర్చు	2	10	9
ఆత్మీయులకు భోజనపదార్థములు పొలసామానుఖ	14	7	6
ప్రయాణఖర్చులు, రోటమాటలు	7	14	0
	328	8	2

నేత, వడుకుడు

ఆశ్రమము విచారణలో మొత్తముమీద 56 రాటములు పనిచేయుచున్నవి. ఇవి నాలుగు గ్రామములలో నున్నవి. మైపాడు గ్రామమున 304 గజముల గుడ్డ తయారైనది. ఇందుల క్రయం రు 314 8-9 లు. ఆశ్రమమున 811 8/8 గజముల గుడ్డ తయారైనది. ఇందుల క్రయం రు 577 3-8 ను మొత్తము పనిచేయు మగ్గములు, ఆశ్రమము ఆవరణములో 8 మగ్గములును, మైపాడునందు 6 మగ్గములును, కల్లు 13 (ఇప్పుడు అనగా డిసెంబరు ఆఖరైన పిమ్మట మగ్గములు యెక్కువైనవి. ఆశ్రమము ఆవరణములో ఈనెలనుంచి 12 మగ్గములు పనిచేయుచున్నవి) మైపాడునందు తయారగు వస్త్రములు గజము 0-12-0 అమ్మకధర పడుచున్నది. పల్లిపాడు మగ్గములకుగా, చుట్టుప్రక్కల గ్రామములనుండి కొనుగోలుచేసిన నూలు 665½. వారల క్రయము రు 452-11-6 లు మైపాడు శాఖకుగా కొనుగోలు చేసినది 440 వారలు క్రయము రు 302-8-0 కల్లు 1038½ వారలు. దీనిని 4 లో భాగించి న మనుటకు తేలును. క్రయము రు 715-8-6 వేలశాఖ కృష్ణస్వామిగారు ఒక జిల్లాయొక్క విచారణలో నున్నది. ఈనల, శ్రీయుత వేమూరు లక్ష్మయ్యగారు (బి.ఎ.) వీరు 1921 లో జైలుకు పోయివచ్చినవారు వీరు ఆశ్రమమున చేరి, వీరు మేనేజరుగా యున్నారు. ఒక సమాప్తకలము. ఇదియే ఆశ్రమమునకుగల ఉత్కృష్టలక్షణము.

తోటపనులు

ఆశ్రమమునకు సంబంధించిన తోటభూమి 5 ఎకరాలు ఆశ్రమము తూర్పువైపు సాగుచేయబడి, ఉలవ చల్లబడియున్నది. నూరి 6 ఎకరములు, మెట్టపైరులకైయే ఇతరులకు కౌలుకివ్వబడియున్నవి. ఆశ్రమము తోటలో, మామిడిచెట్లు, మల్లెచెట్లు అరటిచెట్లు మొదలగునవి వేసియున్నారు. సుమారు ఒక ఎకరమందును. ఆశ్రమము ముందువలెగాక ఇప్పుడు మాత్రమునకు రమ్యముగానున్నది.

ఇతరపనులు

ఆశ్రమము ఆవరణములో 7 సంసారములు స్థావరముగా నున్నవి. రాత్రిపాఠశాలలు రెండు ఆశ్రమమువారు ఏర్పరచియున్నారు. ఒక పాఠశాల పల్లిపాడు గ్రామములో జరుగుచున్నది. ఇందు 30 మంది చదువుకొనుచున్నారు. వీరందరును ఎక్కువ విన్నజాతులవారను, సాలెవారును నైయున్నారు. ఇక మరియొక పాఠశాల ఆశ్రమములోనే జరుగుచున్నది. శ్రీయుత భట్టారం లక్ష్మీనారాయణగారు ఇప్పటి ఉపాధ్యాయులై హిందీభాషనుకూడ నేర్పుచుందురు.

నీటివైద్యము

ఈ ఆశ్రమమునకు మరియొక ప్రఖ్యాతికలుగు నదీతీరమున నుండుటవలన, జబ్బుచేసినవారు కొందరు అప్పుడప్పుడు ఇచ్చట కొద్దికాలముండి నీటి వైద్యము (Baths) జరుపుకొని పోవుచుందురు. శ్రీయుత తిక్కవరపు రామిరెడ్డిగారు ఈనల కొన్ని దినములుండివచ్చిరి. ఇప్పుడు హిందీ ప్రచార్ కార్యాలయమువారు శ్రీకూటూరు సత్యనారాయణ వద్దరావచ్చియున్నారు. ఇక్కడ జరుగుచుండును.

14 వ కృష్ణామండల సహకారమహాసభ-ఘంటశాల

ఆన 1930 సం॥ ఫిబ్రవరి 1, 2 తేదీలను శని, ఆదివారములలో దివితాలూకా, దేవరకోట లోకలు బో అసరటిష్టయూనియనులో చేరిన ఘంటశాల గ్రామములో జరుగును.

రావు బహద్దూర్ శ్రీ నరసింహదేవర సత్యనారాయణ పంతులుగారు (అలమూరు) మహాసభకు అధ్యక్షులుగ నుండుటకు దయతో అంగీకరించినారు.

అన్ని సంఘములవారు తమ ప్రతినిధుల పేర్లను ప్రతినిధి రుసుములన్ను ఆహ్వానసంఘములోపు ది 30-1-1930 తేదీలోగా ఆహ్వానసంఘపు కార్యదర్శిగారికి తెలుపవలసినదిగా కోరుచున్నారు.

మహాసభలో చర్చింపనగోరు అంశములను ఈ తా తేది 30-1-1930 ది లోగా పంపగోరెదము.

గొట్టిపాటి బ్రహ్మయ్య,
ఆహ్వానసంఘాధ్యక్షుడు.
కొడాలి నరసింహారావు,
ఆహ్వానసంఘ కార్యదర్శి.

సమదర్శిని-నాయుడు గారు

(శారదామూర్తి - గోల్కొండ రాజకీయ విలేఖరి)

॥ తన యేలిన యుద్ధం బోరు

ఇంఘా యిటు నిట్టు సెప్పు మని యడిగినం జె

ప్పని నాయుడు పక్షము జె

ప్పి [illegible] — శారదమూ

శారదా మూర్తిగారు సమదర్శిని ప్రధాన వ్యాసములో గాని ఇతర వ్యాసములలో గాని నాయుడు గారిపై ఆరోపించు నిందలెట్టివో, అవి యెంతవరకు సత్యములో ఒక్క శ్రేయము కోరువారందరు గమనించుట ముఖ్యము. ప్రధాన వ్యాసములలో వారు పేర్కొనిన దోషముల చర్చ వేరొక వ్యాసమునకు వదలి, ప్రస్తుతము శారదామూర్తి గారు ఆరోపించిన నిందలకు సమాధానములతో నీ వ్యాసము ముగించెదను

శారదామూర్తిగారు ఆరోపించు తప్పులివి మొదటిది: నాయుడుగారు కాంగ్రెసు సభ్యుల చేర్పించు పుస్తకములు పంపుమని నాగేశ్వరరావు పంతులు గారికి లేఖ వ్రాయుట. రెండవది బ్రాహ్మణేతరులందు భావభేదము కల్పించుటకుగాను, గాంధి మహాత్ముని షష్టిపూర్తి మహోత్సవమునందును, విసెంటు దొరసాని జన్మదినమునను, నాయుడుగా రుపన్యసించుట మూడవది మద్యపాననిషేధ ప్రచారమును నిరసించుచు మద్యపాననిషేధ సంఘము సభ్యులుగ నుండుట నాలుగవది శుద్ధ అసత్యకరము కాలగా బ్రాహ్మణేతర సభాధ్యక్షోపన్యాసమున నొక్కిచెప్పుచు విషయనిర్ధారణ సభకు పట్టుబడితేతే విచ్చుట

మొదటి తప్పు

ఈ పట్టికలోని మొదటి తప్పు నాగేశ్వరరావు పంతులుగారికి లేఖ వ్రాయుట జస్టిసుపక్ష నాయకుడై యుండి కాంగ్రెసుపక్ష నాయకుని కాంగ్రెసు సభ్యుల జేర్పించు పుస్తకములను పంపుమని వ్రాయుట తప్పిదము కాదాయని యీగూఢ లేఖకుని వాదము కాబోలు! కాంగ్రెసుయొక్క ఋజువును గుర్తించి కోయంబత్తూరు బ్రాహ్మణేతర మహాసభలో జస్టిసు పక్షము ఇష్టమున్నగో, కాంగ్రెసు సభ్యత్వము బడయవచ్చునను తీర్మానము ప్యాసయి యింతవరకు రద్దుగాకుండ నిలచియుండ, నాయుడుగారు కాంగ్రెసులో సభ్యులుగ నుండుటలో గాని, అందు సభ్యులగోరిగరు జేర్పించుటలో గాని తప్పు ఏమియుండు [illegible] చేయువారికన్నా [illegible] లేదు అం దులో [illegible] అఖిలభారత కాంగ్రెసు కమిటీయందు సభ్యత్వము పొందినవారు, కాంగ్రెసు సభ్యులను జేర్పించుటకు పుస్తకములు పంపుమని నాగేశ్వరరావు పంతులుగారికి లేఖ వ్రాయుట తప్పిదమా? మస్లిమ్‌లీగ్, హిందూమహాసభలవలె, సుశిక్షితము నయిన కాంగ్రెసుయందు చేరి యెందుకు పనిచేయకూడదు? ఎన్నోస్లు మునిసిపల్ రాజధానిసభలయందుల చర్చించుచు ఉన్నకుండుట? అని కోయంబత్తూరు మహాసభ జరిగినప్పుడు జస్టిసు పత్రిక అధికారికముగ యెన్ని వ్యాసపరంపరలు ప్రకటించినది! అట్టి సమయములో నాయుడుగారు కాంగ్రెసుతోచేరి అపకారమాయెనా? ఉత్తరములు వ్రాయుటలో ఏమి లోపము నిగిడె? ఆశ్చర్యము! నాగేశ్వరరావుగారి జీవిత సంగ్రహము వ్రాసి, వేనోళ్ళ నెన్నో స్తుతులను బహుమతినందు కొను దుర్దశ్యములో వారిని ముఖమున పొగడుచు నేయు కొక వ్యక్తి మారు పేరుతో యిట్టి వ్రాతల వ్రాయుట కడు చిత్రము. ఇప్పటికైనను ఈ వ్యక్తి నిజరూపములు వెల్లడికాకమానదు కోమసర్పిన అప్రకటితవరకు క్షమాపణ కోరుగానుగాక. లేఖకుని చరతో ఏమి బయటపడునో పాఠకులే గమనింతురు గాక

రెండవ తప్పిదము

బ్రాహ్మణేతరులందు భావభేద మేర్పరచునట్లు నాయుడుగారు గాంధిమహాత్ముని షష్టిపూర్తి మహోత్సవముననూ, విసెంటు జన్మదినోత్సవము నందును ఉపన్యసించుట కిది పట్టిమాపె, జస్టిసు పక్షమునకు జెందినవారెవ్వరును సర్వపక్షసమావేశములందు నైనను పాల్గొనగూడదా ఏమి? అంతయు మహాత్మునకు విసెంటు మొదలగు దేశనాయకుల నామోచ్చారణమైనను చేయుట తప్పిదము కాబోలు! ఎట్టి నియమములు ఎట్టి కట్టుబాటులు మహాత్ముని షష్టిపూర్తి మహోత్సవమున, అన్నిపక్షముల వారును మాట్లాడినారు. చివరకు మంత్రి వర్గమునకు చెందిన సుబ్బరాయనిగారు నైతము మాట్లాడిరి. అట్టిచో జగదేకవీరుడు మహాత్ముని షష్టిపూర్తి మహోత్సవమున వారికి చిరాయువు కలుగుగాక యని ప్రార్థనము [illegible] వారలకేల మూలం [illegible] తా దరణము వల్లనే యింక నిట్టి ధర్మము పాటింపరాదా? మన బ్రాహ్మణేతరులందు భావభేదమేర్పడునా? ఈనాటి ద్వంద్వము కలుగునదేమేలు

ఇది మూడవ తప్పిదము.

మద్యపాననిషేధ ప్రచారమును నిరసించుచు మద్యపాన నిషేధ సంఘమున సభ్యులుగ నుండుట యింతకంటె ఘోరకలి యింకేదియు కానరాదు. ఇట్టి అసత్యము లాడుటకు యెట్లు మనసొప్పెనో దైవమునకే యెరుక. ఈ వాక్యము లిఖించు నట్టి వారైనను నాయుడుగారిని సందేహింపక మానరు నాయుడు గారు తమ అధ్యక్షోపన్యాసము నందు నిషేధమును గూర్చి తమ అభిప్రాయమును ఈ విధముగ తెలియపరచిరి

"మధుపానసమస్యనుగూర్చి ముఖ్య అభిప్రాయము మా గ్రము 20 ఏండ్ల లోపునకో లేక ధర్మసమ్మతమగు నొక నిశ్చిత కాలములో సంపూర్ణ నిషేధము సాధించుట యని అంగీకరింపబడెను ఇంతట గమనింపవలసిన ప్రాముఖ్యాంశము అట్టి సాంకేతిక స్వాంతంత్ర్య ప్రభుత్వమునందు అబ్కారీ వ్యవహారము లీవిధముగను విజయవంతముగ సాధించుటకు తీవ్ర ప్రతిబంధకముగ నున్నది కాని ఎటులయినను సముచితవిధమున ప్రారంభింపవలసియున్నది మధుపానము దోషమని ప్రజలకు బోధించుటకు ప్రత్యేకముగ ప్రచార మొనరింపవలసిన ఆవశ్యకము లేదని నాయభిప్రాయము. కాని నిషేధము అమలుపరుప యత్నించుటకై ఆయా ప్రాంతములయందలి మధుపాన లేశాలయములను మాత్రము పాటించదగును ఈ విషయమునందు ఒక నిష్కృష్ట యగు కార్యక్రమ ముండవలయును అట్టి కార్యక్రమము నేర్పరచిన యంత్రక్రమముగ నద్దానిని సాధింప కృషి యొనర్పవలయును

ఇవి వారి సూచనలు. ఇందు వారు మద్యపాననిషేధమునకు వ్యతిరేకులని యెట్లు చెప్పగలరో నాకు బోధపడుటలేదు మద్యపాన నిషేధము నిర్ణయము ప్రకారము 20 సంవత్సరములలో పూర్తికావలయునన్న, నిష్కృష్టమగు కార్యక్రమ ముండవలయును గాని ప్రస్తుతము మంత్రులుగ మున్నవారు తలపెట్టిన ప్రచారము లాభదాయకము కాదని వారభిప్రాయమై యుండ భిన్నాభిప్రాయ సూచకములగు అత్యంతరవచనములుగ వుండిన యీ శారదామూర్తిని సూచింపవలయునో లేక మరేమి చేయవలయునో ప్రాజ్ఞులే నిర్ణయింతురు గాక

ఇక మిగిలిన దోషారోపణము శుద్ధ అభిమానులయొక్క పట్టుదలతోనే చాల్పుట శుద్ధులయొక్క ప్రాముఖ్యత యొక్క చెప్పినంతనూ, తమను వారు శుద్ధులనే నిగ్రహించవలయునను నిర్ణయము లేకపోయినను విషయనిర్ధారణసభలో నాయుడు ధరించినది శుద్ధులయినది కానిది నిర్ణయింపలేనివారు బాధ్యతగల పెద్దమనిషిపై నిందారోపణ చేయుట న్యాయము కాదని మనవిచేయుచున్నాను, వారు ధరించినది ఆర్నాడు శుద్ధము, సామ్రాజ్య శాసన సభ్యులగు దోరస్వామి అయ్యంగారు ఢిల్లీనుండి తెచ్చి నాయుడుగారికిచ్చిన శుద్ధము, శుద్ధ ప్రచారకులగు పి. వి. రంగంశెట్టిగారు నాకీ యథార్థము తెలియపరచినారు సందేహముకలవారు పైయిరువురు పెద్దమనుష్యులనుండి సమాధానములు తెప్పించుకొని శారదామూర్తిగారికి తమ జవాబీయవచ్చును.

ఇట్టి అనేకనిందలతో శారదామూర్తిగారి వ్యాసము ముగింపబడిన యింత ఆశేషము పొందుటకు వీలుండదు. ఈదిగువ నుదహరింపబడిన నిష్పాక్షిక మగు ప్రతివాక్యములను శ్రద్ధతో పరిశీలించినచో శారదామూర్తికి తప్పు మింటకు బయలుపడగలదు

"నేనెవ్వనికైనను గల కమ్మసంఘమున శ్రీ మునిస్వామి నాయుడుగారు దృఢచిత్తులు. అర్థనానృత్తములో తప్పు తెక్కువ చేయుకొనుచుండుటకు మిగుల ప్పియుండగ నెవ్వరూ ప్రకటనకన్న సార్వాహార నిర్వాహణములో శీఘ్రపెక్కువ దృష్టిగలవారు నిగ్రహము లేని సాధురే కాని యీనాటి వెంకన అనుగ్రహాగ్రహ పేష పిడెట్టుల తోప బాటున్నది శాసనశిక్షంతర విషయముల స్వతంత్రమైన నిర్వాహకత్వము గల దేశహితుకే అయ్యెను యొవ్వతోను యెక్కువ సంబంధము పెట్టుకొనని గట్టిదు యెవ్వరేమన్నను ఈయన నిరపాయకరుడు."

చూచితిరా యీ ప్రశంసాపత్రమునందే ఎవ్వరేమన్నను ఈయన నిరపాయకరు డనే సమ్మతితోడనే యని కాబోలు, ఇట్టి డిట్టు సాహసించి నాయకశిఖామణిని తిట్టుట క్షమించి పై పేరాలో నుదహరింపబడిన ప్రతివాక్యము పాఠకులు మరల నొకసారి తిలకించి చూచినచో యెట్టి సామాన్యభావమైనను మదిలో స్ఫురింపగలదో విచిత్రముగ. నాయుడుగారు నిగ్రహము లేని సాధువట స్వాతంత్ర్యమునందు మిగులనుసరించి యెదుగనివారట అనుగ్రహాగ్రహ పేష పిటి కింకను వీలు లేదట పార్వాహార నిర్వాహణదక్షత కలదుగాని తదితర విషయములను తలపెట్టరట ఇంకను ఇట్టి నిందామూలకములగు వాక్యములెన్నియో ఆ వ్యాసమందుండవచ్చునని యెన్నియో వీటికేమిగాని నాకు నిట్టి అల్పజ్ఞానములో యింత తలబద్దలు కొట్టుకొనుచున్నను శ్రీ శారదామూర్తి పుపయోగించిన, యొక్క మాటకు వాక్యము దొరకు. అందులకై నేనే వ్యాసమునకు భాగము నింపలి సహకరించి శ్రీ శారదామూర్తిగారిని బహిరంగ ప్రశ్న అడుగుచున్నాను అద్దానికి సరియగు సమాధానము శ్రీ శారదామూర్తిగారియొద్దనుండి పరిపూర్ణముగ నిచ్చి నచో నాకత్యంత సంతోషము శ్రీ శారదామూర్తిగారికి తగు జవాబీయగలరని నమ్ముచు "గోష్ఠీజనముగల కమ్మసంఘమున నుద్భవించి" అను వాక్యమునగల గోష్ఠీశబ్దమున కర్థమేమియని అడుగుచున్నాను. అందులకుమా జవాబుకు కమ్మసంఘమంతయు యెదురుచూచుచున్నదని మరియు నొక్కిచెప్పుచున్నాను

ఇట్టి వ్యంగ్య ప్రధానమగు వ్యాసమును తిలకించిన వెంటనే శాంతిగల పరిచయముతో సమదర్శిని పత్రికాధిపతులగు శ్రీ సుబ్రహ్మణ్య శ్రేష్ఠిగారికి ఇటువంటి శారదామూర్తులకు పత్రికను దూరముగ నుంచవలసినదని నేనొక లేఖను వ్రాసితిని. అందులకు సమాధానముగా నెల్లూరు సభాధ్యక్షులను గూర్చి విలేఖకుని అభిప్రాయము లన్నియు ప్రచురించుచున్నామనియు ప్రస్తుత మీ వ్యాసమునకు ఇంచుమించుగ జవాబుగానున్న గోల్కొండ పత్రికా రాజకీయ విలేఖరి వ్యాసమును తమపరి సమదర్శిని సంచికలో పునర్ముద్రించితి మనియు నాకు జవాబు వచ్చినది

గోల్కొండ రాజకీయ విలేఖరి వ్యాసములో శారదామూర్తికి జవాబుగానుండు వాదమేమియు కానరాదు. వాదములు రెండు విధములనియు అందు రెండవశాఖకు స్టేట్సుమన్ నిర్వచనము నాయుడుగారికి సరిపోవుననియు కనుపరుచుచున్నది. ఇదియే కాబోలు శారదామూర్తి గారలకు సరియగు జవాబని పత్రికాధిపతుల్ కూడ తలచినది

ఈ రెండు వ్యాసములు చదివినపిదప నాకొక ధర్మసందేహము మిగిలియున్నది అది యథార్థమేయని నా అంతరాత్మ యందుకున్నది అందుచే నేని ప్రశ్నలకు జవాబు నిమ్మని పత్రికాధిపతులను అడుగుచున్నాను. జవాబు రానిపక్షమున నా యీ ప్రశ్నలు యథార్థములని లోకులు నమ్ముదురు గాక

ఎవరీ శారదామూర్తి? యెవరీ గోల్కొండ రాజకీయ విలేఖరి? ఈ రెండు వ్యాసముల రచనయు ఒకవిధముగ నుండుటయే గాక అందు అంగలూరునందు జరిగిన కమ్మమహాజన సభను గూర్చియు పండిత గాజుల రామమూర్తిగారి మహోపన్యాసమును గూర్చియు వారి కోపమును యథార్థముగ కనుగొనుటకు గూర్చియు నుండుటవల్ల మాకు విశేషసంశయము కలుగుచున్నది. సందేహమేమైన గలదో వారి యిరు ప్రస్తుత సమదర్శిని సంపాదకులలో నొకరని సందేహించుటకు వీలులేదా? యెందుకనగ నాలుక కలదు ఆ రెండు వ్యాసములు ప్రస్తుతము తొలగింపని సంపాదకులకు శ్రీయుత పండిత గాజుల రామమూర్తిగారు రచించినవి గావా. యజమాని వ్రాయమనిన వ్రాయక తప్పునా? వారు మాకు చెప్పవలెనని వ్రాసినచో యింకను గోంగ మండలిదిక్కని గోప్ప కోరే వుగించితిని నన్నేమి చేయుదురు అని రామమూర్తిగారు వారిని కరిపించక కృష్ణాజిల్లాసభ్యులతో చెప్పియుండలేరా.

ఏమన్నా పత్రికాధిపతులేల యింత శ్రద్ధలేని తమ సంపాదక వర్గముతో ఇట్టి అనాగరిక వ్యాసములు వ్రాయించుట కంగీకరించ సాగిరో తెలియగలదు. ఇట్టి సమదర్శిని అయినది యీ పత్రికారాజము

గూడపల్లి రామబ్రహ్మము.

అఖిలభారత మహిళాసమావేశము

నిన్న గావింపబడిన తీర్మానములు

స్వదేశసంస్థానములనుకూడా విశాలా శాసనమును గావింపకోరుట

లాంహోరు, జనవరి ౩౦.—అఖిలభారత విద్యావిధాన సంస్కరణ మహిళాసమావేశమువారు నేడు ముఖ్యతీర్మానముల నెక్కింటిని గావించిరి. తంజావూరు లేడీ సరస్వతి బాయిగారు సంస్థానములలో శాసనాధికారముండవలయుననియు భర్త మరణించిన యెడల విధవకు పురుషులకెంత సంతతి యాధికారము కలదో అంత యధికారము లభింపవలయుననియు కోరు తీర్మానమును కోరకే ప్రతిపాదించెను.

పురుషులతో సమానస్వత్వము

పురుషులయంతట స్త్రీలకు సమత్వముండవలయుననికోరుచు, హిందువులకుమిద్యాసక్తికములచే సంపాదించెడి స్త్రీలకు చెందవలయునని కోరు జయకరుగారి చట్టము పొందవలసినదని కలపగుమనుచున్నది. ఈ తీర్మానమును కూడా ... ప్రతిపాదించెను.

హిందూ వితంతువులకు వారి గర్భిణీ యాస్తిలో భాగము కొరకు ప్రవేశింపజేసిన కోరదాగారి చట్టము కూడా సమావేశము వారిచే విమర్శింపబడెను

స్త్రీలకుకూడా శిక్షింపబడవలయును

అస్పృశ్యతను బాపుటకును, త్రాగుడును తగ్గించుటకును జరుగుచున్న యుద్యమములకు తమ సమ్మతిని సమావేశము వారు తెలిపియున్నారు. మరియు, పశుప్రవృత్తిని నిర్మూలింపుటకు ప్రవేశపెట్టబడిన ముక్తులక్ష్మి గారి చట్టమును బలపరచుచు, పశుప్రవృత్తిని నడుపుచున్న స్త్రీలకు కూడా శిక్షింపవలయునని తీర్మానింపబడెను. మొదటి తీర్మానమును శ్రీమతి సరోజినీ దేవి (అధ్యక్షురాలు) గారే ప్రతిపాదించిరి. రెండవ తీర్మానమును ... ప్రతిపాదించెను. ... బలపరచెను.

శారదాశాసనము గావింపబడినందులకు సంతోషము తెలుపుచు, కన్యలకు వివాహవయస్సును 16 క్రిందనూ, బాలురకు 21 క్రిందనూ మార్చవలయుననియు శారదాశాసన తిరస్కారములకు పెట్టుటకు శాసనసభల కనుకూలపరచవలయుననియు, వివాహములను, జననములను రిజిస్టరు చేయుంపవలయుననియు, శారదాశాసనము నతిక్రమించుటకు వీలులేకుండ చేయుటకై స్వదేశసంస్థానములు ... శాసనముల గావింపకోరవలయుననియు, పూర్వాచారముల ప్రతిఘటన యనుచితమనియు ... ప్రతిపాదించిన తీర్మానము సర్వానుమతిగా ... తీర్మానము ... స్త్రీలకు ... కోరుచున్నది.

స్త్రీలను శాసనసభల కెన్నుకొనవలయును

ప్రధాన రాజకీయకులము ప్రతినిధులలో స్త్రీలు అభ్యర్థులుగా నిలువవలయుననియు ... కోరుచున్నది. దీనిని సరోజినీ దేవిగారు ప్రతిపాదించెను.

అన్నిస్థలములను స్త్రీలే యాక్రమింపవలయును!

... శాసనసభలయందలి సభ్యత్వముంతయు స్త్రీలే ... సమావేశము ... చేయుచో, దేశక్షేమము ..., ప్రజలే ... శాసనముల గావించు ... కాలహరణమును జరుగదు (శ్రీ త్రి.)

అలహాబాదు విద్యార్థిసభ

కాంగ్రెసు లక్ష్యము సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానమునుగూర్చి యుపన్యాసించుట

అలహాబాదు, జనవరి 31.—కాంగ్రెసు మహాసభవారి సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానముయొక్క భావమును తెల్పుటకు ... అలహాబాదు యూనివర్సిటీ యూనియను హాలులో పండిత జవాహరలాల్ నెహ్రూగారి అధ్యక్షతన ... తీర్మానమునుగూర్చి పండితులు ... కాంగ్రెసు ... సంపూర్ణ స్వాతంత్ర్య ... యుపన్యసించెను.

... విద్యార్థులు ... సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానమును బలపరచుచు తీర్మానము ... గావించియున్నారు. (శ్రీ త్రి.)

జాతీయపతాక వందనోత్సవము

26 జనవరి 1930

లాహోరు కాంగ్రెసు ఈ 26 తేదినే సంపూర్ణస్వరాజ్య దినోత్సవముగా మహోత్సవముగా ప్రతిగ్రామమున జరుపవలయునని తీర్మానించినది. జాతీయమహాసభాధ్యక్షులైన శ్రీ జవహర్ లాల్ గారు తీర్మానమును వ్రాసి ప్రకటించియున్నారు. ... కాంగ్రెసు జాతీయపతాక వందనోత్సవముగా ప్రతినెలా ఆదివారము ఉదయము 8 గంటలకు ప్రతిగ్రామమున జరుపవలయునని తీర్మానించియున్నది. రెండు మహోత్సవములు కలిసివచ్చిన యీ జనవరి 26 తేది మహాదినము. యీ మహాదినమును ప్రతిపౌరుడును తెలిసికొనవలసి యున్నది. మహావైభవముగా యీ యుత్సవము జరుపవలయును. ఉపన్యాసవేదికల నుండి కార్యక్రమమునకు దిగవలసిన ప్రసంగమునను యీ 26 వ తేదినే సంపూర్ణ స్వరాజ్యమునకై ప్రతిజ్ఞచేయు తెలిసికొనవలయును. అప్పుడే భారతమాత తన పుత్రులు సర్వసిద్ధులని సంతసించును. కావున గ్రామనాస్తవ్యులెల్లరు యీ మహోత్సవమున పాల్గొనవలయును. సంపూర్ణ స్వరాజ్యము కొరకై సంసిద్ధులమై యున్నామని ప్రతిజ్ఞచేయ తెలియపరచవలయును. కాంగ్రెసు సభ్యులగు యీ మహోత్సవమును జరిపి దేశసేవ చేయవలయును. యిదియే ప్రతిజ్ఞకు తెలుపబడ్డ ... జాతీయ పతాకలు ప్రతియింటిమీద ప్రతిస్థలమున ఎగురవేయవలయును. ప్రతిజ్ఞ చిన్న పత్రికలను సంపాదించి ... గాంధిటోపీలుండగా ధరించి యితరులను ధరింపజేయవలయును. మేళతాళములతో జాతీయపతాకను గ్రామమున పూరేగించి ... భారతమాత చిహ్నమైన పతాకకు వందనము చేయవలయును. తరువాత సంపూర్ణ స్వరాజ్య కార్యక్రమమును నడుపవలయును. ... యెల్లరు యుత్సవమునందు పాల్గొందురుగాక.

సూర్యదేవర సంజీవరాయుడు,
గుంటూరుమండల హిందూస్థాన సేవాదళ కార్యదర్శి.

ఆంగ్లదేశీయులకు గాంధిమహాత్ముని సందేశము

బాహ్యప్రతికూలతలో సంబంధించిన మహాసంరంభము ప్రారంభము గానున్నది

"బాహ్యప్రతికూలతలో సంబంధించిన మహాసంగ్రామముగా పరిణమింపగల స్వరాజ్యసమరము ప్రారంభము కానుండుటచే నీసమయమున ఆంగ్లదేశీయులలో నాకు పరిచితులు నపరిచితులునగు మిత్రులకందరికిని నేను కొన్ని విషయములను తెలుపుట నా కర్తవ్యమైయున్నది. వ్యక్తులుగాని సంఘములుగాని ప్రజలుగాని ఆత్మగౌరవముతో ... సమస్తమును సహించుటయే కాని ... కాంగ్రెసు మహాసభ ... సంపూర్ణ స్వరాజ్యమే గాని అధినివేశస్వాతంత్ర్యము గాదని ప్రకటించుట తప్ప మార్గాంతరము లేకుండెను. ఆంగ్లదేశీయులను మిత్రులలో భారతదేశాభివృద్ధిని మనఃపూర్వకముగా, కోరుచున్నవారందరును ఈ స్వాతంత్ర్యసమరమున భారతదేశముకుతోడ్పడుటకు కనకాంక్షుకలరు. సంపూర్ణస్వరాజ్యమనగా అహంకృతితో కూడిన పొటపొటములు గాదు. ... ద్వేషముతో కూడినది గాదు. ... సత్యాగ్రహము ... ఆంగ్లదేశీయులను మిత్రులకు సంపూర్ణవిశ్వాసమే యుండునను నమ్మకముతో "నేను బ్రిటిషువారి బంధములను త్రెంపుకొనుటకు ... బ్రిటిషువారికి ... తెలియజేయుచున్నాను" అని మహాత్ముడు వ్రాసినవ్యాసము నిన్న 28 వ తేదిని వెలువడిన యంగు యిండియాలో ప్రకటింపబడెను. (ఆ.త్రి.)

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

ఏప్రిల్ మొదటి నెలనుండి ప్రారంభమగు 1930 సం॥ మునందు కార్పొరేషను స్థాపనందు ఈ క్రింద తెలుపబడిన సామానులను సరఫరా చేయుటకు టెండరులను పంపుకొనవలెను. సదరు టెండరులు మద్రాసు కార్పొరేషను కమీషనరుగారిచే 17–2–1930 తేది సోమవారము సాయంత్రము 3 గంటలవరకు పుచ్చుకొనబడును.

సెక్షన్ 'A' { I జమ, ఎంజనీరింగు; II కరముట్లు, ఎంజనీరింగు; III గొట్టముల ఫిట్టింగులు

సెక్షన్ 'B' { I లోహములు; II చిల్లరవస్తువులు

సెక్షన్ 'C' { I ఆయిల్సు, చమురులు; II రంగులు, వార్నిషు ... రాలు; III సబ్బులు, డిస్ ... పెక్టంటులు ...; IV బ్రిక్లు

సెక్షన్ 'D' { I ... (కోసినవి & కోయనివి) మొద్దులు; II కట్టడమునకు కావలసిన సామానులు; III చిల్లర సామానులు; IV ...

యునిసిపల్ ఖజానాలో ... చెల్లించి, షరతు ... రసీదు లేక ... టెండరుతో పంపుకొనవలెను.

రెవెన్యూ ఆఫీసరు గారికి ... పెట్టుబడి ... చెల్లించవలసిన, ముద్రింపబడిన టెండరుఫారములను, ... కంట్రాక్టు ... పొందవచ్చును

రిప్పను బిల్డింగ్సు, మద్రాసు, 22–1–1930 } ఇ. హోర్ గ్రీసోల్,
కమీషనరు

ఆర్యసమాజవివాహములనుగూర్చి భారతశాసనసభలో చర్చ

తీర్మానము అభిప్రాయమునకై పంపబడుట

కోస్తావాణిజ్యచట్టమును మరల అభిప్రాయమునకై ప్రకటించుట

ఇక్‌లెండు ట్రేడుమార్క్స్ చట్టము ఆమోదింపబడినది

శారదాగారి కోర్టుఫీసు సవరణచట్టము సెలెక్టుకమిటీకి పంపబడుట

(అసోసియేటెడ్ ప్రెస్)

ఢిల్లీ, జనవరి 28—శాసనసభ సమావేశమైనప్పుడు యథాప్రకారముగా కొలదిమంది మాత్రమే సభలో నుండిరి, కరతాళధ్వనులు చెలంగుచుండ సర్ హ్యాస్టోక్ గారు రాజభక్తిప్రమాణమును గైకొని సభ్యులైరి.

పార్లమెంటు మహాసభలో కార్మిక సభ్యులగు కమాండరు కెన్‌వర్థీగారు రాజప్రతినిధిగారికి ప్రత్యేకింపబడిన ఆసనముల యందు దూపస్థులై యుండిరి. ఆక్యక్షుని ఆజ్ఞలు రాజప్రతినిధిగారి యొసనములకును అధికారుల గాలరీలకును వర్తింపదు.

కావున సభాధ్యక్షుడగు పటేల్ గారు వచ్చి అధ్యక్షపీఠము నందు కూర్చుండుటకు కొంతకాలము పూర్వము కెన్‌వర్థీగారు వారితో సంప్రదించిరని అసోసియేటెడ్ ప్రెస్ లాబీ విలేఖరికి తెలిసినది. భారత శాసనసభలోని పోలీసు యేర్పాటులవిషయమై ఇర్విన్ ప్రభువు యెట్లు చేయునో తగాదా పెట్టుకొనక్కరలేదని సభ్యులు ఆలోచించుచున్నారు ... విషయము తప్ప సభికులు మరేవిషయమును ముచ్చటించరేరు.

అధికార కార్యక్రమము

వచ్చేవారము సభలో నిర్వహింపబడు అధికార కార్యక్రమమునుగూర్చి ప్రకటన గావించుచు సోమవారమునాడు ఇకటెంట్సు డిజైన్సు ఆక్టును సవరించుటకు బిల్లు బుధవారమునాడు సేల్ ఆఫ్ గుడ్సు బిల్లుకు సవరణచట్టము కాంట్రాక్టు ఆక్టు సవరణచట్టము స్థగితమైయున్నచో ట్రాన్సుఫరు ఆఫ్ ప్రాపర్టీ బిల్లు సవరణచట్టము విచారింపబడునని క్రెరార్ గారు చెప్పిరి. ఈ బిల్లు సోమవారము లామెంబరుగారిచే ప్రతిపాదింపబడునని వారనిరి.

ఆర్యసమాజ వివాహములు

ఆర్యసమాజమువారి వివాహములను న్యాయసమ్మతమైనవిగా చేయుటకు ముక్తార్ సింగుగారు ప్రతిపాదించిన తీర్మానముపై సభవారు చర్చ ప్రారంభించిరి.

మిస్టర్ ఈశ్వరన్ గారు బిల్లును మనఃపూర్వకముగా సమర్థించిరి వారిట్లు చెప్పిరి:—ఈ బిల్లువలన రెండు సారాంశములు గలుగుచున్నవి ఒకటి ఆర్యసమాజమునకు వారు యీ బిల్లును కావలెననుచున్నారా? రెండు బిల్లులో తీవ్రముగా నాక్షేపింపదగిన యంశములేమైనగలవా? ఈ బిల్లును ప్రతిఘటించువారు ఆర్యసమాజములో సభ్యులు కారు. రెండవది దృష్టివిషయమును పాటింపకుండ ఆర్యసమాజమువారు వివాహము చేసికొనదలచుచో సమాజస్థులు కానివారు అభ్యంతరము పెట్టుటకు వీలులేదు

డాక్టరు సుబ్రహ్మణ్యము:—శారదా బాల్యవివాహ నిషేధక చట్టము మొదట హిందువులకే వర్తింపవలెనని తలంపబడెను. కాని అది సెలెక్టు కమిటీలోనుండి బయటకు వచ్చిన తరువాత హిందువులు కానివారి కందరకు వర్తించెను.

మిస్టర్ ఈశ్వరశరన్:—మరల నట్లు జరుగకుండుటకు గాను సెలెక్టు కమిటీలో తీవ్రముగా యత్నింపవలెను. మీయభిప్రాయములను సెలెక్టుకమిటీలో బాగుగా వ్యక్తముచేయుగల వారికే మీ రెన్నుకొనవలెను.

నెహ్రూ:—సమాజస్థులు యీ బిల్లు కావలెనను చున్నారని యిబ్బందియేమున్నది? ఈ బిల్లుపై అభిప్రాయము సేకరించు నవసరమున్నదా? అనువిషయము నిర్ధారణ యగును.

ఈశ్వరశరన్:—ఇప్పుడు అభిప్రాయములు సేకరించ మొదలుపెట్టినచో చాల కాలవిలంబన మగును. శారదాచట్టమువలన పూర్తిగా నైతిక బాధను పొందినవారి భయములు మీరు చెప్పినను తొలగవు. సంఘసంస్కరణమునకు వారు సంపూర్ణముగా ప్రతికూలురై యున్నారు. బిల్లు వ్రాయుటలో చాల లోపములున్నవి. అవి సెలెక్టు కమిటీలో సరిచేయబడును.

మౌలానా షాఫీదావూదీ

బిల్లును ప్రతిఘటించుచు దాని ఫలితములు చాల ప్రాముఖ్యత వహించునని మౌలానా షాఫీదావూదీగారు చెప్పిరి. ఆర్యసమాజస్థులకును, హిందువులు కానివారికిని వివాహములను న్యాయసమ్మతమైనవిగా చేయుటకు బిల్లు ఉద్దేశించుచున్నది. అట్టి స్థితిని తాను తీవ్రముగా ప్రతిఘటించెదనని వారనిరి. సెలెక్టుకమిటీకి పంపుటచేత బిల్లునందిమిడియున్న సూత్రములను తామొప్పుకొంటిమని యర్థమగును. ఈ బిల్లులోనుండి మహమ్మదీయస్త్రీలను తీసివేసిన తప్ప తాను బిల్లును ప్రతిఘటించెదనని వారనిరి.

పండిత హృదయనాథకుంజ్రూ

ప్రజాభిప్రాయమునకై బిల్లును పంపవలెనను ప్రతిపాదనమును పండిత హృదయనాథ కుంజ్రూగారు ప్రతిఘటించిరి. బిల్లును తక్షణమే చర్చింపవలెనని వారు కోరిరి. రెండుసంవత్సరములకు పూర్వము మద్రాసులో స్వామి దయానందస్వామి సాంవత్సరిక సభయందు ఆర్యసమాజమువారిలో నంతర్వర్ణవివాహములను న్యాయసమ్మతమైనవిగా చేయవలెనని ఒక తీర్మానము ఆమోదింపబడెను ఇంతేగాక పంజాబులోను, సంయుక్తరాష్ట్రములలోను ఆర్యసమాజస్థులు బిల్లును అంగీకారము తెలిపిరి. ఈబిల్లువలన వివిధమతముల వారికిని వివాహములు జరుగుటకు ప్రోత్సాహము కలుగదనిగాని, ఒక మతమువారు యింకొకమతము స్వీకరించుటకు ప్రోత్సాహము గలుగునవిగాని చెప్ప వలనుపడదు. హిందువులను మహమ్మదీయ మతములో చేర్చుటకును మహమ్మదీయులను హిందూమతములో చేర్చుటకు ముయిదివరకే తీవ్ర ప్రయత్నములు జరుగుచున్నవి అనివిషయమునందు బిల్లు జోక్యము కలుగజేసికొనదు. ఆర్యసమాజమువారిలో ఆచారమైనదానిని న్యాయసమ్మతముగా చేయవలెననుట కిది ప్రయత్నము మాత్రమేగాని యన్యము కాదు ఆర్యసమాజమువారు బ్రిటిషు ప్రభుత్వము సంగీకరింపదగు తమ హక్కులను చట్టపూర్వకముగా రక్షించుకొనుటకు వారు కోరుచున్నారు.

సర్ జేమ్సు క్రెరారు

బిల్లును అభిప్రాయమునకై పంపుటకు సభకు లొంగుదుమనవలెననియు, అట్లుచేయుటవలన ప్రభుత్వమువారు బిల్లుకు వ్యతిరేకులని యేర్పడదనియు క్రెరర్ గారు చెప్పిరి రెండుసంవత్సరముల క్రింద మద్రాసులో శాసనసభలో నామోదింపబడుటచే సామాన్యులందరును దాని నామోదించిరని నిర్ధారణకాదు బిల్లుకు ప్రభుత్వమువారు వ్యతిరేకముగా నున్నారనిగాని, సంఘసంస్కరణకు వ్యతిరేకముగా నున్నారనిగాని సభికులు అభిప్రాయపడ కుండెదరు గాక యని వారు కోరిరి.

కుంజ్రూ:—వచ్చే సమావేశమునకు పూర్వము అభిప్రాయములనన్నిటిని పుచ్చుకొని ఆ సమావేశములో ఏ విషయమును చర్చించుటకు ప్రభుత్వమువారు సావకాశ మొసంగెదరా?

క్రెరర్:—నేనట్టి హామీ నివ్వజాలను.

పండిత మాలవ్యా

బిల్లును అభిప్రాయమునకు పంపవలెనను ప్రతిపాదనమును ఆమోదించి తక్షణము బిల్లును విచారింపవలెనను సూచనను పండితుడు ప్రతిఘటించెను (మహమ్మదీయుల హర్షధ్వానము) ఆర్యసామాజికులు హిందూ మతములోని వారేయని వారనిరి. ఆర్యసామాజికులలో వర్ణాంతర వివాహములను చేసికొనవచ్చును కాని బిల్లులో సామాజికులుగా వారి బంధువులు,వారిపై ఆధారపడియుండువారు, సామాజకుని రక్షణక్రిందనున్నవారు అని నిర్ణయించుట సమంజసముకాదు. ఇట్టి సర్ణనవలన బిల్లు ఎంత విపులముగానున్నదో తెలియగలదు.

కుంజ్రూ:—అందరును అట్లుచేయవలెనని నిర్బంధించు చట్టము గద్దుగదా! అదిగాక ఈ బిల్లు వారసత్వము హక్కులనుగూర్చి నిర్ణయించును.

పండిత ఠాకూర్‌దాసు భార్గవ

సిమ్లా సమావేశములో చర్చించి బిల్లును ఆమోదించెదరను హామీ పండిత ఠాకూర్‌దాసు భార్గవగారు కోరిరి

షానవాజ్ గారు

బిల్లులో వాడిన క్లాజులోని పదములు సరిగా లేవనియు, ఆర్యసామాజికులకును మహమ్మదీయ స్త్రీలకును వివాహములకు న్యాయసమ్మతముగా చేయుట ఉద్దేశింపబడినదని తన్నభిప్రాయము షానవాజ్ గారు చెప్పిరి, ఆ క్లాజులో 'మతము' అను మాటను ప్రయోగించినచో తాను సెలెక్టుకమిటీ ప్రతిపాదనమునకు ఒప్పుకొనెదనని వారనిరి. బిల్లు వారసత్వపుచట్టముతో సంబంధించునని మాలవ్యా చెప్పిన మాటలతో తా నేకీభవించజాలను.

సుహ్రవర్ది

బిల్లు వారసత్వపుచట్టమునకు ప్రతిబంధకముగా నుండునని సుహ్రవర్దీగారు చెప్పిరి. 'ఆర్యసమాజికుడు' అనుమాట చాల విశాలముగానున్నదనియు, ఏమతస్థుడైనను ఆర్యసామాజికుడు కావచ్చుననియు వారనిరి.

సర్ హరిసింగ్ గౌరుగారుకూడ ప్రజాభిప్రాయమునకు బిల్లును పంపవలెనని కోరిరి

లామెంబరు అభిప్రాయము

ఈ బిల్లులోని 3 క్లాజుప్రకారము వివాహములో వధూవరులు ఆర్య సామాజికులే కావలెనా యనువిషయము నిర్ధారణగా లేదని లామెంబరు చెప్పిరి అది చాల అస్పష్టముగానున్నది. భార్య ఆర్యసామాజ మతస్థురాలై భర్త యింకొక మతమువాడుగా నుండవచ్చుననియు, భర్త ఆర్య సమాజకుడై భార్య యింకొక మతమునకు చెందవచ్చుననియు, అది యెట్లు అని సభ్యులు చెప్పిరి. ఇదియే నిజమైనచో ప్రతి సంఘమునకును నది వర్తించును. అదిగాక వారసత్వమునకు బిల్లు యేర్పాటేమియు చేయుటలేదు. వివాహములో నొకపార్టీ హిందువు, యింకొకపార్టీ మహమ్మదీయుడుగా నున్నచో యే చట్టము ననుసరింపవలెను. ఒకపార్టీ హిందువుకును మరియొక పార్టీ ఆర్యసామాజికునకును నైనచో ఏ చట్టము వర్తింపవలెను. కావున బిల్లుపై ప్రతి సంఘముయొక్క అభిప్రాయమును పుచ్చుకొనుట మంచిది

యమ్ ఎస్. అనీ

తన తాలుఖ్యకాసమును వ్యక్తపరచి బిల్లును సర్వతోముఖముగా చర్చింపవలెనని కోరిరి.

కే వి. రంగస్వామిఅయ్యంగారు

హిందూలాకు భిన్నమగు మరియొక లాను ఆర్యసమాజికులకు వర్తింపజేయుట మంచిదికాదనియు, తామందరము హిందువులమే యనియు, హిందూబాలికల రక్షణముపేర నిట్టి చట్టమును తీసికొని రావద్దనియు కె. వి. రంగస్వామి అయ్యంగారు ముక్తార్‌సింగుగారిని కోరిరి.

యమ్. కె. ఆచార్యా

సెలెక్టుకమిటీకి పంపవలెనను ప్రతిపాదనమును, అభిప్రాయమునకై ప్రకటింపవలెనను ప్రతిపాదనమును గూడ ఆచార్య గారు ప్రతిఘటించిరి. ఈ రెంటిలో వోటుచేయవలసి వచ్చినచో తాను రెండవదానికి వోటుచేతునని వారనిరి. భారతశాసనసభలో ఏ సంఘమువారి వివాహ సంస్కారములనుగూర్చి గూడ చర్చయుండరాదను ఆచార మేర్పడవలెననియు, అట్లేర్పడనిచో శీఘ్రకాలములో ద్విపాదపశువులకును, చతుష్పాదజంతువులకును వివాహములు జరుగుననియు ఆచార్యగారనిరి. (నవ్వు) సంఘసంస్కరణావాదులుగా ప్రఖ్యాతిబడయగోరువారు శాస్త్రీలకోత్సాహకరములు మాత్రమే యని వారనిరి ఇట్టి తీర్మానములవలన శాసనసభయొక్క కాలము వ్యర్థమగుచున్నదని వారనిరి.

ముక్తార్ సింగుగారు

ఆర్య సామాజికులు కానివారికి బిల్లును వర్తింపజేయుట తన యుద్దేశము కాదనియు సివిల్ మారేజ్ ఆక్టు ప్రకారము వివాహములు చేసికొనిన బ్రహ్మసమాజముమువారు వారసత్వము విషయమున హిందువులుగా పరిగణింపబడునో ఆర్య సామాజికులు గూడ నట్లు చేయుటకేమి యభ్యంతరము కలదని వారనిరి.

లామెంబరు:—బ్రహ్మసమాజమువారి విషయములో గందరగోళము జరిగినదనియు యిప్పుడు ఆర్యసమాజమువారిని గూడ వారిలో కలుపుటచేత గందరగోళము మరింత హెచ్చునని యు లామెంబరు చెప్పెను.

ముక్తార్ సింగు ఈ గందరగోళము కలకత్తా హైకోర్టువారిచే సక్కజేయబడుచున్నదిగదా! అట్లే ఆర్యసమాజమువారిచే గలుగు గందరగోళమునుకూడ హైకోర్టు వారే చక్కబెట్టవచ్చును.

అభిప్రాయమునకై బిల్లు పంపబడుట

బిల్లుపై యభిప్రాయములు సేకరించవలెనను ప్రతిపాదనకు 60 అనుకూలముగాను 10 ప్రతికూలముగాను నుండుటచే ప్రతిపాదన ఆమోదింపబడెను.

కోస్తా వాణిజ్యచట్టము

సెలెక్టు కమిటీవారిచే విచారింపబడిన కోస్తా వాణిజ్య చట్టమును మరల అభిప్రాయమునకై పంపవలెనని హాజీగారు ప్రతిపాదించిరి. ఇప్పుడు చాలమంది సభ్యులు సభ నుండి లేచిపోయిరనియు, చట్టము చాలా ముఖ్యమైనది గనుక అందరును ఉన్నప్పుడు చర్చ జరుగవలెననియు, ఏప్రిల్ 30 తారీఖు లోగా సెలెక్షనులు జరగవలెనని యు వారనిరి.

అధికారులుగాని, అనధికారులుగాని ఎవ్వరును మాట్లాడలేదు. ప్రతిపాదన సభవారిచే నంగీకరింపబడెను.

ఇన్‌కంటాక్సు స్టీము వెసల్సు సవరణచట్టము

ఇన్‌కంటాక్సు స్టీము వెసల్సు బిల్లుకు సవరణను ప్రతిపాదించుచు ప్రజాక్షేమముకొరకు దేశీయులకు ప్రభుత్వమువారు రక్షణ యొసంగవలె నని కె. సి. నియోగీగారు చెప్పిరి తీవ్రమైనట్టి పోటీలు, విదేశీయుల పోటీలు దేశీయ వాణిజ్యమును నష్టముచేసిన వని వారనిరి. దేశములో గల నదీనదముల యందును, కాలువలయందును పడవలలో వసూలుచేయవలసిన రుసుమును నిర్ణయించుట బిల్లుయొక్క ఉద్దేశ్యము.

బి. దాసు

బిల్లు మంచిదని చెప్పుచు ఒరిస్సాగూడ నందులో చేరనందుకు బి. దాసుగారు చింతించిరి

ప్రభుత్వమువారు అంగీకరించుట

బిల్లును అమలులోనుంచుట కష్టముకాదని తెలచుటవలన ప్రభుత్వమువారు దాని నంగీకరించి రనియు, బిల్లును అందరకు న్యాయము కలుగువిధముగ అమలు చేసెదమనియు ప్రభుత్వము వారిపక్షమున సర్ జార్జి రెయినీగారు చెప్పిరి.

బిల్లును విచారించి సభవారు ఆమోదించిరి.

మునల్మాన్ వాఫ్ వాలిడేటింగు ఆక్టు

తరువాత సభవారు శక్‌నవీగారి మునల్మాన్ వాక్ఫ్ వాలిడేటింగు ఆక్టును సెలక్టు కమిటీకి పంపుటకు నిశ్చయించిరి

కోర్టుఫీజు సవరణచట్టము

కొన్ని సందర్భములలో కోర్టుఫీజు ఆక్టును సవరించుటకు కారదాగా రొకబిల్లును ప్రతిపాదించిరి. ధనముకొరకు కోరు వ్యాజ్యెంతువులకు బిల్లు సౌకర్యములను యివ్వగలదని వారనిరి అది అనేకులకు మాత్రమే వర్తించును. ప్రస్తుతము ఆస్తియొక్క ఆస్తికి ఫలింపతలమీద కోర్టుఫీజు వసూలు చేయబడుచున్న దనియు, ఈ బిల్లు ప్రకారము అసలు ఆస్తిమీదనే కోర్టుఫీజు వసూలుచేయబడు ననియు వా రనిరి

ప్రభుత్వమువారు బిల్లులోని సూత్రముల నంగీకరించి రనియు, కాని శాస్త్రీయము లగు లోపము లుండుటచే సెలెక్టు కమిటీకి పంపవలెననియు ప్రభుత్వపక్షమున గ్రిన్‌గారు చెప్పిరి బిల్లు సెలెక్టు కమిటీకి పంపబడెను.

పీనల్‌కోడ్డు సవరణచట్టము

పీనలుకోడ్డును సవరించుట కొకబిల్లును ప్రతిపాదించుచు బి. దాస్‌గారు పురుషులుచేసిన చట్టములు స్త్రీలకు అన్యాయకరముగా నున్నవని యనిరి. వివాహము కానప్పుడుగాని, వితంతువైనప్పుడు గాని వ్యభిచరించి సంతానము గనినచో ఆమెకు కఠిన శిక్ష యొసంగబడుచున్నది కులములో బహిష్కారమును పడలేక ఆమె పిల్లను యే రోడ్డుమీదనో పడవేసి పోవుచున్నది. కనుగొనినచో ఆమెకు కఠినశిక్ష విధింపబడుచున్నది. కాని ఆమెను లోబరుచుకొని తరువాత వదలిపెట్టిన పురుషునకేమియు శిక్షలేదు. బిల్లు అట్టివారిని రక్షించుట కుద్దేశింపబడినది

ప్రభుత్వమువారి ప్రతిఘటన

ప్రభుత్వపక్షమున ప్రతిఘటించుచు బిల్లులో గొప్ప లోపమున్నదని గ్రిన్‌గారనిరి. ప్రస్తుతచట్టము ప్రకారము పసిపిల్ల తండ్రి కనుగొనబడినచో వానికిగూడ శిక్ష విధింపబడుచున్నది. కాని అతడు నిజముగా నేరస్థుడు కాడని ఋజువైనచో నెందుల కతని శిక్షించవలెను? ఈ బిల్లు న్యాయశాస్త్రవిరుద్ధము.

సభవారు బిల్లును నిరాకరించిరి.

విద్యుచ్ఛక్తిబిలుకు సవరణ

విద్యుచ్ఛక్తి నిబంధనలు ఎట్లు పనిచేయుచున్నది రాష్ట్రీయప్రభుత్వముల నడిగి కనుగొందురని ప్రభుత్వమువారు చెప్పిన మీదట విద్యుచ్ఛక్తి చట్టమునకు సవరణబిల్లు ఉపసంహరించుకొనబడెను.

రైల్వేచట్టమునకు సవరణ

రైళ్లలో నెవ్వరికిని జాతిభేదమువలన పెట్టెలను ప్రత్యేకింప రాదనుబిల్లు అనీగారిచే ప్రతిపాదింపబడెను.

బాల్యవివాహ నిషేధకశాసనము

బాల్యవివాహ నిషేధకశాసనము ప్రకారము నేరము గావించినవారిని శిక్షించుటలో మార్పులు చేయుటకును క్రిమినల్ ప్రొసీజరు కోడ్డులోని 562 సెక్షనులో నొసంగబడిన విచక్షణాధికారములను హెచ్చించుటకును అనీగారు ఒకసవరణ బిల్లును ప్రతిపాదించిరి గర్భాధాన వియోగాదుల సంబంధము వారి సంస్థారదబిల్లుకు అనుకూలముగా నున్నదని వారు కారణము చెప్పుచున్నారు. మరియు అనీగారిట్లు చెప్పుచున్నారు — వివాహితులలో 14-18 సంవత్సరముల వయస్సుగల బాలుర వైవాహిక దుష్ప్రవర్తనను గురించి శాసించబడిన వాక్యములు బాల్యవివాహ నిషేధకశాసనముక్రింద 18-21 సంవత్సరములలోగా

మన్నవారి దుష్ప్రవర్తనకుగూడ వర్తించునని వేరుగా చెప్పనవసరము లేదు"

ట్రేడ్‌మార్కులు

దేవతావిగ్రహములను ట్రేడ్‌మార్కులుగా నుపయోగించకూడదని బి. దాసుగారొక ప్రతిపాదనము చేసిరి. ఇంతటితో సభముగిసెను. మరల సోమవారము సమావేశమగును.

రాజప్రతినిధి ఉపన్యాసము

శనివారమునాడు రాజప్రతినిధి శాసనసభ్యుల యెదుట నుపన్యసింతురు

NOTICE

Sealed tenders are invited for the supply for furniture, books, maps and science apparatus for the use of the Board Elementary Schools under the Madanapalle Taluk Board on or before the 15th February 1930. Tenders received after that date will be rejected.

For particulars and conditions apply to the undersigned

Tq Bd Office, Madanapalle, 20—1—1930 } T N RAMAKRISHNA REDDY, *President*

బందరు స॥ జడ్జికోర్టులో

I P 20/29

పిటిషనరు — శ్రీ రాధాకృష్ణా రైసుమిల్లు కంట్రాక్టర్సు కంపెనీవారి తరఫున మేనేజరు కొల్లి పర శ్రీరాములు.

And

రెస్పాండెంట్లు:— 1. పొట్లూరి రంగయ్య 2. పొట్లూరి వీరరాఘవయ్య.

పైన వకాలుచేయబడిన పిటీషనర్లు 1, 2 రెస్పాండెంట్లను, యిన్‌సాల్వెంటుగ డిక్లేరుచేయుటకు 5-12-29 తేదీని పిటిషను దాఖలు చేసినారు వరదు పిటీషను 1-3-30 వాయిదా అయియున్నది. ఆక్షేపణ లున్నయెడల సదరు తేదీనగాని అంతకు ముందుగాని కోర్టుకు హాజరై తెలియబర్చుకోవలెనని యిందుమూలముగా Sec 19 C I 2 Insolvency Act V of1920 తెలియజేయడ మైనది.

సి. వరదరాజులు,
సబార్డినేట్ జడ్జి.

స్థానిక వార్తలు

మద్రాసు జాతీయ స్వచ్ఛంద సేవకదళము:— సైనికము యొక్క ఆధ్వర్యమున రేపు సాయంకాలము 6 గం. లకు [illegible] జరుగును. సంపూర్ణ స్వాతంత్ర్య దినోత్సవమును గురించి కాంగ్రెసువారు ఉపన్యసించెదరు.

రాకపోకలు:— దేశోద్ధారక శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు నేటి ఉదయమున మద్రాసుకు తిరిగివచ్చిరి.

సర్ టి. విజయరాఘవాచారియార్‌గారు నేటి ఉదయమున ఢిల్లీ కేగిరి.

సర్ సి. శంకరనాయర్ గారు నిన్న రాత్రి ఊటకామండుకు వెళ్లిరి.

స్త్రీసభ:— బ్రహ్మసమాజము యొక్క శతవార్షికోత్సవ సందర్భమున రేపు సాయంకాలము 4 గం. జార్జిటవును [illegible] లోని బ్రహ్మసమాజ మందిరమున ఒక స్త్రీసభ జరుగును. కుమారి [illegible] జమీందారిణిగా అధ్యక్షత వహించెదరు. శ్రీమతి డాక్టరు ముత్తులక్ష్మిరెడ్డి యం. బి. సి. యం. యం. యల్. సి. ప్రభృతులు ఉపన్యసించెదరు.

తిరువల్లిక్కేణి అర్బన్ సహకార సంఘ [illegible] రజతోత్సవము:— పై సంఘపు రజతోత్సవము ఈ నెల 26వ తేదీని [illegible] సాయంకాలము 6 గం. జరుగును. గౌ. యన్. ముత్తయ్య మొదలియారుగారు అధ్యక్షత వహించెదరు. కార్యక్రమమున ఎ. శివరామయ్యర్ [illegible] స్థానిక సంఘ [illegible] చిత్రపటములు ఆవిష్కరించుట ప్రధానాంశము.

స్వాతంత్ర్యదినము

ఈ నెల 26-వ తేదీ ఆదివారము ఉదయం 8 గంటలకు అఖిలభారత చరఖాసంఘము ఆంధ్రశాఖ నెం 7 [illegible] చెట్టి వీధి ఆంధ్రపత్రికా కార్యాలయమున స్వరాజ్యధ్వజారోహణ మహోత్సవము గావించి, సుప్రసిద్ధ దేశనాయకులు, దేశోద్ధారక విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు, శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమ రావుగారు, వి. ఎల్. శాస్త్రి, [illegible] రంగయ్య నాయుడుగారు, శ్రీమతి యామినీపూర్ణతిలకమ్మగారు, [illegible] పంతులుగారు, టి. వరసింహమూర్తిగారు, ఓ. కే. టి. వెంకటసుబ్బశర్మ శాస్త్రిగారు, కె. కృష్ణస్వామి శర్మగారు, [illegible] పార్థసారథి నాయుడుగారు, ఆంధ్రపత్రికా కార్యాలయోద్యోగులు మున్నగువారు స్వాతంత్ర్యోద్యోగ [illegible] స్వరాజ్యగీతములను పాడుచు పురవీధులలో ఖద్దరును విక్రయించుచు, విదేశవస్త్రబహిష్కార ప్రచారమును మద్యపాననిషేధ ప్రచారమును గావించి కాంగ్రెసునకు సభ్యులను చేర్చెదరు. కాన భారతీయులందరు సదరు ప్రచారమున పాల్గొని దేశస్వాతంత్ర్యమును ప్రకటింపగోరుచున్నాము.

గంటి సూర్యనారాయణశాస్త్రి,
సెక్రటరీ, అఖిలభారత చరఖాసంఘము, మద్రాసు

ప్రభుత్వమువారు నిర్బంధ విధానమునకు గడంగెదరా?

స్టేట్సుమెను పత్రికా విలేఖరి జోస్యము

కలకత్తా, జనవరి 24.— పన్నుల నిరాకరణమును గురించి కాంగ్రెసు కార్యనిర్వాహకసంఘము వారు గావించియున్న ప్రకటనకు పరిణామముగా సంపూర్ణస్వాతంత్ర్యదినమగు ఆదివారములోగానే ప్రభుత్వమువారేదో స్పష్టమగు విధానము నొకదానిని అవలంబింపవచ్చునని 'స్టేట్సుమెను' పత్రిక ఢిల్లీ విలేఖరి యా పత్రికకు నిన్నటిరోజున తంతివార్త నంపియున్నారు. (ఫ్రీ ప్రెస్)

కే. వి. ఆర్. స్వామినాయుడుగారు

శాసనసభ్యత్వమునకు రాజీనామానిచ్చుట

కే. వి. ఆర్. స్వామినాయుడుగారు యీ క్రింది ప్రకటన గావించుచున్నారు:— శాసనసభలయందలి కాంగ్రెసుసభ్యులందరు తక్షణమే రాజీనామా నియ్యవలెనని ప్రకటింపబడగానే నేను నా రాజీనామాను పంపనందులకు కారణమును కాంగ్రెసు సంస్థలకును నా నియోజకవర్గము వారికిని తెలుపవలసిన బాధ్యత నాకేర్పడుచున్నది. పార్టీ సమావేశమందు ఎట్టినిర్ణయము గావింపబడునో నిరీక్షించుచుంటినని కొందరు తలపవచ్చును. కాని అదినిజముకాదు. ఏలనన నా కాంగ్రెసు నిర్ణయమును సంపూర్ణముగ ననుసరించు విషయమున ముందువెనుక లాలోచించువాడను కాను. కాంగ్రెసు నిర్ణయమునకు విరుద్ధముగకాని భేదముగకాని పక్షమువారొనర్చు [illegible] అట్టి నిర్ణయమును అనుసరించుటకు యిష్టపడక నేను 19, 20 తేదీలందు జరిగిన పార్టీ సమావేశమునకు గూడ వెళ్లియుండలేదు. [illegible] రాజీనామా నివ్వవలెనా లేక ఆర్థిక విచారణసంఘ నివేదికయందు చేవ్రాలు చేసినపిమ్మట రాజీనామా నివ్వవలెనా అను ప్రశ్న నన్ను కలవరపెట్టుచుండెను. నివేదికయందు సంతకము చేసినపిమ్మట రాజీనామా నొసంగవలెనని కొందరు మిత్రులు సలహానొసంగిరి. [illegible] ఈ విచారణ సంఘమునందలి 7 గురు సభ్యులలో నేను [illegible] రాజా టి. [illegible] వెంకటరత్నంగారు మాత్రమే కాంగ్రెసు పక్షమునకు చేరినవారము. సెటిల్‌మెంటు ఏర్పాటులు జరుగుచున్న జిల్లాలకు మేము ప్రతినిధులము. 9 నెలలు మేము విచారణ జరిపితిమి. ఈ విచారణ మూడు జిల్లాలకు ముఖ్యమైనది. సత్వరముగ పరిశీలనముగించి నివేదికయందు సంతకముచేసి కాని సభ్యత్వమునకు రాజీనామా నివ్వవలదని మిత్రులు నారాయణరాజు, వెంకటరత్నంగార్లు నిశ్చయించుకొనిరి. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులుగ నుండిన శ్రీయుత ప్రకాశంగారు మద్రాసుకు తిరిగిరాగానే వారితో యీ విషయమై ఆలోచించితిని. నివేదిక పూర్తియగుటకు పూర్వము రాజీనామా నిచ్చుట పనికిరాదని వారు గట్టిగ చెప్పిరి. కాంగ్రెసువారు [illegible] సంకల్పించుకొన్న పన్నుల నిరాకరణ ఉద్యమమునకు యీ నివేదిక సహాయభూతముగకూడ నుండగలదని వారు సూచించిరి. నివేదిక పూర్తియైనది. మేము రాజీనామాల నిచ్చితిమి. నివేదికవిషయమై అధికముగ వ్రాయుట అనవసరము. ఈ సందర్భమున విచారణసంఘపు అధ్యక్షులగు దీ. బ. ఆరోగ్యస్వామి మొదలియార్ గారిని ప్రశంసింపవలసియున్నది. మిత్రులను నమ్ముటకు వీలులేదు. [illegible] శాసన సభ్యత్వమునకు రాజీనామా నిచ్చి మీ దారిన పోవచ్చునని పరిహాసముగ చెప్పుచూ నివేదిక త్వరితముగ ముగించుటచే మొదల్యారుగారు శ్రద్ధతో పనిచేసిరి. ఇంత త్వరితముగ విచారణను నివేదికను పూర్తి చేసినందులకు వారికి కృతజ్ఞతను తెలుపవలసియున్నది. పై కారణముల ననుసరించి నేను రాజీనామా నిచ్చుటకు కొంత ఆలస్యమైనదని విన్నవించుచున్నాను. ఈ మూడు సంవత్సరములు నేను నా నియోజకవర్గమునకు కొలది గావించిన సేవను గుర్తెరిగి మిత్రులు యీ ఆలస్యమును క్షమింపవలెనని కోరుచున్నాను.

(సం) కే. వి. ఆర్ స్వామినాయుడు.

మంత్రివర్గపక్షముయొక్క చీఫ్‌విప్పు రాజీనామా

రెండవ మంత్రిగారితో అభిప్రాయ భేదములు కలుగుటచే

మద్రాసు శాసనసభయందలి మంత్రివర్గపక్షపు చీఫ్ విప్పగు మిస్టర్ ఏ. పి. సౌందరపాండ్య నాడారుగారికిని రెండవ మంత్రిగారికిని ఏవో కొన్ని తీవ్రాభిప్రాయభేదములు కలుగుటవలన నాడారుగారు తమ చీఫ్‌విప్పుపదవికి రాజీనామా నొసగిరని తెలియుచున్నది. నాడారుగారు ప్రధానమంత్రిగారికి [illegible] పై నాడారుగారు [illegible] వహించుటచే యీ భేదాభిప్రాయములు కలుగుట కవకాశము కలిగినదని లాబీలో జరిగిన యిష్టాగోష్టివలన తెలియుచున్నది. వీరి రాజీనామా [illegible] ప్రయత్నములు జరుగుచున్నవి.

సుభాసుచంద్రబోసు ప్రభృతుల నిర్బంధము

ఎస్. శ్రీనివాసయ్యంగారి అభిప్రాయము

శ్రీయుత సుభాసు చంద్రబోసు ప్రభృతులకు విధింపబడిన శిక్షను గూర్చి శ్రీయుత ఎస్. శ్రీనివాసయ్యంగారు యీ క్రింది విధమున వచించిరి:— [illegible] డొమినియను స్టేటసు [illegible] శ్రీయుతులు, సుభాసుచంద్రబోసు, కిరణశంకరరాయి, మున్నగు వంగరాష్ట్ర నాయకులకు విధింపబడిన దారుణశిక్షను వినిన తరువాతనయినను తమ కన్నులను తెరువవలసియున్నది. డొమినియను స్టేటసు అనినను స్వాతంత్ర్యమనినను, ఇంచుమించుగా నొక్కటేయని చెప్పబడుచున్నది. కాని, స్వాతంత్ర్యముకొరకు ఆందోళన గావించుచున్నవారందరిని [illegible] డొమినియను స్టేటసు [illegible] యందుగాని, లేక [illegible] గాని లేక [illegible] గాని [illegible] కాంగ్రెసు [illegible] గావింపబడిన పూర్ణస్వరాజ్య [illegible] కాంగ్రెసు సభ్యత్వమునకు రాజీనామాల నొసగుచున్నవారిని స్వాతంత్ర్య [illegible] గోరుచున్న [illegible] కనుగొనుచున్నది. ప్రభుత్వముయొక్క యుద్దేశములన్ను, డొమినియను స్టేటసుయొక్క లక్షణమున్ను, యిప్పుడు పూర్తిగా బయటపడినవి. వంగరాష్ట్ర నాయకులు భరించుచున్న బాధలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలుపుచున్నాను. (ఫ్రీ ప్రెస్)

యస్. ఐ. ఏ. ఏ. టెన్నిసు పోటీలు

ప్రసాద్ ముల్లైను నోడించుట

కృష్ణస్వామి గ్రాంటు పతిగార్లు సైగల్ జోన్సు, కానరాక్ స్మిత్ కన్యగార్ల నోడించిరి

చెన్నపురి యస్. ఐ. ఏ. ఏ. వారి యాజమాన్యమున నిన్నటి సాయంత్రము జరిగిన టెన్నిసు పోటీసందర్భములు ప్రేక్షకుల నధికముగా నాకర్షించెను. పురుషుల సింగిల్సు పందెమునందు కె. ఆర్. ప్రసాదు, సి. డి. ముల్లైనుగార్లకైన పందెము చాలా ఉత్సాహముతో జరిగెను. ప్రసాదు మొదటి సెట్టులో మూడు గేములవరకు ముల్లైనుకు పైచేయిగనే యుండెను. కాని అటుపిదప ఒక గేముతప్ప మిగత గేములన్ని తాను సంపాదించి 6-3 తో మొదటి సెట్టును ఓడిపోయెను.

రెండవ సెట్టులో మాత్రము ప్రసాద్ ఉత్సాహముతో విజృంభించి 6-4 తో సెట్టును గెలిచెను. మూడవ సెట్టు మిగుల ప్రోత్సాహజనకముగ నుండెను. ప్రసాదు [illegible] లో యొకింత నిరుత్సాహముగ నున్నటుల గన్పడినను కడపటి రెండు సెట్లలోను సహజమగు ప్రతిభను గన్పరచి ముల్లైను గారి నోడింపగలిగిరి.

కృష్ణస్వామి, మిస్సెస్ గ్రాంటు పతిగార్లు సైగల్ జోన్సు, కానరాక్ స్మిత్ కన్యగార్లతో నాడిన యాటకూడ చూడదగినదై యుండెను. మొదటి సెట్టులో కృష్ణస్వామిపక్షము కొంచెము వెనుకబడినటుల తోచినను క్రమముగా [illegible] వరుసగ రెండు సెట్లలోను సైగల్ జోన్సు, స్మిత్ కన్యగార్ల నోడించిరి. శ్రీ [illegible] చాల చక్కగ నాడిరి. 6-4, 6-4.

మరియొక పందెమునందు మిస. ముల్లైను, ముల్లైనుగార్లు వెంకటరామానుజాలు, దాక్సను పతిగార్ల నోడించిరి.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘపు ఎన్నికలు

పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘముయొక్క అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలు యీ నెల 29 వ తేది బుధవారము మధ్యాహ్నం 8 గంటలకు [illegible] లోని దుర్గాకళామందిరమున జరుగును. కావున జిల్లా కాంగ్రెసు సంఘసభ్యులందరును దయచేయ గోరుచున్నాను.

కా. నాగేశ్వరరావు,
కార్యదర్శి.

విదేశవార్తలు

లండను నౌకాదళ నిర్ణయసభ

నేటి కార్యక్రమము రహస్యము

(వైర్లెస్)

లండను, జనవరి 23:— నేటియుదయమున నౌకాదళనిర్ణయసభవారి ప్రథమసమావేశము రహస్యముగ సెంటుజేమ్సుభవనమున జరిగెను. సెక్రటరీజనరలును నియమించుటకు ప్రప్రథమమున ఆలోచించిరి. ఆపిదప సభలో తేలవలసిన విషయములను గూర్చి ప్రతినిధులు తమవైఖరిని దెలిపిరి. మధ్యాహ్నము వరకు సభ సాగుచున్నది కాని, ప్రతినిధులకు వేరుపనులుండుటచేత భోజనానంతరమున సభ సాగుటకు వీలులేకపోయెను. నేటి మధ్యాహ్నము ప్రతినిధులు ఒకరికొకరు ముచ్చటించెదరు. రేపు సాయంకాలము 4 గంటలకు 10, డౌనింగువీథిలో ఒకసభ కద్యక్షతను వహించెదరు. ఇందుకు ఫ్రెంచి, ఇటలీ, బ్రిటిషు ప్రతినిధులు వచ్చెదరు. రేపు విందునకు ప్రతినిధులందరును వత్తురు. ఈవిందును లండను పురపాలకాధ్యక్షుడిచ్చును.

అట్లాంటికు మహాసభ

... తక్షణము సెలవొసగునని యుండు ...

అధ్యక్షులుగనుండుమనియు కోరుచున్నసభలో ప్రధానామాత్యుడు దెలిపెను. మంచి అనుభవముగల అట్లాంటిక్ వర్తకులనే నియమించుటకు ప్రయత్నించుచుండుట ప్రస్తుతమునున్న సివిలుసర్వీసు సంఘమువారే ఇది ఏర్పరతురు. త్వరలోనే వీరు చేయు పనులను ప్రకటించెదరు. పూర్వము నేవలు పత్రికా సంపాదకుడుగనున్న హెక్టర్ బైవాటర్ హెండర్సన్ గారు ఒకసభ్యుడుగ నియమించబడుదురని తలచుచున్నారు. ఇట్టిసభ నేర్పాటుచేయవలెనని 1924 లో మక్డొనాల్డుగారు అధికారము స్వీకరించినపుడు తలపెట్టిరి. కొంతమంది మేధావులు పుస్తకరచయితలు తమవారుగూడ పారిశ్రామిక విధానమును గూర్చి చేయుదలచిరి.

ప్రతినిధుల ప్రకటనములు

(వైర్లెస్)

లండను జన 23 — నేటి యుదయమున లండను నౌకాదళ ప్రారంభసభ సెంటుజేమ్సు మందిరమున గూడెను. రాంసే మక్డొనాల్డుగారు అధ్యక్షతను వహించిరి. ఎదురుచ్చిన సభ్యులందరితోను ఒక సంఘము (కమిటి) నేర్పరచుటకు నిశ్చయించిరి. కావున సభ రెండు రూపములుగ సమావేశమగును. ఈసంఘము యొక్క సిఫార్సులను కార్యనిర్వాహక సంఘముయొక్క సిఫార్సులను అమలుజరుపుటకు ఒక సభ జరుగును. సభవారి నిర్ణయము ననుసరించి ఉపసంఘము లేర్పరుపబడును. పిదప ప్రతి ప్రతినిధులు తమ యభిప్రాయములను నౌకాదళ విస్తరణమును గూర్చి దెలుపవలెనని కోరిరి.

నేను తొలిమాటలు చెప్ప దలచుకొనలేదనియు అమెరికాకు కావలసిన నౌకాదళ ప్రాబల్యము లేదనియు తెలిపెనని స్టిమ్సను గారు తెలిపిరి. సంతోషముతో అన్నిజాతులవారును వాటిని పాలించిరి. ఈసభ యొక్క పదము నజరుగుటకు ప్రోత్సహము అమెరికా నౌకాదళములు పద్ధతిగా నుండవలెనని అంగీకరించిరి. ఆయాదేశములు ... పలుమార్లు ప్రాపంచిక పరిస్థితులనుబట్టి యుండును. అందుచే ఈ సభవారు అందరును నిర్ణయించుటకు నౌకాదళములను తగ్గించుటకు మార్గములు వెదకగల్గుదురేని అట్టిప్రకారము ఆ మెరికాకూడ తమ దళములను తగ్గించుటకు సంసిద్ధముగ నున్నదని స్టిమ్సనుగారు తెలిపిరి.

ఆస్ట్రేలియా చాల దూరమునున్నదనియు 12 వేల మైళ్ల సముద్రతీర మున్నదనియు రవాణాకు దూరములో నున్న మార్కెటులకు పంపుచున్నదనియు ఆస్ట్రేలియా ప్రతినిధి దెలిపెను.

కనడా నౌకాదళమును గూర్చి ఈ సమయమున ఎట్టి ప్రకటనము అవసరములేదని కనడా ప్రతినిధి రాల్స్టన్ గారు దెలిపిరి.

ఫ్రెంచి నౌకాదళము భూగోళ, సైనిక ఆర్థికపరిస్థితులను బట్టి నిర్ణయించిరి. ఫ్రెంచి సముద్రతీరములు రేవులు మూడుసముద్రములమీద నున్నవి.

ఫ్రెంచి అధినివేశములు ప్రపంచములో రెండవ గొప్ప అధినివేశ సామ్రాజ్యముగ ఏర్పడినవి. ప్రపంచమంతటను చాలదూరమువరకు వ్యాపించియున్నవి. ఫ్రెంచివర్తకము వారి అధినివేశములతోనే విస్తారముగనున్నది. విదేశములతో గూడ వ్యాపారమున్నది. ప్రపంచమునందు ఎక్కడ నెట్టి మార్పులు జరిగినను ఫ్రాన్సునకు సంబంధమున్నందున ఫ్రాన్సునకు కావలసిన నౌకాదళమును ... నిర్ణయింపవలసియున్నదని ఫ్రెంచి ప్రధానామాత్యుడు టార్డ్యూగారు దెలిపిరి. అంతర్జాతీయ వివాదములకు భంగము కలుగని ఏర్పాటులను కూడ దానికి తగినటులే నిర్ణయించుటకు తీర్మానించిరి.

రాంసేమక్డొనాల్డుగారు కిల్ల దెలిపిరి — గాంధి ... అందరికిని తెలిసినదే. కాని ఈ సభగాని ... విచారించి వాటిని నిర్మూలించు మార్గము వెదకవలెను. ఏదో దేశమునకు అభివృద్ధి కావలసి యున్నదనియా సైనికనౌకాదళము లుండవలసినదనియా విదేశీయులు సముద్రతీరమున్న గెజ్జలుగా ఉండవలసినదనియా ఆర్థిక బాధలను పోగొట్టుట ... దాని నిబట్టియు, సముద్రతీరమున భంగము కల్గకుండుటకు నుదిపడవలెను. బలములను నిర్ణయించవలసియుండును. అంతర్జాతీయ ఐక్యత సంబంధముండవలెను. గ్రేట్ బ్రిటను సముద్రములమీద నున్నది. తనప్రజలనే పోషించుకొనజాలకున్నది. అవసరమగు నిత్యావసరములను నౌకాదళము ప్రపంచమంతటితో సంబంధముండుటకు నిర్మించుకొనవలెను. బ్రిటనులో నివసించుచున్న తిండి దొరుకుటకును ప్రపంచముతో బ్రిటనుకు సంబంధముండవలెను. మాత్రుభూమితో మన ఎక్కువ అధినివేశముల సంబంధము కలిగియుండుటకు నౌకాదళ మవసరము. బ్రిటిషువర్తకమును సముద్రమున పంపవలెను. యుద్ధమునకుగాక శాంతికొరకు బ్రిటను కావలసిన నౌకాదళమును మూడవవంతుగ తగ్గించవలెను. నౌకాదళము కేంద్రీకృతము చేయరాదు. పసిఫిక్ అట్లాంటిక్ సముద్రములలో నుండవలెను. యుద్ధమునకు గాక సామ్రాజ్య శాంతికొరకే సముద్రమే బ్రిటనుకు ప్రాణము. సముద్రమున వారు అరికట్టబడినచో ప్రతిపోటున ఆటంకము లేకుండ వారికి సముద్రతీరమునుండి వెనుకకు వ్యాపించు భూమి లేదు. భ్రాంతి అయినదో అసంభావ్యమే అయినదో కాదు. పదునాలుగు దినములు లేవు. కాని పప్పులు జరుగుటకు ఇనుపదారులు లేవు. అందుచేతనే దృష్టాంతము సముద్రముమీదనే నిర్ణయించి తిరిగి సముద్రమునుండి మనల నెవరును ముట్టడించకుండ కాపాడుకొనవలెను. ఇదే మార్గమని అందుచే మనకు కావలసినది పరస్పర విశ్వాసముతో ప్రవర్తించవలెను. అట్టి భయములేకుండ చేయవలెను.

భారతప్రతినిధి వెడ్జ్వుడ్ బెన్ గారును, ఐరిషు ఫ్రీస్టేటు ప్రభుత్వ ప్రతినిధియు ఏమియు చెప్పదలచుకొనలేదు.

ఇటలీ ప్రధానముగా నౌకాదళము మీదనే ఆధారపడియున్నదని ఇటలీ ప్రతినిధి గ్రాండిగారు దెలిపిరి. ప్రజల జీవనమునకు ఆహారమును దిగుమతులకు నౌకాదళము మీదనే ఆధారపడవలసి యున్నది. ఇటలీకి గూడ ప్రపంచముతో సంబంధమున్నది. భూమిమీద పొరుగు దేశములు కొన్నియే. ఆస్థానములు గలవు. అందుచేతనే నౌకాదళమే ఆధారముగ ఇతర యూరోపియను రాజ్యములకంటె తక్కువగా నుండరాదు.

వాషింగ్టను ఒప్పందమునకు బాధ్యులైనవారు ఆలోచింపవలెనని జపాను ప్రతినిధి దెలిపెను.

వ్యాపారులందు ప్రతినిధిగూడ రాంసే మక్డొనాల్డుగారి వాదనకే ఏకీభవించిరి.

ప్రతినిధులు మరల తమలో తాము చర్చింపవలెనని రాంసే మక్డొనాల్డుగారు తెలిపిరి. మరల వచ్చేవారము సభ గూడును. సభలో ప్రవేశపెట్టవలసిన విషయములను ఆలోచించుటకు ప్రతినిధి నాయకులు రాంసే మక్డొనాల్డుగారిని కలుసుకొనవలసినది. అట్టి విషయములు చాల కలవు. దీనినంతను ఏర్పాటుచేయుటకు కొంతకాలము పట్టును.

పదిగంటలకు డవునింగు వీధిలో సభజరిగెను. 1½ గంటల వరకు జరిగిన ఆపిదప భోజనానంతరము సభ వాయిదావేసిరి. ... ప్రభువు 73 వ ఏట చనిపోయెను.

భారత వైమానికదళము

(మాటలు)

లండను, జనవరి 23.— సైన్యములో భారతీయులను చేర్చుకొనువిధానమును అంగీకరించినయే వైమానిక భారతదళము నిర్ణయించబడినదనియు ఈవిషయమై ఇదివరకే ఆలోచించుచున్నారనియు ఇప్పుడు చెప్పవలసినది లేదనియు ఒకప్రశ్నకు సమాధానముగ బెన్నుగారు ప్రత్యుత్తరమునిచ్చిరి.

భరతపూరు మహారాజు యూరపు సంచారము

భరతపూరు మహారాజు కుమారులు ... అనారోగ్యము నిమిత్తము ఇప్పుడిప్పుడు యూరపులో అవలంబించిన బ్రిటిషు సిబ్బందికై తమ అధికారము నుపయోగించుచున్నారని ... కర్తవ్యమును ... బ్రిటిషు ప్రభుత్వము ప్రకటించెను ... అభ్యంతరము ... తిరిగి వచ్చువరకు ఇంగ్లండులోనే విశ్రాంతి పొందుటకు నిశ్చయించుకొన్నారని ... మహారాజు ... ఇండియాలో ... ఒప్పందము సంవత్సరముల ... బెన్నుగారు తెలిపిరి.

ఐరోపామహాయుద్ధములో చనిపోయిన బ్రిటిషుసైనికులు

[వైర్లెస్]

లండను, జనవరి 2.— ఐరోపాయుద్ధములో 189319 బ్రిటిషు సైనికులు చనిపోయినటుల వారి సమాధులను బట్టి తెలియుచున్నది. వారిలో 555118 మంది పేర్లు కనిపెట్టబడినవి. తెలియని వారిలో ... 504895 మంది కనిపించుటలేదు. కాని, వీరి సమాధులన్నియు ప్రత్యేకముగ స్మారకచిహ్నములు నిర్మింపబడుచున్నవి. ఈపనిని ఒక సంఘము నిర్వహించుచున్నది. ఒకపనిని పూర్తిచేసినది. ఫ్రాన్సు బెల్జియములలో నిర్మింపబడిన 2241 సమాధులు ... గా నుండుటకై కనుగొనిరి. వివిధ ప్రదేశములందున్న సమాధులను గొప్పగా నిర్మించెను. నిర్మించిన సమాధులకు ఫ్రాన్సు బెల్జియము దేశములందున్న రణనినాదములైన సైనికుల సమాధులను సందర్శించుటకు 80000 బ్రిటిషు యాత్రికులు వెళ్లిరి.

శాసనోల్లంఘన సమస్య

గాంధి మహాత్ముని యేర్పాటులు

చాలమంది మిత్రులు ఆంగ్లదేశమునుండి వ్రాసిన లేఖలకు మహాత్ముడొసగిన యీ ప్రత్యుత్తరము నిన్నటి యంగు ఇండియా పత్రికలో ప్రకటింపబడెను.

"కార్యమును ద్వేషము మున్నగు విధముల భారతదేశమున సాగుచున్న దానిని నేనెట్టి సంశయమును లేదు. ముందుగానే వానిని నిరోధింపనిచో నెప్పుడో యొకప్పుడు అకస్మికముగా దౌర్జన్యకృత్యములుగా పరిణమింపకమానవు. ఈరీతిగా వీరులు గ్రామము విడిచి నిరోధింపగలిగినది. శాసనోల్లంఘన మొక్కటే యను నమ్మకము నాకు గాఢముగా నెలకొనినది. ఇట్టి మహాశక్తిని ఉపయోగించుటయే స్వాతంత్ర్యము లభింపవలయునను ఆతురతయే ... శాసనోల్లంఘనశక్తిని ఉపయోగించుటకంటె ప్రజలు ప్రబలముగా కాంక్షను కలిగియున్నారు. కావున దౌర్జన్యప్రవాహమును నిరోధించుటకై దేశమునందలి దౌర్జన్యశక్తుల నన్నిటిని గూడ కేంద్రీకరించి యేదో యొకవిధమగు సాత్వికనిరోధమును ప్రారంభించుటను గూర్చియే నేను దీర్ఘముగా నాలోచించుచున్నాను.

సాత్వికనిరోధము గూడ దౌర్జన్యయుతమగు విప్లవముగా పరిణమించుట అసంభవము కాదని నేనెరుగుదును. కాని దౌర్జన్యమునకు సాత్వికనిరోధము కారణము కాజాలదు. నిశ్చయము ఏదియుగా దౌర్జన్యము రాజకీయమునందెల్లెడల దండెత్తుచు నేడు వ్యాపించుచున్నది. శాసనోల్లంఘనము దానిని పునీతమొనరించుటకు మాత్రమే తోడ్పడును. ఇప్పుడు ప్రభుత్వము గాలించి రహస్యముగా ప్రాకుచున్న దౌర్జన్యమును సాత్వికనిరోధమును బహిర్గతమొనరించును. దౌర్జన్యశక్తులను స్తంభింపజేయును. ... బ్రిటిషు ఉద్యోగులు శాసనోల్లంఘన మాన ... కలిగించుకొనగోరిన వందలకొలది ఆక్షేపణలను నేను వారటుల చేయుటలో మాత్రమే తృప్తి గొందునని లేక బాలో పలువురు భావించుచున్నట్లు ప్రత్యక్షముగనైనను పరోక్షముగనైనను దౌర్జన్యమును పురికొల్పినను గూడ సాత్వికనిరోధమును కొనసాగించుటకు నేను సిద్ధపడుచుకొనియే యున్నాను."

ఆక్షేపించుచున్న భారతీయులకు సమాధానము

"వీరికి శాసనోల్లంఘనమును గూర్చియే అధికముగ ఆక్షేపణ కలదుగాని సంపూర్ణస్వరాజ్యమును గూర్చి కాదని నేను భావింతును. వీరికి సాత్వికనిరోధము విస్మృతము కానిచో ... సాయుధులై విప్లవము కొనసాగింపవలెనని వీరు కోరెదరా? కాంగ్రెసు మహాసభలో సంపూర్ణ స్వరాజ్య తీర్మానము మాకు దుందుడుకైన ఓప్పుటు కాంగ్రెసువారు చేతులు ముడుచుకొని కూర్చుండ రాదు" అని మహాత్ముడు వ్రాసెను.

2-వ ఆంధ్రరాష్ట్ర అర్చక మహాజనసభ

శ్రీమదుభయ వేదాంత ప్రవర్తకులగు శ్రీమాన్ డి. హెచ్. వి. రంగాచార్యులుగారి అధ్యక్షోపన్యాసము

[illegible] నా వయస్కులగు —

[illegible] ఉంచియుండ, అల్పజ్ఞుడనగు నన్ను అత్యంత గౌరవముతో అధ్యక్షునిగా నియమించి గౌరవించినందులకు ఆహ్వానసమితి కృతజ్ఞత — ఆర్యులారా! అర్చక మహాశయులారా!

దేవాలయములు

హిందూ మతమునకును హిందూ సంఘమునకును దేవాలయములు చాలా ప్రాముఖ్యములు. అర్చారూపియగు పరమాత్మను భక్తిపూర్వకముగ నుపాసించి మోక్షసిద్ధి బడయుటకు దేవాలయములు కల్పింపబడినవి. "సర్వేషామపి కామానాం ధర్మార్థకామమోక్షాణాం [illegible]" అని బ్రహ్మాండపురాణము చెప్పుచున్నది. [illegible] దేవాలయములు నిన్న నేడు కల్పింపబడినవి గాదు. సృష్ట్యాదిప్రారంభకాలమే దేవాలయముల ప్రారంభకాలము [illegible] కృతయుగమున హార్ట్యుడను కాశీవిశ్వేశ్వరుని [illegible] ప్రతిష్ఠించెను. [illegible] సృష్ట్యాదిప్రారంభకాలమే దేవాలయములకు ప్రారంభకాలమని [illegible]

[illegible]

ఆగమములు

ఆలయపరిపాలనావిధానము [illegible] ఆగమములు [illegible] ప్రతిష్ఠాది కర్మలను [illegible]

స్మృతిప్రమాణములు "ఏతద్ధి సర్వశాస్త్రాణాం శాస్త్రముత్తమమ్" [illegible] పాంచరాత్ర [illegible] అని బ్రహ్మకైవర్తము చెప్పుచున్నది. [illegible] ఆగమములు స్వతంత్రములనియు, ఆచార్యములనియు, కీర్తితములనియు అధికారవిశేషములచే ప్రవృత్తములనియు [illegible] శైవ, వైఖానస, పాంచరాత్రములని ఆగమములు [illegible] 37-వ [illegible] 218, 218 శ్లోకములు, 1 [illegible] 67వ, 67వ [illegible] 7, 10 [illegible] దేవాలయములు [illegible]

అర్చకుడు

ఆచార్యం వరయేత్పూర్వం [illegible] దేవాలయమునందు ప్రతిష్ఠ [illegible] అర్చకుడు [illegible] ఆచార్యుడు [illegible] దేవాలయములను [illegible] అర్చకుడు [illegible] సంపన్న [illegible] శ్రీవైష్ణవ సమయాచార నిష్కర్ష [illegible] అర్చకుని [illegible]

[illegible] దిక్పాలకాః [illegible] చెప్పుచున్నది

శాఖా సూత్ర వివేకము

శైవ, వైఖానస, పాంచరాత్రాగమములు [illegible] పాంచరాత్ర [illegible] అని శాండిల్యసంహిత చెప్పుచున్నది. [illegible] సర్వసిద్ధి [illegible] బ్రాహ్మణ [illegible] వైఖానస [illegible] పరాశరసంహిత చెప్పుచున్నది. [illegible] అర్చకులు [illegible] శ్రీవైష్ణవ సమయాచార నిష్కర్ష చెప్పుచున్నది [illegible]

స్యాదాధకేత్, తస్మాత్ దేవగృహాదీనాం పుష్టిం కుర్యాత్ప్రయత్నతః కుర్యాచ్చేత్ స్వర్గకే చైవ యదుక్తం దేవ సన్నిధౌ కేచైవ సంప్రోక్తం తద్రైవ భవిష్యతి, అర్చకుడు శ్లోకమెంచిన ఆ దేవాలయ భగ్నోత్తర ఆ గ్రామము శ్లేశ మొందునని ఆగమములు చెప్పుచున్నవి.

అర్చకుని బాధ్యత

అర్చకునికి గల బాధ్యత అపారము అర్చకుడు నిర్వర్తింపవలసినపనులు అనేకములు. దేవాలయమునందు అర్చకుడు నౌకరీ మాదిరిగాను అర్చకునికి గొప్పతప్పిదము అర్చకుడు అహర్నిశలము స్వామి సేవయందు యుండవలెను. ఇష్టమువచ్చినపుడు లేచి పోరాదు. అర్చకుడు స్వామికి అర్పింపబడి పోయినాడు, అర్చకునకు స్వామికి అవిభాజ్యసంబంధము కల్పింపబడినది. అవసరమగు శాస్త్రములు అర్చకుడు ఉత్తీర్ణుడు కావలెను. దేవాలయ మెంతచిన్నదైనను ఆదాయమెంత స్వల్పమైనను దినమునకు కనీసము మూడు పర్యాయములు ఆలయమున అర్చనలు పూజలు జరుగవలెను పెద్ద దేవాలయములయందైన యిక చెప్ప వలెనా లేదు అఖండ దీపారాధనలు ఉన్న చోట్ల అర్చకునకు విరామమే యుండదు అర్చకుడు ఆలయములో నుండు పూజలకు కవకాశము లేక అశుచి అస్వస్థత కలిగినపుడు అర్చకుడు తనకు బదులు అర్చకుని తన స్థానే నియమించుకొనవలెను ఈ బాధ్యత అర్చకునియందే యుంచియున్నది విత్తవిధుల కాటంకములు కలుగరాదు అట్లు కలిగిన అత్యధికముగు ధనవ్యయముచే పునఃప్రతిష్ఠ చేయవలెను. ఇంతటి బాధ్యత అర్చకునిదైయున్నది అర్చకునకు ఇచ్చునదంబడి హెచ్చినకొలది ఆలయపూజకు కావలసినవస్తువుల విలువకూడా హెచ్చుచున్నది. బ్రతుకు తెరువుకూడ హెచ్చుచున్నది ప్రాకృతశ్లోకములందు నిర్వర్తింపవలసిన బాధ్యతలన్నియు ఒక అర్చకునియందే యుంచియున్నవి. ఇందుచే నానా పరిచారక పనులన్నియు అర్చక కుటుంబములే నిర్వర్తించుచున్నది అర్చక కుటుంబ మంతయు స్వామి సేవయందే నిమగ్నమగుచున్నవి. ఇందుచే అర్చకునకు, అర్చక కుటుంబమునకు యావజ్జీవ భృతికై తగు భూములు ఆనుస్థాపకులు అర్చకులకు యియ్యవలసివచ్చినది. ఇందుచే స్థాపకులు అర్చకులకు కావలసినభూములు ఇచ్చినారు.

అర్చకునకు భూదానము

అర్చనచేయుటకు అర్చకునకు, అర్చకుని కుటుంబమునకు యావజ్జీవ భృతికై భూదానము చేయవలెనని ఆగమములు చెప్పుచున్నవి. అర్చకస్య అర్చనార్థంచ కుటుంబార్థంచ యత్నతః యజమానేన దేయస్య తదర్థే భూమిదక్షిణా—గౌతమ్యాది సిద్ధక్షేత్రస్య కేవలి కేవలః యజమానా ప్రత్యగ్రామస్య భూమియాపాతు దక్షిణా—అని ఉత్తరుబ్రహ్మవిద్య చెప్పుచున్నది ప్రతిష్ఠాంత ప్రభృతి, నిత్యనుపూజనవిచ్ఛిన్నం యథాగస్త్యత్థా దీర్ఘసేతి విరోధాత్ సమవేక్ష్య నానావిధపూజిపదం అత్యంత ఫలాన్వితం భగవత్పూజార్థం తత్పూజకా మన్యకా దీనాం నిత్యదక్షిణార్థంచ భూమిఖండం యథాశక్తి మర్పయేత్, ప్రతిష్ఠ అయినదిమొదలు నిత్యము అవిచ్ఛిన్నముగా జరుగునట్లు మ కార్యకముగా గుండునట్లు మ అమితఫలసమన్వితమగు భూఖండమును, అర్చకునకు నిత్యదక్షిణక్రింద ఇచ్చింపవలెననని కాశ్యపసంహిత చెప్పుచున్నది. ఆచార్య స్యార్చకానాంచ పరిచారికసంయుతం, భూమిం భోగస్య సంపూర్ణం దక్షిణాం పరికల్పయేత్॥ అర్చకులకు, ఆచార్యులకు, పరిచారకులకు భూమిని దక్షిణగా యిమ్మని సమూర్తార్చనాధికరణము చెప్పుచున్నది. ఆచార్యార్చకయోర్వాపి సుఖదానార్థం వ్యవస్థయేత్. గ్రామంవాపి సమస్తసస్య ఫలానాం భూమింలిఖిత్వా దదేత్॥ భూదానమున అర్చకునివృత్తిని కల్పించుదనియు, సమస్తసస్యసమన్వితమగు భూమిని దానము చేయవలెనియు అర్చనాతిలకము చెప్పుచున్నది నిత్యనైమిత్తికార్థ మర్చకాచార్యాదీనాం జీవనార్థ మన్యదిన్య స్థవార్థంచ అర్థ్యం తత్ప్రమృతుల్య భూమిభోగాశ్చ అర్చకస్య దక్షిణాన్తే దేవసన్నిధౌ యజమాన స్స్వదకం దద్యాత్ పర్వ మర్చకనియోగేనకారయేదర్చకాచార్యాదయః క్లేశయుక్తాశ్చేజ్జనా స్సర్వే క్లేశయుక్తా భవేయుః, రాష్ట్రో రాష్ట్రస్య మహాన్భయం గ్రామయజమానయో రాకంచ భవతి తస్మాత్సర్వప్రయత్నేన అర్చకాచార్యాదీనాం జీవనార్థం సుసంపన్నం భూమిభోగం కల్పయేత్. నిత్యనైమిత్తిక పూజలకయి అర్చకాచార్యుల జీవనముకొరకు భూమిని దానము చేయవలెనియు, అర్చకాచార్యులు కష్టపడిన రాజునకు, రాష్ట్రమునకు, గ్రామమునకు, యజమానునకు, నష్టము గలుగుననియు శ్రీశాస్త్రము చెప్పుచున్నది అర్చకులకు యిచ్చు భూములు స్వామివారి పేరుతో యిమ్మనియు, అర్చకేతరులకు దేవాలయోద్యోగులకు నౌకర్లకు వారివారిపేర ఇమ్మనియు ఆగమములు శాసించుచున్నవి. అర్చకానాంతు భృత్యాదీనాం జీవనార్థం భూమిదాన సమయ్ కర్తవ్యాః, దేవస్య అనన్యేః దేవనామాంకితం క్షేత్రం దద్యాదర్చకానాం

ప్రెసిడెన్సికళాశాల భౌతికవిజ్ఞానశాస్త్రసంఘపు ప్రదర్శనము

గవర్నరుగారు లేనందున వారికి బదులు పబ్లికు ఇన్‌స్ట్రక్షను డైరెక్టరు ఆర్. ఎం. స్టేథముగారు ఈసంఘపుప్రదర్శనప్రారంభమహోత్సవము జరిపిరి. ఛాయాపటమున మధ్య స్టేథముగారు ప్రెసిడెన్సీకళాశాల ప్రిన్సిపాలు ప్రొఫెసరు హైసనుగారు కూర్చొనియున్నారు. (ప్రె. ఫో. బీ.)

సేతృతేత్॥ యది స్వార్చకనామాంకితం క్షేత్రం దద్యాత్ తదా తత్రౌకస్య మాచరేత్ అక్షేషాం భృత్యాదీనాం తత్తన్నామాంకితం భవేత్— అర్చకులకు యిచ్చు భూములు స్వామి వారి పేరుతో యియ్యవలెను, తదితరులకు వారివారి పేర్లతో యియ్యవలెనని కాశ్యప స్మృతి చెప్పుచున్నది ఆచార్యార్చకానాం సర్వేషాం పరిచారకాణాం తత్రైవ స్థాపనానాం తథా ప్రోక్తం ధృగ్వర్గం దేవనామతి భూమిర్యాగేష్టైః పిత్రూణాం దత్వా ప్రాక్పూర్వకం॥ ఆచార్యుడు అర్చకునకు భూము లివ్వవలెనని కర్గసంహిత చెప్పుచున్నది శివార్చకోర్థ్యో యద్దానం తద్దానం దేవనామ్నా, దస్యనామ్నా సంపాదితేయం భృగ్వర్గం పదేషాం కృతింకూత్ — స్వామి పేరతో అర్చకులకు భూము లివ్వవలెనని కపర్దిసంహిత చెప్పుచున్నది ఇట్లే ప్రతిష్ఠాధికారము, పురుషోత్తమ సంహిత మున్నగు

న్యాయకళాశాల ప్రిన్సిపాలు

ప్రొఫెసరు యం. రత్నస్వామిగారి స్థానమున న్యాయకళాశాల ప్రిన్సిపాలుగ నియమింపబడిన ప్రొఫెసరు యం. కృష్ణమీననుగారు (ప్రె. ఫో. బీ.)

ప్రమాణగ్రంథములు చెప్పుచున్నవి విస్తరభీతిచే వీటిని కరించియింతట విరమించుచున్నాను.

శేషన దూష్యం

శేషనము రైగొని, దేవాలయములలో అర్చన చేయరాదని ఆగమములు చెప్పుచున్నవి అట్లుగా చేసిన ఆ దేవాలయము అర్చకుడు ధర్మకర్త దేవలకు లగుదురని శాసించుచున్నది. కమ్యార్చ్యానాం క్షేత్రగూతం విప్రాణాం, యేగ్రంథస్య శైవజాః పాదభాజః అర్చకస్య ద్వర్థ మాసంగృహిత్వా క్షేత్రం జపాన్యస్త జనా దేవలాః స్మృతః—క్షేత్రమును పుచ్చి అర్చన చేయుటకు ఎవరు ప్రయత్నిత్రో అట్టి యజమానులు క్షేత్రమును పుచ్చి అర్చన చేయుటకు ఎవరు ప్రయత్నము గ్రహింతురో అట్టి అర్చకులు

దేవలకులగుదురని అర్చనా తిలకము చెప్పుచున్నది. అర్థార్థీ కాలసద్గేహిరాజావాణి పూజయేన్నరా ఇతై దేవలో నామసర్వకర్మ బహిష్కృతః — ఎవరు ద్రవ్యపరతంత్రుడై మాసమునకింత యనికి క్షేత్రముతో దేవపూజ మొదలగునవి చేసినారు దేవలకులగునని వైఖానస శిక్షయము చెప్పుచున్నది. పరార్థం పూజయేద్దవస్తు మంవత్సరం త్రయః వినా దేవాలయోలో నామ సర్వకర్మ బహిష్కృతః అనిపరశురామ స్మృతి చెప్పుచున్నది ఇందుచే అర్చకులకు స్వామివారి పేరతో భూము లిచ్చినారు. అర్చకులకు యిచ్చిన ఈ భూములకు, నిత్యనైవేద్యదీపారాధన భూములనియు, శేషోగోపదీపనైవేద్య భూములనియు నామాంతరములు గలవు. ఆగమశాస్త్రములను ప్రమాణములుగానమ్మి ఆలయ స్థాపకులు ఆలయములు అపార ధనవ్యయములను చేసినారు తమ స్థాపనలు చిరస్థాయిగానుండవలెనని తలచినారు చిరస్థాయిగానుండుటయునా, నిత్యనైవేద్యదీపారాధనలు నిరాటంకముగా జరుగుటయేనా. ఉత్సవమరమ్మతులకు యియ్యకపోవుగాక, వస్తువాహనములకు యియ్యకపోవుగాక, నృత్తగీతవాద్యకులకు యియ్యకపోవుగాక, అన్నదానాద్యవసరములకు యియ్యకపోవుగాక ప్రతిపించువాడు ప్రప్రథమమున నిత్యనైవేద్యదీపారాధనలకు కొంత ఆస్తి యియ్యవలెన దేవాలయ నిర్వాహము నకు యుంతకన్న కనీస ఆదాయము యుండ లేదు నిత్యనైవేద్య దీపారాధనలు జరుపుట బాధ్యత అర్చకునిది. ఇందుచే, నిత్యనైవేద్య దీపారాధనలకు నిర్దేశింపబడిన ఆస్తులన్నియు అర్చకులకు దానము చేయబడినవి అర్చకేతరులకు కూడా భూములు యియ్యబడినవి. అవి వారివారిపేరనే యియ్యబడినవి. ఇందుచే వారివారిపేరనే యుంటూయున్నవి. వస్తువాహనములకు,ఉత్సవమరమ్మతులకు భూములు యియ్యబడినవి. ఇవియు స్వామివారి పేరతోనే యుండునుగాని యట్టిభూములు దాతలవశమందును, ధర్మకర్తల స్వాధీనమందును యుండును. ఇట్టినామతో అర్చకులకు సంబంధము, బాధ్యత యుండదు నిత్యనైవేద్య దీపారాధనలకు స్వామిపేరతో అర్చకులతో దానము చేసిన భూములే అర్చకుల అనుభవయుక్తములలోనున్నవి.

దత్తాపహారము

అర్చకక్షేత్రము అపహరించుట మహాపాతకము అని ఆగమములు చెప్పుచున్నవి. శాసించుచున్నవి విప్రార్చకానాం స్యాదిచింతకానాం క్షేత్రాణికృతి గృహాంశ్చైవ దైవాగ్రాలనూత్రాదిషు హారియంతే ధండాలయోనుగ కూరరాక్షా అర్చకుల గృహములను క్షేత్రములను హరించువారు కాలసూత్రనరకులై చండాలయోనిలో జన్మింతురని అర్చనాతిలకము చెప్పుచున్నది భూమ్యాత్పృంవిశాస్త్రారా అర్చకానాం హింసకాః కుక్షీకృష్టితం గత్వా ప్రవిష్టాకల్పే వివకగీమవహాన్నుయాంతి— అర్చకుల భూములు దొంగిలించినవారు యమపాశబద్ధులై కాల్చునట్టివ విషదోయబడుదురని శాండిల్యస్మృతి చెప్పుచున్నవి. ఇంకను ఇట్టిప్రమాణములు పెక్కు గలవు విస్తరభీతిచే వీటి నింతటు విరమించుచున్నాను.

(సశేషము)

సువర్ణాభిషేక మహోత్సవము

(ఒక ప్రేక్షకుడు)

బ్రహ్మశ్రీ కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి యిటీవల పండిత ప్రకాండు లొసగిన కవిసార్వభౌమ బిరుదము వహించినందున్ను, వరుసగా ఏబది యేండ్లనుండి యాంధ్రసాహిత్యమునకు సేవచేసినందున్ను, శ్రీవారి తీర్థయాత్రా కాలమున రచించిన శ్రీకృష్ణ భాగవతాంధ్రీకరణ గ్రంథమును, మరియు కథలు, పురాణములు, కడుప్రబంధములు నగు శ్రీ శ్రీపాద సత్యనారాయణ మూర్తిగారును, శ్రీ మంథెనారాయణరావుగారును, వుర ప్రముఖులును పూనుకొనుటయు, కవిసార్వభౌమునకు సువర్ణాభిషేకము 11-1-30 తేదీ నాడు ఉత్సవముతో జరిపిరి.

అమ్మహోత్సవమునకు అనకాపల్లినుండి, వైయాకరణ కేసరి కృష్ణ సోమయాజి శాస్త్రిగారును, బందరునుండి శ్రీ శేషాద్రిరమణ కవులలో నొకరగు శతావధాని శేషాద్రి రమణకవిగారును, శ్రీ మల్లాది సచ్చిదానంద మూర్తిగారును, శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారును, పిఠాపురం నుండి ప్రసిద్ధ శతావధానులు, సంస్కృతాంధ్ర కవులును, ఎం ఆర్ ఏ గారును, రాజమహేంద్రవరము నుండి ప్రొఫెసర్ అంజన్ ఎం ఏ గారును, కోనసీమనుండి మరియు పుల్లెల శ్రీరామ శాస్త్రిగారును, కొవ్వూరు సంస్కృత విద్యాపీఠము కవిగారును, ఆంధ్రనుండి పెదపల్లి గంగాధర శాస్త్రిగారును, సామర్లకోట కృష్ణారావుగారును, పండిత చింతా నారాయణరావుగారును, ఆంధ్ర కవి సూర్యనారాయణ కవిగారును, శతావధాని వేదుల చిదంబర శాస్త్రిగారును, నరసాపురమునుండి రామమోహనరావుగారును, శ్రీపాద రామమూర్తి పంతులుగారు మొదలగు న్యాయవాది ప్రముఖులును, విద్వాంసులును ఉపాధ్యాయులు మొదలగువారు పలువురు విచ్చేసిరి. ప్రాచీన పండితులును, ఉపన్యాసకులును శాస్త్రిగారును, పండిత పానుకొండ సూర్యప్రకాశ రావుగారును, రావుసాహెబ్ పోడ్ మాస్టరుగారును, మ్యునిసిపల్ చేర్మన్ మల్లెపల్లి వెంకట సుబ్బారావుగారును, మధుమలి సుబ్బారావుగారును, చుండూరు వెంకయ్యగారును, పానకాల రావుగారును, అత్తిలి సత్యనారాయణరావుగారును, యింకను కొవ్వూరు ప్రముఖులును, చుట్టుపట్ల గ్రామములనుండి పలువురు విచ్చేసి యమ్మహోత్సవమును రాణింపజేసిరి.

ఉదయమున శిరిపెడి గంటలకు సార్వభౌముని, ధవళ వస్త్రములు ధరించి, శ్రీ రాజలింగేశ్వర స్వామి గుడి యొద్దనుండి పురవీధుల వెంబడి బాజాభజంత్రీలతో సువర్ణాభిషేకమునకు మండపము వరకు సాగినది. పవిత్ర నదీజలములు, గోదావరి, అన్నపూర్ణ మొదలగు పంచామృతములతో, సాగరజలములతో వేదఘోషలతో బ్రాహ్మణులు అభిషేకించిరి. విద్వాంసులు కవిసార్వభౌమునకు సువర్ణపుష్పములతో అభిషేకించిరి. సువర్ణాభిషేకము జరిపిన పిమ్మట శ్రీవారికి సన్మానపత్రము సమర్పించిరి. అప్పుడు విద్వాంసులు పద్యములు చదివిరి. శ్రీవారు సభనుద్దేశించి ఉపన్యసించిరి.

నిండు సాయంకాలమున నాల్గు గంటలకు బ్రహ్మశ్రీ వేదమూర్తులైన ప్రొఫెసర్ అంజన్ గారి అధ్యక్షతన సభ సమావేశమయ్యెను. శ్రీ పండితులు సభ సంపూర్ణముగా నిండినది. అనేక పండితులు ఉపన్యసించిరి. అయ్యంకి వెంకట రమణయ్య శాస్త్రిగారును, శ్రీ వేదుల సూర్యనారాయణ శాస్త్రిగారును, వెంకటకృష్ణ శాస్త్రిగారును, ప్రొఫెసర్ అంజన్ గారును వేద సభల పద్యములు చదివి సార్వభౌముని గూర్చి ప్రశంసాపూర్వకముగా ఉపన్యసించిరి. తదనంతరము శేషాద్రి రమణకవిగారును, రామకృష్ణ శాస్త్రిగారును, ప్రసిద్ధ కవి పద్యములు చదివిరి. గంధర్వ సంగీతజ్ఞులు, ప్రసిద్ధ శ్రీ కోటిపల్లి శాస్త్రిగారు, మెల్లె పరమేశ్వర ప్రమథ పండితులు సంగీత సభకు గంధర్వ సాహిత్య సంగీతములతో రసికులను ఉత్సాహపరచిరి. పిమ్మట బ్రహ్మశ్రీ నాగపూడి కుప్పుస్వామయ్యగారు ప్రముఖులందరు సభనలంకరించిరి. శ్రీ వారి మహోపకారమును, గాంధీజి పాత్రము రాత్రి పదకొండు గంటలవరకు జయజయధ్వానములతో సభ చాలించిరి.

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి సువర్ణాభిషేక మహోత్సవము కవిసార్వభౌముని శతాయుష్మంతునిగా జేయుగాక!

మహా శ్రీ శ్రీ సిద్ధేశ్వర శాస్త్రిగారి
సాహిత్య సేవయే స్ఫూర్తి
మహోత్సవ దినము

మ. రా. శ్రీ,
11-1-30 } ప్రొఫెసర్ అంజన్

* * * *

నాగపూడి కుప్పుస్వామయ్యగారి లేఖ

శ్రీయుతులగు మహోన్నత ఆంధ్రకవిసార్వభౌములగు బ్రహ్మశ్రీ సంపన్నులగు సాహిత్య సుధా సింధువులగు కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి నాగపూడి కుప్పుస్వామయ్య నమస్కరించి వ్రాయునది. సహృదయులలో కీర్తిశేషులను పరమగురువుగా భావించి ఆంధ్రదేశమున విశిష్ట స్థానము సంపాదించిన వారు. ఇప్పుడు మీకు జనవరి 11-వ తేదీ సువర్ణాభిషేకము జరుపుచున్నట్లు వార్తాపత్రికలవలన విని సంతోషించితిని. శ్రీకృష్ణ భారతాంధ్రకర్త సర్వస్వము కృతిపతిత్వమునకు తగిన సత్కారము. కృషులకు ప్రియమగు సత్యనారాయణమూర్తిగారును, నారాయణరావుగారును మనకు సువర్ణాభిషేకము గావించి ఇప్పుడు సభలో యున్నారని నేటి వార్తాపత్రికలవలన వినియుంటిని. అట్టి సభయందు హాజరగుటకు తీరిక లేకుండెను. మీయాశీర్వచన బలంబుచే నాకు ఆయురారోగ్యములు కలుగునట్లు దైవమును ప్రార్థింపుచున్నాను. ఈ మహోత్సవమును జయప్రదముగా జరిగించినందుకు కృతజ్ఞతలు. సర్వేశ్వరుడు మీకు దీర్ఘాయుష్యము నొసంగి సదా ఆరోగ్యము నొసంగుగాక యని కోరుచున్నాను.

చిరపరి } 8-1-30 సం॥
విన్నవించు భవద్విధేయుడు,
నాగపూడి కుప్పుస్వామయ్య

* *

శ్రీకృష్ణ కవిసార్వభౌమ
సువర్ణాభిషేక ప్రశంస

శా॥ శ్రీరామాయణ విష్ణుమూర్తి రమణం, శేషప్ప నాయక్కమై
శ్రీ రంగనాథ గీర్వాణ విమల శ్రీపాదవంశాబ్ధిచే
శ్రీరామాకృతి కృష్ణమూర్తి కవనం, శేషప్ప శాస్త్రింగనై
శ్రీరామాయణ పార్థ భారతముల వ్రాసె, నెల్లందు వానిప్రాభవంబున్!
మ॥ సువర్ణ సువర్ణాభిషేక వైభవము నిల్ప, కృష్ణశాస్త్రి కావ్యసామ్రాజ్యమున్!
మ॥ మహాకావ్యవిధాతయై వాణి కృపన్ శాస్త్రి వెలుగొందెన్
నీ రీతి మహాభాగవత కర్తయై, వేదవిదుల్ మెచ్చ నీరాజనమ్
ఉల్లాసమున మహోత్సవమును నడిపి ఆంధ్రలోకము దీవించెన్ ॥
మ॥ మతిమంతుల్ కవితానిధుల్ బుధజనుల్ గుణసాంద్రులై ఉత్సవమ్
శ్రేష్ఠమౌ సభకు వచ్చి తెలుగు మహిమన్ చాటిన కీర్తి ఘనమ్ ॥
మ॥ తతము వర్ణనీయ ప్రశస్త కవిరాజా! ప్రసిద్ధ కావ్యకర్త!
మ॥ పటుతా కృష్ణమూర్తి శేషమణి విద్వత్కవిరాజా! విశాల
కావ్యంబుల విజ్ఞాన సంపద తనరార, వందనము చేసెద!
శ్రీమతు సర్వజ్ఞ పూర్వ కవిసార్వభౌమా శ్రీకృష్ణశాస్త్రీ!
శా॥ శ్రీయుతుడై వరలె చిరకాలము, దీవెనలం దేవతల్ పూనెదన్
కేంద్రమై యలరె సంపద లెల్లను, యింపుగ వర్ధిల్లుమా!
శ్రీ కృష్ణమూర్తి శేఖర, చిరంజీవై వర్ధిల్ల విజయోత్సవములన్
ప్రాభవమున కవిరాజు కవి కీర్తి గాంచుము సదా॥

నాళ్ల మేధాదక్షిణామూర్తి శాస్త్రి.

—

రాజ ప్రతినిధి రాజధానిచేయుట

మొదరా హైదరాబాద్, జనవరి 23 — రాజప్రతినిధియు, యువరాజులు చేల యీదయమున ఢిల్లీలో మరణించెనుగా ప్రకటించిరి. ✦

చెన్నపురి రాజధాని కళాశాల వార్షికోత్సవము

—

న్యాయమూర్తి కుమారస్వామిశాస్త్రిగారి అధ్యక్షతను నిన్న జయప్రదముగా జరిగినది

చెన్నపురి, జనవరి 21 — చెన్నపురి రాజధాని కళాశాలయొక్క వార్షికోత్సవము నిన్న ఎక్కువ జయప్రదముగా జరిగినది. న్యాయమూర్తి కుమారస్వామి శాస్త్రిగారు అధ్యక్షత వహించిరి. కళాశాల పూర్వవిద్యార్థులు పలువురు విచ్చేసియుండిరి. కళాశాలయొక్క యాజమాన్యమున నుండినట్టి విద్యార్థులు సమావేశమైరి.

మధ్యాహ్నము రెండుఘంటలకు వ్యాయామ క్రీడలు ప్రదర్శనము ప్రారంభమయినది. పూర్వవిద్యార్థులను కాలక్షేపార్థము పలుకాలము కొన్ని క్రీడలు బహుమతుల నిచ్చి పోటీలు జరిపిరి. బహుమతుల నొందినవారిలో ముఖ్యులైనవారు గలరు:—

(1) ఇంటర్ మీడియేట్ క్రీడల పందెమును రాజధాని కళాశాల విద్యార్థి గెలిచెను.

(2) ఎస్ సి ఏ రామస్వామి అయ్యంగారి ఛెన్నైకు సిల్వరు కప్పు— లాకాలేజి విద్యార్థులు గెలిచిరి.

ముప్పుడు— శ్రీ పచ్చయప్ప కళాశాల— రాజధాని కళాశాలవారు గెలిచిరి.

(3) ఫుట్ బాలు పందెము— రాజమహేంద్రవరము గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీవారు గెలిచిరి.

విద్యార్థుల 75 గజముల పరుగు పందెము— మాస్టర్ నాగలింగకర్త గెలిచెను. మరియు పూర్వ విద్యార్థులకును బహుమతు లొసంగబడెను.

(5) హైజంపు పందెము— సింహాచల్ అతిరిక్త గెలిచెను

(6) విద్యార్థుల బంగాళాదుంపల పరుగు పందెము— మురారి కొట్టయ్య

(7) ఒకమైలు పరుగు లయోలా కాలేజీ విద్యార్థి రామస్వామి గెలిచెను

(8) విచిత్రవేషము పోటీలో— ఈ పందెములో 'మిచిక్ పెట్టు' బొమ్మవేషము ధరించిన విద్యార్థి బహుమతిని పొందెను.

(9) ప్రెసిడెన్సీ క్రికెట్టు పందెములో ఇక్కడ యాదినములకు ఒక ఛాంపియన్ పార్థసారథులకు బహుమతు లొసంగబడెను.

బహుమతులు పంచిపెట్టుట ముగియగానే, అధ్యక్షులు క్లుప్తముగనే ఉపన్యసించిరి. తాము రాజధాని కళాశాలలో చదువుచున్నప్పుడు గల పరిస్థితులకును, యిప్పటి పరిస్థితులకును చాల భేదమున్నదని మరియు, అప్పుడు విద్యార్థిగ నుండి యుండెదనని చెప్పిరి. (నవ్వు) తమ కుటుంబములో చెప్పుకొనదగు యీ కళాశాలలోనే చదివి యుండిరనియు చెప్పిరి.

నాటక ప్రదర్శన

పిమ్మట నాటక ప్రదర్శన జరిగెను. పూర్వవిద్యార్థులును విద్యార్థులును దీనిలో పాల్గొనిరి. భవాని శ్యామ్ రాధిక్ కథ తీసికొనబడెను. మాగాసిన్ కథ కోస్తయాత్రికుల అధ్యక్షులు పట్టించెను. శ్రీమతి పార్థసారథి కన్యమగార్థులు పలికిరి. (ఐ.సి.ఎస్. ట్రూప్) ఎం ఏ సైపను వివరించుటై వివరములు పట్టించిరి. చిట్టి సుందరి కన్య గాత్రపాట జరిగెను. ఆఖరున మంగళపాటగా పాడిరి. నాటకము పూర్తియగుటతో సభ్యులు సంతోషించిరి.

అంతట వార్షికోత్సవము వందనోపచారములతో ముగిసెను.

—

నెహ్రూగారి హితబోధ వినిపించని బెంగాలు

—

బెంగాలు కాంగ్రెసు వారల లెక్కలను నిలిపివేయవలెనా?

కలకత్తా, జనవరి 22 — బెంగాలు కాంగ్రెసు సంఘమునందలి ప్రతినిధుల పరమునుండి నిన్న రాత్రి సమావేశమైనప్పుడు బెంగాలు కాంగ్రెసు ఎన్నికలను గూర్చి ప్రస్తావన వచ్చెను. కాంగ్రెసు అధ్యక్షులు పండిత జవహరలాల్ నెహ్రూగారు బెంగాలు కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘమునకు ఆదేశములు పంపిరి. (కలకత్తా మునిసిపల్ కార్పొరేషను ఎన్నికల విషయమై) ఆ పత్రములను చదివి వినిపించిరి. కాంగ్రెసు పెద్దల యీ నిర్ణయమును అనేకులు అంగీకరింపక, తమ తీర్మానమునే అమలుపరచెదమని ప్రకటించిరి. (అ. ప్ర.)

కాకినాడలో గొప్ప బహిరంగసభ

(స్వకీయ విలేఖరి)

ఆంధ్రనాయకుల ప్రబోధము

కాకినాడ, జనవరి 22.—నిన్న సాయంకాలము 6 గంటలకు సుమారు రెండువేల మహాజనులు పురమందిర మైదానమున అత్యుత్సాహమున సమావేశమైరి. తొలుత కాంగ్రెసు సంఘాధ్యక్షుడు రాష్ట్రీయకాంగ్రెసు సంఘసభ మూలమున ఒక అరగంట ఆలస్యమయినందులకు మన్నింపవలసినదని కోరుచు శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు సభాధ్యక్షులుగా నుండవలసినదని సాహుకారి సత్యనారాయణగారు కోరిరి.

నాగేశ్వరరావుగారు

సభాధ్యక్షులు ప్రారంభోపన్యాసము గావించుచు, శ్రీ సాంబమూర్తిగా రుండిన పరిస్థితులలో సమావేశమై యుంటిమనియు, ఆయన యీ ఏడెనిమిదేండ్లనుండియు ఒకటే నినాదము గావించుచు ప్రచారముచేసిన సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానము యిప్పుడు లాహోరులో కాంగ్రెసువారు ఆమోదించిరనియు, సంపూర్ణ స్వాతంత్ర్యనినాదము ఆంధ్రదేశమంతయు మద్రాసు రాష్ట్రమంతయు భారతదేశమంతయు వ్యాపింపజేసిన శ్రీ సాంబమూర్తిగారి స్థలమున నుండిన సాహసులందరును కావలసిన కార్యములను నిర్వహింపవలసినదనియు అధ్యక్షుడు కోరెను. అధినివేశ ప్రభుత్వ ప్రయత్నములనుగురించి తెలిపి అవి అంతరించెననియు, గాంధిమహాత్ముడు సంపూర్ణస్వాతంత్ర్య దృష్టితో ఆ మాటలలో, ఆ ప్రయత్నములలో నున్నాడనియు అట్టి దృష్టికే, అట్టి ప్రయత్నమునకే, తమ యందరిదృష్టులను ప్రసరింపజేసి ఆయన పిలుపు ఎప్పుడువచ్చునాయని ఎదురుచూచుచు ఆ పిలుపును తక్షణమే నెరవేర్చుచుండవలెననియు, అప్పుడే సంపూర్ణస్వరాజ్య మందగలమనియు హెచ్చరించిరి.

గోవిందాచార్యులుగారు

శ్రీయుత అప్పికట్ల గోవిందాచార్యులుగారు కాంగ్రెసు తీర్మానములనుగురించి హెచ్చరిక ఉపన్యాసమును గావించిరి. బ్రిటిష్ ప్రభుత్వముయొక్క ఋణములతో స్వరాజ్యప్రభుత్వమునకు నిమిత్తములేదన్న తీర్మానమును స్పష్టపరచిరి. సంపూర్ణస్వాతంత్ర్యమునకు పట్టుదలగల యొక్కటియే విధానమనియు ఆ విధానమును అమలులో పెట్టుటకు సంసిద్ధులు కావలెననియు హెచ్చరించిరి.

దేశభక్త వెంకటప్పయ్యగారు

శ్రీయుత కొండ వెంకటప్పయ్య పంతులుగారు మహోపన్యాసము గావించుచు 1921 సంవత్సరములో ప్రతి కాంగ్రెసువాడును సంపూర్ణస్వాతంత్ర్యమే పరమోద్దేశముగా నుండెనుగాని బ్రిటిష్ రాజ్యములోని స్వరాజ్యమని ఎవరికిని తెలియదు. ఆ యుద్దేశమే నేడు స్పష్టముగా తెలుపబడెను. బ్రిటిష్ ప్రభుత్వసంబంధములేని పూర్ణస్వరాజ్యము వభిలషించువారైనట్లయితే కాంగ్రెసు ఆజ్ఞలకు లోబడి సంచరించుచు కాంగ్రెసులో సభ్యులగుట వాలంటీయర్లుగా చేరుట, ఖద్దరు కట్టనివారు కట్టుట యీ పనులు చేసి చిత్తశుద్ధితో కార్యక్రమమునకు సంసిద్ధులై యుండవలెనని పంతులుగారు కోరిరి.

ప్రకాశంగారు

శ్రీయుత టంగుటూరి ప్రకాశంగారు అత్యుత్సాహమున దేశభాషలో మాట్లాడి సభ్యుల మనస్సుల గరగించిరి. ఆయన చెప్పిన దాని భావమేమనగా, సంపూర్ణ స్వాతంత్ర్య వాయువులైన మీ సాంబమూర్తి యింకా జైలులో నున్నాడు. ఆయన మనకు రెండు మాసములలో రానైయున్నాడు. ఆయన వచ్చేసరికి మీరందరును కాంగ్రెసు ఆజ్ఞలను బద్ధులై ఏకముఖ్యముతో మెలంగుచు సాంబమూర్తికి చేయూతగా నుందురా? ఇన్ని సంవత్సరముల నుండి కొంచెము వారిని విసిగించుకొనక నన్ను కూడ తన సంపూర్ణస్వాతంత్ర్య తీర్మానముతో ఓడించినవాడు సాంబమూర్తి, మద్రాసు కాంగ్రెసులో సంపూర్ణ స్వాతంత్ర్యము అవశ్యమని తీర్మానము పెట్టించినవాడు సాంబమూర్తి. దేశంలోని కల్లా సాంబమూర్తి యీ యుద్యమమునకు నాయకుడు. అతని కొరకే నేను కాంగ్రెసు అధ్యక్షుడను కాకపోవుచున్నాను (కరతాళధ్వనులు) కాబట్టి మీ యీ వివ్యుక్త ధర్మమును నెరవేర్పుడు.

దేశబాంధవి దుర్గాబాయమ్మగారు మంచి హెచ్చరిక ఉపన్యాసమును చేయుచు బ్రతికినందులకు యోగ్యముగ సంపాదించవలెననియు, యుద్ధసందర్భమునకు భారతీయులు సైన్యమై త్యాగములతో త్యాగబుద్ధితో సన్నాహులై యుండవలెననియు కోరెను.

వందనార్పణములతో సభ ముగిసెను.

నమ్మకమునకు, అందమునకు!   అందమైన పనితనమునకు, అద్భుతమైన మెరుగునకును

సుప్రసిద్ధమైన దుకాణము:—పలురకములలో నవీన నగలను,

వెండిసామానులను ప్రత్యేకముగా తయారుచేసి సిద్ధముగానుంచియున్నాము. తప్పక ప్రతియొక్కరు చూచి, ఆనందింతురెను. నీలకెంపులరాళ్ల నగలుకూడ స్టాకులో నున్నవి. పసగం బంగారు నీటితో పూతచేయబడిన వెండిసామానులు ఎలెక్ట్రిక్ పనిచేసే యంత్రము లందు తయారుచేయబడుచున్నది. టోకుగా తీయువారికి, వర్తకుల ప్రత్యేకసదుపాయము లుంగలవు.



ఉమ్మిడి బంగారుశెట్టి అండు సన్స్   6-3

సిమకమలములు, బంగారువెండి నగలవర్తకులు,

పరిశ్రమశాల 226, గోవిందప్పనాయకవీధి, పోస్టు   27, జైనాబజారురోడ్డు, మదరాసు.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్,

స్థాపితం 1923   38-3

హెడ్ ఆఫీసు   మచిలీపట్టణము.

కాకినాడ బ్రాంచి

సీజన్ డిపాజిట్లు పరపతైన స్కీముతో పుచ్చుకోబడుచున్నవి. దరఖాస్తుదు యిరవది యిరువు తెలుపబడును. అన్నివిధములైన బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.

పూర్తివివరములకు, హెడ్ ఆఫీసునకుగాని, కాకినాడ బ్రాంచి కోజంటు నకుగాని వ్రాసిన బంపగలరు.

భో॥ పట్టాభిసీతారామయ్య,   దోర్బల సోభనాద్రిశాస్త్రి,

మేనేజింగు డైరక్టరు   కార్యదర్శి

హిందూదేశ మభివృద్ధిచెందుటకు

పరిశ్రమలకు దేశమంతటను

స్థాపింపుడు.

ది

మద్రాస్

పెన్సిల్ ఫ్యాక్టరి

పోస్టుబాక్సు నెం. 86, మద్రాసు.

రామదాసుగారు

ప్రకాశంగారి తరువాత శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు ఉపన్యసించుచు జనాభాగ్యముయొక్క ఆర్థికస్థితి దిగ్గుదున్నట్లు గవర్నమెంటు కనిపెట్టి తమ పరిపాలనవల్లనే యిట్లు వచ్చినదని కంగారుపడుచున్నారనియు, బ్రిటిష్‌వారిది మనదేశము భరింపలేక పోవుచున్నందువలన బ్రిటనుకు ఇండియా పోషించలేదని భయపడుచున్నారనియు, అందుచేత భారతీయుల స్వాతంత్ర్యసిద్ధికి విదేశవస్త్ర బహిష్కారమువంటి స్వదేశవస్త్రధారణముండే కలదనియు చెప్పిరి.

మద్రాసు పందెములు

1929-30

రెండవ స్ప్రింగ్

మీటింగు

రేపు శనివారము

25-1-1930.   60-2

తూ. గోదావరి కాంగ్రెసు సంఘసభ

(స్వకీయ విలేఖరి)

జనవరి 22.—తూర్పుగోదావరిమండల సంఘ సాధారణసభ ది 23-1-30 తేదీని కాకినాడలో సమావేశమయ్యెను. శ్రీ వక్కలంక సత్యనారాయణగారు అధ్యక్షులుగా నుండిరి.

కాంగ్రెసు సభ్యత్వపు చందాలు యీవఱకును జిల్లాకాంగ్రెసు సంఘమునకు చెందవలెననియు, జిల్లాకాంగ్రెసు సంఘము జిల్లాలోపని చేయుటకు జీతమిచ్చి ప్రచారకులను యేర్పరచి మంచి పనిచేయించవలెననియు తీర్మానింపబడినది. దీనిని గురించి సుమారు 2 గంటలకాలము చర్చ జరిగిన పిమ్మట అది అంగీకరింపబడెను.

సర్దారు సాంబమూర్తినిధికి యీ జిల్లాలో పదివేలరూపాయలకు తక్కువకాకుండ సమకూర్చి యిచ్చుటకు తీర్మానింపబడినది.

ఆ మున్న స్వాతంత్ర్యదినమునకు వాలంటీయర్లను చేర్పింపవలెనని తీర్మానింపబడినది.

కార్యక్రమము సమయములో ఎక్కువ ఉద్రేకము జరిగెను.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ తీర్మానప్రకారము సభ్యులు తమ ఆదాయము మీద యివ్వవలసిన మొత్తమును తెలియబరచిరి. కొందరు వెంటనే యిచ్చిరి.



నిర్బంధవిధానము

రాజ్యాంగవిధ ప్రకటనమునకు పిమ్మట, నిర్బంధ ప్రయోగము జరుగ లేదని ఇండియా మంత్రిగారు కామన్సు సభలో చెప్పినపుడు, వారు నిజస్థితిని పరికింపకపోయినను, క్రమముగ నయినను నిర్బంధవిధాన మాగిపోవునని తలంపబడెను. రాజకీయ నిర్బంధితుల విడుదల జరుగునని యూహింపబడెను. కాని, వంగదేశపు ప్రధాన కాంగ్రెసు ప్రముఖులు పండ్రెండుమందిపై రాజకీయాభిప్రాయ భేదము నిమిత్తము పెరియొక సంవత్సరపు కారాగృహ శిక్షను విధించుట జూడ, ప్రభుత్వ దృక్పథమునం దెట్టి మార్పు గలుగలేదని విదితమగును. నిందితు లందరును మర్యాదస్థులని మేజిస్ట్రేటుగా రంగీకరించుచు నిట్టివారు తప్పొనర్చినందుకు వారిని శిక్షింపక తప్పదనిరి. ఇంతటి దారుణ శిక్ష విధింపబడుట జూచి, మున్ముందేమి జరుగునో యూహింప వీలగును. బ్రిటిషు కన్సర్వేటివు పత్రికలు తీవ్ర నిర్బంధ ప్రయోగమును పురికొల్పుచున్నవి. కన్సర్వేటివు ప్రముఖులు కాగముల మీరి వదరుచున్నారు. లండనులో ప్రచురింపబడెడి డెయిలీ ఎక్స్‌ప్రెస్సు పత్రిక, బల్లప్రయోగమునకు నిశ్చయముగ బూనవలయునని, ప్రభుత్వమును ఎచ్చరించుచున్నది. పరికిపిన ఈ మాత్రము బనకిరాదవచ్చునది. ఇందు కనుగుణముగ వంగదేశమునందు బల్లప్రయోగము చూపబడెను. ప్రధాననాయకులు కార్యరంగమునుండి తొలగింపబడిరి.

26 వ తేదికి పూర్వము వంగదేశ నాయకులను నిర్బంధించుచో, పూర్ణ స్వరాజ్య దినోత్సవము జయప్రదముగ కొనసాగదని, ప్రభుత్వమువా రూహించి యుందురు. హైకోర్టులో జామీను దరఖాస్తు నెదరించుచు, నిందితులను జామీనుమీద వదలుచో, వారు 26 వ తేది యుత్సవములలో పాల్గొనుట తటస్థించుననియు, అందుచే ఎట్టి రాజకీయ వ్యవహారములలో పాల్గొనకుండునటుల పూచీ నెగ్గొనవలయుననియు, క్రౌను ప్రాసిక్యూటరుగారు వాదించిరి. కాని, అట్టి జామీనీయమని దెలిపి, బోసు ప్రభృతులు ఆత్మగౌరవమును నిలుపుకొనిరి. జామీనుపై వీరు వదలివేయబడినచో, పూర్ణ స్వరాజ్యోత్సవమునందు తప్పక పాల్గొనెడివారు. సేన్‌గుప్తగారు కొంతకాలమునుండి రక్త ప్రవాహాధిక్యత వలన లేవలేని స్థితిలో నుండిరి. వీరు దేశమ్ములో పాల్గొనకూడదనియు, కొంతకాలము సముద్రయానము చేయవలయుననియు, వైద్యు లాజ్ఞాపించి యుండుటచే, వీరు నిన్నటిరోజున సింగపూరుకు వెడలవలసియుండెను. కాని సుభాషచంద్రబోసు ప్రభృతుల నిర్బంధవార్తను వినగనే సేన్‌గుప్తగారు 26 వ తేదివరకు తమ పయనమును మానిరి. సేన్‌గుప్తగా రిచ్చిన సందేశమిది: "కొంతకాలమునకు, తమ శత్రువులను ప్రభుత్వమువారు వశపరచుకొనవచ్చును. వారి శరీరములచే బంధింపవీలగును గాని, వారి భావమును గాదు. వారు మనతో గలసి పనిచేయు దినమెన్నడు వచ్చునా యని ఆతురముతో వేచియుండెదను. ఈ లోపల మనము మన కర్తవ్యమును నిర్వహింపవలయును. మన మిత్రుల త్యాగములు, మన యందరకును మరింత ప్రోత్సాహమొసగవలె" నని సేన్‌గుప్తగారు ఎచ్చరించిరి.

వంగదేశ మీ సమయమున, తన విశిష్టశక్తి ధర్మమును నిర్వహించునని తలంపవచ్చును. ఈ మధ్య వంగదేశ కాంగ్రెసు ప్రముఖుల మధ్య జనించిన భేదము లంతరించుటకు, ప్రభుత్వమువారు పరోక్షముగ తోడ్పడుచున్నారనుటకు సందియము లేదు. ఇకనయినను, వంగదేశము కాంగ్రెసు సందేశమును శ్రద్ధతో నిర్వహించి పూర్ణస్వరాజ్యసిద్ధికి తోడ్పడునని నమ్మెదము. సుభాషచంద్రబోసుగారి త్యాగములు నిరుపమానములు. వీరు ప్రవాసశిక్ష ననుభవించుచు, శరీరారోగ్యముచే, మిగుల బాధనొందిరి. ఇదివరకు వీరిని నిర్బంధ విముక్తుని గావింపక తప్పదయ్యెను. అప్పటి నుండియు, వీరు వంగదేశ నాయకత్వమును వహించి, పాటుపడుచున్నారు. వీరి పలుకుబడి రానురాను విస్తరింప జొచ్చెను. పూర్ణస్వరాజ్య సందేశమును వీరు ఎల్లెడల వ్యాపింపజేయుచుండిరి. ఇట్టి వారిని 26 వ తేదికి ముందు కార్యరంగమునుండి తొలగించుట, ప్రభుత్వమున కవసరమయ్యెను. కాని, వంగదేశమునందు నిర్బంధ విధానమెన్నడును ప్రజల దృఢసంకల్పమున కడ్డు వచ్చియుండలేదు. త్యాగధనులగు వంగదేశప్రముఖులకు కారాగృహ నిర్బంధము లొక లెక్కలోనివి గావు. సేన్‌గుప్తగారు దెలిపినటుల, నాయకుల నిర్బంధములు వంగదేశ ప్రజలను కార్యోత్సాహపరవశుల గావించుటకే తోడ్పడగలవు. నిర్బంధముల మూలమున ప్రజాశయముల నణచివైచుట దుర్లభమని చిరకాలము క్రిందటనే బయల్పడెను. అధికారవర్గము మాత్రము ప్రాతమార్గమునే అనుసరించుచు, స్వాతంత్ర్యాశయమును నిరోధింప జూచుచున్నది. కాని, వీరి ప్రయత్నములు విఫలము గాంచక మానవు. స్వాతంత్ర్యానురక్తి ప్రజలలో నధికముగ వ్యాపింపక మానదు. సేన్‌గుప్తగారు త్వరలో స్వస్థదేహులై వంగదేశ నాయకత్వమును బూని, నాయకుల నిర్బంధము మూలమున గలిగిన లోటును తీర్చెదరని నమ్మెదము. సుభాషచంద్రబోసుగారు కారాగృహమునకు బోవునపుడు, 26 వ తేదిన జరిగెడి పూర్ణ స్వరాజ్యోత్సవమును ప్రజలు జయప్రదముగ నిర్వహింపవలయునని, ఎచ్చరించియుండిరి. తాము కారాగృహమునకు బోవుచున్నను, ప్రజలు కించిత్ పాటింపక, 26 వ తేది యుత్సవమును నిర్విఘ్నముగ కొనసాగింపవలయునని చెప్పిన సందేశమును వంగదేశ ప్రజలుగాని, ఇతర భారతీయులుగాని మరచిపోరాదు. తమ భేదములను మరచి ఏకమునందుండి గూడ, వీ రొసగిన సందేశమును నిర్వహించుట యత్యవసరము. కాంగ్రెసు సభ్యులు, నలుగురు నాలుగు త్రోవల సమయమున త్రొక్కక, కాంగ్రెసు తీర్మానమును భక్తిశ్రద్ధతో నిర్వహించుట శ్రేయస్కరము. భిన్నగాత్రములకును, భిన్నసందేశములకును తావుండదు. సంఘటిత కార్యాచరణములకిది సమయముగాని, ఐకమత్య మత్యావసరము. కార్యాచరణమందును, భావప్రకటనమునందును గూడ, ఏకీభావ మేర్పడవలయును. కాంగ్రెసు తీర్మానముల ననుష్ఠించుటచేతనే, యిట్టి యనుకూలఫలము గలుగగలదు. ఇటుల జరుగుచో, నాయకు లెందరు నిర్బంధింపబడినను, నష్టముండదు. వీరిల నిర్బంధములు కాంగ్రెసు సందేశ వ్యాప్తి కధికముగ తోడ్పడుట నిశ్చయము. బోసుగారు నూతన సంవత్సరమున కార్మిక సంఘమున కధ్యక్షులుగ నియమింపబడిరి. కాంగ్రెసు కార్యక్రమమును, కార్మిక సముద్ధరణ కార్యమును విడచిపోవలసి వచ్చినందులకు బోసుగారు చింతించినను, తమభారము నితరులు నిర్వహించెద రని నమ్ముచున్నారు. వారి విశ్వాసము ఫలించు గాక! సుభాషచంద్రునిపై గల భక్తికి వారిని కారాగృహమునకు గొంపోవు శకటమ్ముపై ప్రజలచే గురిపింపబడిన పుష్పమాలలే నిదర్శనము. ప్రజల మనోభావములను నిరోధించుట కెవరి సాధ్యమగును? స్వాతంత్ర్య సందేశము భారతీయుల హృదయసీమల నధిష్ఠించి యుండునంతవరకు, ఎట్టి నిరోధము లయినను, వారి సంకల్పమును నివారింపజాలవు. నేడు గాకున్న రేపయినను భారతీయుల దృఢసంకల్పము సఫలము గాక మానదు.

మహాత్ముని విన్నపము

గాంధిమహాత్ముడు ఆంగ్లేయ మిత్రులకు గావించిన విన్నపమును వారు తిన్నగ గ్రహించుచో, భారతదేశ స్వాతంత్ర్యసిద్ధి క్షేమమాత్రము అడ్డగిలింపజాలరు. హిందూదేశ దాస్యము తొలగవలెనని, మహాత్ముడు ఎంత తీవ్రముగ గోరుచున్నను, తాను ఇంగ్లండు క్షేమమాత్రము శత్రువుకానని, మహాత్ముడు తేటపరచెను. మహాత్ముడు చెడుకార్యములను నిరసించుచున్నారు, వానిని గావించెడివారిని ద్వేషించుటలేదు. వ్యక్తులెవరిపైనను, మహాత్మునకు ద్వేషములేదనుట నిశ్చయము. మహాత్ముడొసగిన యవకాశమును ఇంగ్లండు చేపట్టియున్నచో, అధినివేశస్వాతంత్ర్య సిద్ధి హిందూదేశమునకు చేకూరెడిది. ఇంగ్లండు తన సామ్రాజ్యమును కాపాడుకొనుటకు వీలయ్యెడిది. అట్టి యవకాశమును ఇంగ్లండు చేబట్టదయ్యెను. మాకుమిక్కిలి అధినివేశ స్వాతంత్ర్యమునకు సంకుచితార్థముగూడ జెలుపబడెను. దీనినయినను త్వరలో చేయుటకు వీలులేదని సూచింపబడెను అందుచే సహాకారముకై పరిశీలించెడి మహాత్ముడు గూడ పూర్ణస్వరాజ్య లక్ష్యమును ప్రతిపాదింపవలసివచ్చెను. ఇప్పటికైనను హిందూదేశముతో ఇంగ్లండు సమాధానపడుచో, మహాత్ముడందుకు అడ్డు గలిగింపడు. హిందూదేశ స్వేచ్ఛకు తోడ్పడుట, హిందూదేశ శ్రేయము గోరు ఆంగ్లేయ మిత్రుల ధర్మమని, మహాత్ముడు విన్నవించుచున్నాడు. మహాత్ముడు శాంతి సాధకముల నవలంబించుటకు సమకట్టియున్నాడు. అందుకు వారికి విరోధము గలిగించుట కన్న అవివేకము వేరొండదు. మహాత్ముని నిర్బంధమువలన, పరిస్థితులు చక్కబడునని తలచుట భ్రమదప్ప వేరుగాదు. ఇంగ్లండు తన కీర్తిని నిలువబెట్టుకొనవలయుననిన, హిందూదేశ స్వేచ్ఛ నంగీ

కరించి, ప్రపంచశాంతికి తోడ్పడుట యవసరము. అందుకు మారుగ ప్రపంచశాంతి యను కోరిక యుచ్చరించిన మాత్రాన ప్రయోజన ముండదు.

యుక్తవయస్సువచ్చినవారికి వోటింగు హక్కు

జిల్లా మ్యునిసిపాలిటీల చట్టములో, యుక్తవయస్సువచ్చినవారి కందరకును వోటింగు హక్కును ప్రసాదింపవలెయునని, సెలెక్టు కమిటీ వారు మార్పు గావించిరి. వీరు గావించిన మార్పులలో నెల్ల నిదియే ముఖ్యము. కాళేశ్వరరావుగారి చట్టములో, ఇట్టి యేర్పాటు సూచింపబడెను గాని, దీనిని మంత్రిగారంగీకరింపకపోయిరి. వీరు మరియొక చట్టమును ప్రవేశపెట్టి దానియందట్టి యేర్పాటు లేకుండ జేసిరి. కాని సెలెక్టు కమిటీవారు తగిన మార్పు గావించి, చట్టమును విశాలవంతము గావించిరి. ఇట్టి యేర్పాటును ప్రవేశపెట్టుటకు, మ్యునిసిపాలిటీల కన్నను అనుకూల సంస్థ లుండజాలవు. మ్యునిసిపలు వోటరులలో చదువు నేర్చినవారు చాలమంది యుందురు. వీరికి విచక్షణ జ్ఞానమధికముగ నుండును. ఓటరులు తమ బాధ్యతను నిర్వహింపగల రనుటకు సందియము లేదు. వీరి కిట్టి హక్కు నిచ్చుటవలననే, బాధ్యతయందు వీరికి క్రమశిక్షణ గలుగును. ఇట్టి శిక్షణ లేనపుడు ఎంతకాలము వేచియున్నను ప్రయోజనముండదు. ఇంతియగాక స్వల్పసంఖ్యాకుల హక్కుల కెట్టి భంగము కలుగకుండుటకును, నిమ్నజాతుల హక్కులు సురక్షితముగ నుండుటకును, ప్రత్యేక నియోజకవర్గముల యేర్పాటును తొలగించుటకును, సార్వజనిక స్వాతంత్ర్య ప్రదానముకన్నను శ్లాఘ్యమగు మార్గము లేకుండును. ఇట్టి స్థితిలో ప్రధానమంత్రిగారీ యేర్పాటును తొలగింపవలెనన్ని, సవరణను ప్రతిపాదించుటయు, వీరికి జస్టిసు పక్షమువారు తోడ్పడియుండుటయు మిగుల శోచనీయము. కాంగ్రెసు పక్షమువారు హాజరుగలేని, యావకాశమును ప్రధానమంత్రిగారుపూర్తిగ గైకొనిరి. నిమ్నజాతుల ప్రతినిధులు మాత్రము వీరి సవరణ నాదరించియుండిరి. డాక్టరు సుబ్బరాయనుగారి సవరణ చట్టమును నిరర్థకము గావించెను. వీరు ప్రతిపాదించిన మిగిలిన సవరణలు గూడ హానికరములుగనే యుండెను. సాల్డానాగారు విసుగుచెంది, సభనుండి లేచిపోయెదమని బెదరించిరి. వీరు గూడ శాసనసభను విడనాడి, ఇతర కాంగ్రెసుసభ్యుల మార్గము నవలంబించిన, ఆత్మగౌరవమును నిలుపుకొనెడివార.

నౌకానిర్ణయము

నౌకాదళ సమావేశము, నౌకానిర్ణయ సమస్య నెంతవరకు తృప్తికరముగ పరిష్కరింపగలుగునో తెలియదు. ఎంతవరకు వివిధజాతులవారును కలిసి ముందుకు పోగలరని, మెక్డొనాల్డుగారు ప్రశ్నించిరి. ఎంతవరకు పోవలయునో ముందుగ నిర్ణయించి, ఆదర్శమును చేరుటకు మార్గములను నిర్ణయించుట సాధ్యము గాని, ఎవరెంతవరకు ముందుకు పోగలరో విచారించుటవలన, కార్యసిద్ధి గలుగజాలదు. లక్ష్యమును ముందుగ నిర్ణయించి, ఆపిమ్మట కార్యసాధనములను నిర్ణయింపవలయును. దేశరక్షణావసరమును ప్రతిదేశము నిరూపించుచో, ఏదేశమున కెంత రక్షణ యవసరమో నిర్ణయించుటకు సాధ్యపడదు. సాధ్యపడినన్ను, ఇందు విషయమై అంగీకారము కుదురుటయు దుర్లభమేయగును. ఇదివరకే ఇంగ్లండు తన నౌకాబలమును చాలవరకు తగ్గించెనని, మెక్డొనాల్డుగారు ప్రతిపాదించిరి. ఇతర దేశములవారును యిటులనే బలికి, కొంచెము తగ్గింప వీలులేదని చెప్పవచ్చును. వివిధదేశ ప్రతినిధులును తమకు గల యిబ్బందులను వివరించిరి. ప్రస్తుత సందర్భముల గాంచిన, నౌకాదళ సమావేశము ఆయుధ విసర్జనమునకు తోడ్పడునను నాశ గలుగకున్నది.

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటులు

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు పదవు లింతవరకు భారతీయులకు ప్రసాదింపబడుచుండెను. వీనియందుగూడ నూటికి పదునైదు వంతులు యూరపియనుల కొసగవలయునని ప్రభుత్వమువారు నిశ్చయించినటుల, మదరాసు శాసనసభలో హోంమెంబరుగారు దెలిపిరి. యూరపియనులను పై పదవులందు ప్రవేశపెట్టవలసిన యగత్యమేమి గలిగెనో, భారతీయుల యసమర్థత ఎటుల నిర్ణయింపబడెనో, హోంమెంబరుగారు దెలుపరైరి. యూరపియనులను దీసికొనుట వాంఛనీయమని మాత్రము సూచింపబడెను. ఉన్నతోద్యోగములను భారతీయుల కొసగవలెనని యొకవంక కోరుచుండ, చిన్న యుద్యోగములకు గూడ యూరపియనులను నియమించుట, ఎంతవింతయో యూహింపవచ్చును.

కర్నాటిక్ వంశీయుల పెన్షనులు

కర్నాటిక్ వంశీయులు కిలాఫత్ యుద్యమములో పాల్గొనిరను కారణమున వారి పెన్షను లాగిపోయెను. వీరిపూర్వులు బ్రిటీషువారికి చేసిన సహాయము మరవబడెను. వీరి పెన్షనులను పునరుద్ధరింపవలెయునని గావింపబడిన విన్నపము లింతకు పూర్వము నిరాకరింపబడుచుండెను. మొన్నటి భారతశాసనసభలో మాత్రము పెన్షనలను పునరుద్ధరింపవలయునను తీర్మానమును, ప్రభుత్వమువారామోదించిరి. కర్నాటిక్ వంశీయులకు ముట్టుచున్న పెన్షనులే స్వల్పములు. ఇవి యయినను వారి పూర్వులు చేసిన సేవ నిమిత్తమే ప్రసాదింపబడెను గాని, వేరు కారణముచేగాదు. కావున నిట్టి పరిస్థితులలోగాని దీసివేయమని ప్రభుత్వమువారు వాగ్దానము చేసిన, సమంజసముగ నుండెడిది. ఇట్టి వాగ్దానము లేకుంటచే ముందుగూడ అపాయము గలదనియే ఎంచవలసి వచ్చును.

ట్రిప్లికేను అర్బను కో-ఆపరేటివు సంఘము రజతోత్సవము

ట్రిప్లికేను సహకారసంఘము, సహకారోద్యమ వ్యాప్తికై సలుపుచున్న కృషి మిగుల శ్లాఘాపాత్రము. ఈ సంఘపు రజతోత్సవము 25, 26 తేదుల జరుగునని ప్రకటింపబడెను. ప్రముఖులు పలువురీ యుత్సవమునందు పాల్గొనెదరు. రజతోత్సవము జయప్రదముగ నిర్వహింపబడుగాక యని కోరెదము.

హాజీ తీరవ్యాపార చట్టము

కాంగ్రెసు సభ్యులు హాజరుగాకుండుటచే, హాజీ చట్టము భారత శాసనసభలో యోడింపబడునని తెలిసిన విషయమే. ఇట్టి యోటమిని నివారించుటకై, మరల దీనిని ప్రజాభిప్రాయమునకు బంపవలయునని, హాజీగారు చేసిన ప్రతిపాదనము, సభవారిచే నామోదింపబడెను. తాత్కాలికపు ఎన్నికలు జరిగిన పిమ్మట నయినను భారత శాసనసభ, హాజీగారి తీరవ్యాపారచట్టము నామోదించునేమో చూడవలయును.

రవీంద్రకవీంద్రుడు గాంధి మహాత్మునితో సంభాషించుట

మహాత్ముని కార్యవిధానము

విశ్వభారతికి ధనము సమకూర్చుటకు రవీంద్రనాథఠాగోరుగారు అహమదాబాదు వచ్చిరి. అపుడు మహాత్ముని ఆశ్రమమునకు వచ్చి "1930 లో మీరు దేశీయులకు నిర్ణయింపదలచిన విధానమేదని" యడిగిరి. "దానిని గూర్చియే నే నహర్నిశలు యేకాగ్రచిత్తుడనై యాలోచించుచున్నాను గాని భగవంతుడు నాకింకను యెట్టిప్రేరణను గూడ చేసియుండలేదు. పటిష్ఠమగు నిరోధవిధానమును మనము నిర్ణయింపజాలక పోయినను బ్రిటీషువారు అధినివేశస్వాతంత్ర్యమునకు [illegible] క్రొత్త నిర్వచనము చేసినందున భారతీయుల ఆశయము సంపూర్ణ స్వరాజ్యమేయని మనము ప్రకటింపకతప్పదు" అని మహాత్ముడనుచెను.

(ఆ. ప్రె.)

సబర్మతి ఆశ్రమవాసులకు రవీంద్రకవీంద్రుని సందేశము

"మాటలతో కాలము గడుపుట వృథా ప్రయాసమైయుండు. ఇందుమూలమున [illegible] ఎట్టి లాభమును కలుగదు కావున నేనొక్క వాక్యములోనే నా అభిప్రాయమును మీకు తెలుపగోరుచున్నాను. మన దేశీయులకు నిజమైన సేవ చేయగోరువారు గావింపవలసిన త్యాగము నిక్కముగను [illegible] సత్యనిరతియు నైనను కేవలము వినోదప్రాయమగు భావోద్రేక సంజనితమో [illegible] మాత్రమే కాదు. ఈ ఆశ్రమమందున్న యువకులను యువతులనుగూడ నిష్ఠపట్టి త్యాగభావముతో అభ్యసించుచున్నారు. [illegible] కాలమునుగూడ దానికే అర్పించుచుండగలరు. [illegible] మహాత్ముని మహాత్మ్యము మీరు నెరవేర్పగలుగుదురను నమ్మకము నాకు కలదు. ఉపన్యాసముల నొసగుట [illegible] రాజకీయ వినోదములను గూర్చి [illegible] మాత్రము నాలోచింపకూడదు. నిరాడంబరముగను శాంతముగను [illegible] నేను గూడ మనఃపూర్వకముగా నొనరించుటకే మనము సంసిద్ధులము కావలెను. ఈ ఆశ్రమమునందు దీర్ఘానుభవము [illegible] యున్నదిగాన నేనీ విషయము నిర్దేశించుట కెంతయు అవసరమే యుండదు. దాని వ్యాప్తి [illegible] పూర్తిగా వెలయుచున్నది. ఇట్టి భాగ్యమునకు మీవలె నేను గూడ నిరంతరము [illegible] తాపమును గూడ నాకు కలుగుచున్నది. పటాటోపములతో గూడిన సంరంభములలో నాకు విశ్వాసము లేదు. కావున మనము వాచాలతను కట్టిపెట్టి కార్యశీలురము కావలెను. మొదట స్వల్ప కార్యములతోనే ప్రారంభించినచో క్రమముగ ఘనకార్యములు గూడ చేయసాగవచ్చు. సత్యమునకు సహజముగనే వ్యాపకశక్తి కలదు. మొదట [illegible] అగ్నికణము కుటీరములో అంటుకొన్నది పెనుమంటలతో ప్రజ్వరిల్లినటుల ఎట్టిదానికైనను మొదట స్వల్పముగనే [illegible] క్రమముగ నది దేశమునంతటిని గూడ వ్యాపింపగలదు. కావున మన మనవసరముగా [illegible] దుర్వ్యయము చేయగూడదు" అని రవీంద్రుడనుచెను.

(ఆ. ప్రె.)

పంజాబులో అసెంబ్లీ ఎన్నిక

[illegible] రామ్‌గారు పోటీలేక ఎన్నుకొనబడుట

లాహోరు, జనవరి 28:— కాంగ్రెసుపక్షమున భారతశాసనసభ [illegible] రాజీనామా నొసంగుటవలన కలిగిన [illegible] జలంధరుజిల్లా నియోజకవర్గము వారిచే [illegible] రామ్ (బాటలా) గారు పోటీలేక ఎన్నుకొనబడిరి.

(ఫ్రీ ప్రె.)

ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘము

పబ్లిక్ తీర్మానములు

సాంబమూర్తి నిధి వసూలు చేసి

కాంగ్రెసు సభ్యులను చేర్చుము

కాంగ్రెసు తీర్మానములు అమలులో పెట్టుము

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, జనవరి 23 — నిన్న మధ్యాహ్నము 2 గంటలకు కాకినాడలో బంగారు వారి సత్రమున ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘ సభ సమావేశమయ్యెను. కార్యనిర్వాహక సభ్యులును కాంగ్రెసు ప్రతినిధులును హాజరైరి. శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు అధ్యక్షులుగా నుండిరి.

ఆయన ప్రారంభోపన్యాసము గావించిన పిమ్మట శ్రీ సాంబమూర్తిగారు ఈ సంవత్సరమున జాతీయ మహాసభ చేయవలసిన కర్తవ్యమును గురించి ప్రస్తావించిరి. 1922 సంవత్సరములో సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానము గావింపబడిన తర్వాత ఆంధ్రులు దానిని అమలులో పెట్టుటకు సిద్ధముగా నుండవలసిన యున్నదనియు, చెప్పి లాహోరు కాంగ్రెసు తీర్మానములను గురించి స్పష్టముగా వివరించిరి.

అఖిల భారత కాంగ్రెసు సంఘము వారు పంపిన తీర్మానము కార్యక్రమమును, రాష్ట్రీయ సంఘము చేయవలసిన కార్యక్రమమును, ప్రకటనలను చదివి వినిపించిరి.

పిమ్మట ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యనిర్వాహక సభ్యులచే నెన్నుకొనబడిన కమిటీ వారిచే శ్రీ కొండా వెంకటప్పయ్యగారు కాంగ్రెసు తీర్మానములను ప్రతిపాదించిరి. కాంగ్రెసు సభ్యులను చేర్చుటకును, నిధి వసూలు చేయుటకును ఆంధ్రరాష్ట్రమునందు ప్రచారము చేయవలసినదని తీర్మానింపబడెను. [illegible]

లాహోరు కాంగ్రెసునందు చేయబడిన తీర్మానములను అమలులో పెట్టుటకై కాంగ్రెసు కార్యక్రమమును అనుసరించవలెనని, గాంధి మహాత్ముని ఉపదేశమును అనుసరించి సంపూర్ణ స్వాతంత్ర్యమును పొందుటకు కాంగ్రెసు వారు తీర్మానించిరి — అని తీర్మానము అంగీకరింపబడెను.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు యీ క్రింది తీర్మానము ప్రతిపాదించిరి. లాహోరు కాంగ్రెసు తీర్మానము ప్రకారము శాసనసభ్యులు రాజీనామా లివ్వవలెను. ఆంధ్రకాంగ్రెసు శాసనసభ్యుల పేర్లు వారు రాజీనామా లివ్వని పక్షమున వెంటనే ప్రకటింపవలెనని, కాంగ్రెసు పక్షమున వారు తీర్మానము నాడు 17 తేదీలకు రాజీనామా లివ్వవలెనని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

శ్రీ వాయులపాటి సత్యనారాయణగారు ఆమోదించగా తీర్మానము ఏకగ్రీవముగా అంగీకరింపబడెను.

శ్రీ వాయులపాటి సత్యనారాయణగారు యీ క్రింది తీర్మానము ప్రతిపాదించిరి — కాంగ్రెసు పక్షమున ఎన్నికైన శాసనసభ్యులు, కాంగ్రెసు పక్షమునకు రాజీనామా లివ్వవలెను. శ్రీ బులుసు సాంబమూర్తిగారు కాంగ్రెసు తీర్మానము ప్రకారము వెంటనే రాజీనామా లివ్వవలెనని ఈ సంఘమువారు కోరుచున్నారు.

ఈ తీర్మానము ప్రకారముగా వెంటనే ఆయన రాజీనామా యివ్వనిచో ఆయన యీ సంఘ కార్యనిర్వాహక సభ్యత్వమునకు రాజీనామా చేసినట్లు అధికారము యీయబడినది.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు ఆమోదించిరి. శ్రీ వేమూరు రామనాధంగారు యిట్టి తీర్మానము సరియైనది కాదని ప్రతిపాదించిరి. ఆయనకు బులుసు సాంబమూర్తిగారు శాసనసభాసభ్యత్వమునకు రాజీనామా యివ్వనిచో కాంగ్రెసు తీర్మానమును అమలు పరచినట్లు కాదని చెప్పిరి. శాసనసభ్యులు కాంగ్రెసు ఆజ్ఞలను పాటించవలెనని, శాసనసభాసభ్యులు కాంగ్రెసు ఆజ్ఞను అమలు పరచనిచో కాంగ్రెసు వారి మీద చర్య తీసుకొనవలెనని చెప్పిరి.

వాయులపాటి సత్యనారాయణగారు తీర్మానము సరియైనదని యీ తీర్మానమును ఏకగ్రీవముగా అంగీకరించవలెనని చెప్పిరి. [illegible] కాంగ్రెసు తీర్మానము ప్రకారము శాసనసభలలో నున్న సభ్యులు రాజీనామా యివ్వవలెనని కాంగ్రెసు వారు కోరుచున్నారు. [illegible]

తీర్మానము పైయంశము కాళేశ్వరరావుగారు మాట్లాడిరి. రామనాథం పంతులుగారు అభ్యంతరముగా మాట్లాడిరి.

తీర్మానము సభవారు అందరి చేతను ఆమోదింపబడెను.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు యీ క్రింది తీర్మానము ప్రవేశపెట్టిరి.

"రాబోవు ఎన్నికలలో అభ్యర్థులు రాష్ట్రీయ శాసనసభలకు అభ్యర్థులుగా నిలువరాదని కాంగ్రెసు తీర్మానము గావించినందున యిప్పుడు ఆంధ్రదేశములో నున్న వారు సభ్యులుగా పోరాదు."

"ఇకను, అట్టి ఎన్నికలలో పాల్గొనరాదని 1920 వ సంవత్సరములో కలకత్తా ప్రత్యేక కాంగ్రెసు గావించినదని జిల్లా కాంగ్రెసు కమిటీలు కోరుచున్నారు."

దీనిని గురించి అనుకూలవాదము — శాసనసభలకు సంపూర్ణబహిష్కారము చేయవలసిన సమయము ఇప్పుడు వచ్చినదనియు, కాంగ్రెసు వారందరు యీ తీర్మానమును అంగీకరించవలెననియు, గాంధి మహాత్ముని ఆజ్ఞ ప్రకారము స్వాతంత్ర్యము సంపాదించవలెనని చెప్పిరి. ఈ తీర్మానమునకు అనుకూలముగా కాళేశ్వరరావుగారు, కొండ వెంకటప్పయ్య పంతులుగారు, భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు మున్నగువారు ఉపన్యసించిరి.

పై తీర్మానమును శ్రీ భోగరాజు [illegible] ప్రకాశంగారును, శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారును కాంగ్రెసువారు ఆ పదవులనుండి విరమించవలెనని ప్రతిపాదించిరి. కాంగ్రెసు వారికి ఇప్పుడు శాసనసభల మీద ఉత్సాహము లేదని ఒక సవరణ తీర్మానము పెట్టిరి. దీనికి ఉన్నత న్యాయస్థానములను ఒకసారి యిట్టి నిర్ణయము చేయవలసిన అవసరము లేదనియు, యిది కాంగ్రెసు వారి తీర్మానము ప్రకారము జరుగవలెనని ఆ తీర్మానమునకు ఎక్కువ ఓట్లు వచ్చెను. పిమ్మట ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యులు అంగీకరించెను.

అప్పటికే 6 గంటలయినందున సభ వాయిదా వేయబడెను.

రాత్రి 8 గంటలనుండి 10 గంటలవరకు తిరిగి ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సంఘము సమావేశమై కాంగ్రెసు సభ్యులు తమ తాలూకాలలో వసూలు చేయవలసిన చందా రూ 600 లు మొదలు రూ 600 వరకు నూటికి రూ 1-0-0 వంతునను, రూ 601 నుండి రూ 1200 వరకు నూటికి రూ 1-8-0 వంతునను, రూ 1201 నుండి రూ 2500 వరకు నూటికి రూ 2-0-0 వంతున, అటుపైని రూ 8 లు వంతునను, రూ 2000 లకు మించి నుంకము చెల్లించ నక్కరలేదనియు, ఈ సుంకమువారు తాలూకా

వారు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమునకును, కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీకిని తాలూకా కాంగ్రెసు కమిటీకిని చేరవలెనని యు, ఆయా సభ్యుల పన్నులు చెల్లించవలెనని, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమునకు సంబంధము లేకుండ జిల్లా తాలూకాల యందలి సభలకు వలెనని తీర్మానింపబడెను.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు జైలునుండి విడుదల కాగానే తమ స్వాగతము రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ కార్యదర్శి యిచ్చే యేర్పాట్లు చేయవలెననియు, ప్రచురణ చేయవలెననియు, శ్రీ మాకమ్మ రూ 25000 లకు తక్కువ కాకుండ సాంబమూర్తి నిధికి వసూలు చేసి సమర్పించవలయునని అయిన యెడల ప్రతివారును తమ వంతు చెల్లించవలెనని తీర్మానింపబడెను.

కాలంటీర్లను చేర్చవలెనని తీర్మానింపబడెను. హిందూస్థాను సేవాదళమును సభ్యుల నెన్నుకొనవలెనని మరియు 26 వ తేదీని ప్రతిజిల్లాలోను తాలూకాలోను గ్రామములో సంపూర్ణ స్వాతంత్ర్యదినము ప్రకటనోత్సవము గావించి రాష్ట్రీయకాంగ్రెసు సంఘమునకు తెలియజేయవలెనని ఈ తీర్మానము చేయబడెను.

వాతావరణస్థితి

1930 సం॥ జనవరి నెల 24-వ తేది శుక్రవారము

స్టేషనులు	గత 24 గంటలలో అత్యధిక ఉష్ణోగ్రత	గత 24 గంటలలో అత్యల్ప ఉష్ణోగ్రత	గత 24 గంటలలో వర్షము	జనవరి 1-వ తేదినుండి వర్షము	సాధారణముకంటె హెచ్చుతగ్గులు
గోపాల్పూర్	82	65	.	0	— 0 2
విశాఖపట్టణము	82	70		0	— 0 3
కాకినాడ	85	69	.	0	— 0 2
మచిలీపట్టణము	85	68	.	0	— 0 2
కర్నూలు	91	66	...	0	— 0 2
బళ్లారి	88	67	...	0	— 0.1
అనంతపూర్	...	...	..	0 1	0
కడప	90	69	...	0 4	+ 0 1
నెల్లూరు	87	70	...	0 1	— 1 8
మద్రాసు	84	68	...	1 5	+ 0 8
కడలూరు	82	72	...	8 5	+ 7 2
వేలూరు	84	62	...	1.4	— 0.1
సేలము	89	64	...	0 2	— 0.1
కోయంబత్తూరు	87	67	...	0.8	— 0 2
తిరుచినాపల్లి	88	66	...	1 5	+ 0 9
నాగపట్టణము	83	74	...	18 8	+12 8
మధుర	89	69	...	0.6	+ 0 1
పాంబన్	83	76	†	4 4	+ 2 6
పాలంకోట	...	..	...	0 7	— 0 6
తిరువేంద్రము	84	74	..	0 6	0
కొచ్చిన్	92	78	...	0 8	— 0.8
కాలికట్టు	91	73	...	0	— 0 8
మంగళూరు	89	72	. .	0 1	0
బెంగుళూరు	84	59	...	0 2	0
మైసూరు	78	68	...	0 1	0
కొడైకానాల్	65	45	...	1 7	— 0.1
ఊటకమండ్	68	46	...	1 9	

సర్కారులు:— [illegible] దక్షిణ [illegible] 8 మొదలు 8 డిగ్రీలు ఎక్కువ.

కర్నాటకము:— శీతోష్ణస్థితి గడియారములో సాధారణముకంటె 8, 4 డిగ్రీలు ఎక్కువ

ఎ. ఎ. నారాయణయ్యరు,

వహించు వాతావరణాధ్యక్షుడు.

సర్ త్యాగరాయ గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవము-వేడుక

సర్ త్యాగరాయ గ్రంథాలయ ప్రథమ వార్షిక మహోత్సవాధ్యక్షులును, సమదర్శిని పత్రికాధిపతులును, జాతీయ వస్త్ర విద్యాలయోద్ధారణ దేశాంతర వాణిజ్య నిపుణులును, దక్షిణ హిందూదేశ ప్రచారసంఘ ప్రముఖులును మ. రా. శ్రీ పింజల సుబ్రహ్మణ్యం శ్రేష్ఠిగారికి 19-1-80 తారీఖున పూర్వాహ్ణమున త్యాగరాయ మర్చంటువారు పూలచెండ్లు, పుష్పమాలలతోను, బ్యాండు మేళముతోను అలంకరించి శ్రీవారి రాకను నిరీక్షించుచు 9 గంటలకు కందోపరణములుగా భూషణములు స్వాగతమిచ్చిరి. శ్రీ శెట్టిగారు మదరాసునుండి 9 ఘంటల బండికి పెదవడ్లపూడి స్టేషనుకు బ్యాండు వాద్యములు మేళతాళములతో గ్రంథాలయాధ్యక్షులు శ్రీయుత భట్టి కుమారస్వామిగారును, కోశాధికారి శ్రీయుత ఉన్నవ కోటయ్యగారున్ను శ్రీ వారిని పుష్పమాలాలంకృతులుగ జేసిరి. అక్కడనుండి అలంకరింపబడిన కారులో శ్రీ శెట్టిగారున్ను గుంటూరు జిల్లాబోర్డు సభ్యులును, వేటపాలెం పంచాయితీకోర్టు ప్రెసిడెంటుగారగు మ. రా. శ్రీ బండ్ల వెంకయ్యగారును, శ్రీ వల్లభనేని రామయ్య గారు, గ్రంథాలయాధ్యక్షులు మ. రా. శ్రీ భట్టి కుమారస్వామిగారును ఎక్కి బ్యాండు వాద్యములతో ఊరేగింపుగా బయలుదేరిరి. ఊరేగింపు మహోత్సవము ప్రారంభింపబడెను. అనంతరము గ్రంథాలయమునకు చేరిరి. ఈ సభలో మ. రా. శ్రీ భట్టి వెంకటేశ్వర్లు గారు, శ్రీ ఉన్నవ కోటయ్యగారు, ఆదిశేషయ్యగారు మొదలగువారు 11 గంటలకు శ్రీ వారికి గ్రంథాలయాధ్యక్షుల యింట భోజనము జరిగెను. శ్రీ వారలకు సుంకర రామయ్యగారి యింట విడిది యేర్పాటు చేయబడెను.

మధ్యాహ్నము 2-30 గంటలకు అధ్యక్షులవారి యింటినుండి ప్రత్యేకముగ నిర్మింపబడి అలంకరింపబడిన పాలకీలో సర్ త్యాగరాయ గ్రంథాలయము ముందు ప్రత్యేకముగ నిర్మించబడిన విశాలమైన పందిరిలో సభ ప్రారంభింపబడెను. సభకు గ్రంథాలయాభిమానులును ప్రముఖులును సుమారు 1500 మంది హాజరైరి. సభలో ముఖ్యులు మ. రా. శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యరుగారు, మ. రా. శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు (వ్యవసాయ శాఖ), శ్రీ బూసి వెంకటసుబ్బారావు పంతులుగారు, ఊ. ఆర్. వి. వాయుదుగారు, అనంతపూర్ రామకృష్ణయ్యగారు, మొదలగువారు సభకు విచ్చేసిరి. గంటి చెన్నయ్యగారు, వెంకట ముత్యాలరావు పంతులుగారు, గురజాల కోటేశ్వరరావుగారు, బొల్లిముంత కృష్ణయ్యగారు మొదలగు ప్రముఖులనేకులు సభలో నుండిరి.

గ్రంథాలయాధ్యక్షులు ఉపన్యాసపత్రము చదివిన వెంటనే శ్రీయుత కొల్లా వెంకయ్యగారు, మ. రా. శ్రీ గంటి మల్లయ్యపంతులుగారు సభ్యులతో గ్రంథాలయముయొక్క ప్రయోగములను వివరించిరి. అధ్యక్షులు శ్రీ శెట్టిగారు తమ ఉపన్యాసమున ఆంధ్రదేశమునందలి గ్రంథాలయోద్యమము ఈ గ్రామమునకు కలిగిన ఆనందమును కనబరచి కార్యకర్తలను అభినందించిరి. వేదికపై శ్రీ బ్రహ్మశ్రీ గ్రంథాలయాధ్యక్షుల చేత గ్రంథాలయ ప్రయోజనములను విశదీకరించుచు అనేక ఉపన్యాసములు జరిగెను. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బయ్యగారు పుస్తకాలయములకు గల ప్రయోజనములను గూర్చి ఉపన్యసించిరి. ఆయుర్వేద వైద్యులు మ. రా. శ్రీ గుంటూరు కోటి వరప్రసాదయ్యగారు గ్రంథాలయముయొక్క ఆవశ్యకతను గూర్చి ప్రసంగించిరి. సభ్యులచే గ్రంథాలయమునకు విరాళములు సమర్పింపబడెను. అనంతరము సభాధ్యక్షుల వారికి కృతజ్ఞతా వందనములు సమర్పింపబడెను. మ. రా. శ్రీ భట్టి కోటేశ్వరరావుగారు, మ. రా. శ్రీ కొల్లిపర వెంకటరమణయ్య గారు, శ్రీ కొమ్మ కోటి లింగయ్యగారు వందన సమర్పణ గావించిరి.

అధ్యక్షుల ఉపన్యాసానంతరము గ్రంథాలయ సభ్యులును, ఉపన్యాసకులును, సభికులును వందనము లర్పించబడిన తరువాత 6 ఘంటలకు సభ జయప్రదముగ ముగించబడెను. సభికులలో ప్రబలిన ఉత్సాహము వర్ణనాతీతము. గ్రంథాలయ సభ్యులకు అందరికిని కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపిరి.

యీ సర్ త్యాగరాయ గ్రంథాలయము చిరకాలము వర్ధిల్లునట్లు భగవంతుని ప్రార్థించుచున్నాము.

కార్యదర్శి.

* * * *

ప్రథమ వార్షిక నివేదిక

స్థాపితము —15-1-1928

అనాదికాలమునుండి మన జాతీయ సంస్కృతి సజీవముగా బ్రతుకుచున్నదనుటకు గ్రంథాలయములే సాక్ష్యముగా నిలువగలవు. గ్రంథాలయోద్యమము ఆంధ్రదేశమున నానాటికి వృద్ధినొందుచున్నదని చెప్పుట కెంతయు సంతసించుచున్నాము. ఈ గ్రంథాలయము స్థాపింపబడి యొక సంవత్సరము పూర్తియైనది. గ్రంథాలయము యొక్క ప్రథమ సంవత్సర నివేదికను సభ్యుల సమక్షమున సమర్పించుచున్నాము.

ప్రాచ్య పాశ్చాత్య విజ్ఞానమును, సంస్కృతాంధ్ర ఆంగ్ల గ్రంథములను సేకరించి ప్రజలకు విజ్ఞానమును ప్రసాదించుటయే గ్రంథాలయముయొక్క ముఖ్యోద్దేశము. గ్రంథాలయమునకు కావలసిన పుస్తకములు, పత్రికలు మొదలగునవి సమకూర్చుటకు సభ్యులును, దాతలును తోడ్పడిరి. ఈ గ్రంథాలయమునకు సర్ త్యాగరాయ మహాశయుని పేరు పెట్టుటకు వారి దేశసేవయే కారణము.

సభ్యులకు నమస్కారములు.

ప్రకారాంతరముగా అనేకులు మా గ్రంథాలయమునకు చేయూతనిచ్చిరి. మా గ్రంథాలయమునకు తోడ్పడిన దాతలందరికి మా కృతజ్ఞతాభివందనములు.

ఈ 1928 సం॥ జనవరి 15 వ తేదిని ప్రాచ్యపాశ్చాత్య విద్యా సంస్థాపనాచార్యులును, దేశాంతర వాణిజ్య నిపుణులును నగు శ్రీ సర్ త్యాగరాయ మహాశయుని నామముతో భారతదేశ భావిపురోగమనమునకు మూలకారకులగు, దేశభాషాభివృద్ధి పాటుపడువారి యీ గ్రంథాలయము స్థాపింపబడినది. ఆదిని పూర్వోత్తర సభ్యోద్యోగులను గ్రామములోని ప్రముఖులు పేర్కొనిరి. అప్పటి గ్రంథాలయ సభలో మ. రా. శ్రీ భట్టి కుమారస్వామిగారి అధ్యక్షతను ప్రారంభోత్సవము జరిగెను.

ఈ గ్రంథాలయము స్వంతభవనము లేనందున, గ్రామ మధ్యమున నొక గృహమును అద్దెకు తీసికొని గ్రంథాలయము నిర్వహించబడుచున్నది.

ప్రస్తుతము గ్రంథాలయమున 2 ఆంగ్ల పత్రికలు, 400 సంస్కృతాంధ్ర గ్రంథములు కలవు. వారపత్రికలు, మాసపత్రికలు కలవు.

గ్రంథాలయము యొక్క ఆవశ్యకత ప్రజలకు తెలియపరచి, గ్రామస్థులను విద్యావంతులుగా జేయవలెనను సదుద్దేశముతో సభ్యులు కృషిచేయుచున్నారు. గ్రంథాలయములోని పుస్తకములను సభ్యులు ఇండ్లకు తీసికొనిపోయి చదువుకొనుటకు ఏర్పాటు చేయబడినది. ఈ గ్రంథాలయము సర్ త్యాగరాయ నామధేయమున నిలచియుండుటకు, గ్రామస్థులందరు తోడ్పడవలెనని వేడుచున్నాము.

గ్రంథాలయముయొక్క స్థిరనిధి సమకూర్చుటకు ప్రజలు సహాయము చేయవలెను. గ్రంథాలయమునకు స్వంతభవనము కట్టించుటకు ప్రయత్నించుచున్నాము. భవననిర్మాణమునకు విరాళములిచ్చిన దాతలకు కృతజ్ఞులము.

గ్రంథాలయముయొక్క ఆదాయవ్యయపట్టిక 2 వ అనుబంధములో చూపబడినది.

గ్రంథాలయముయొక్క సభ్యులసంఖ్య వివరము అనుబంధములో చూపబడినది.

ఈ గ్రంథాలయముయొక్క ప్రథమ వార్షికోత్సవము జరుపుటకు సహాయము చేసినవారికి కృతజ్ఞులము.

ఈ గ్రంథాలయముయొక్క పరిపాలకసభ్యులకు కృతజ్ఞతలు.

ఇతర సభలు

ది 3-2-28 తేదిని పురజన సభ జరుపబడెను. అందు బండ్ల వెంకయ్యగారు అధ్యక్షత వహించిరి. గ్రంథాలయము నడపవలసిన విధానమును గురించి చర్చించిరి.

ది 28-4-28 తేదిన శ్రీ సర్ పి. త్యాగరాయ వర్ధంతి జరుపబడెను. ఆనాడు వారి చిత్రపటమునకు పుష్పమాలలు వేసి వారి జీవితమును గురించి ఉపన్యాసములు జరిగెను. సాయంకాలము 4 గంటలకు జరిగిన సభలో త్యాగరాయ శ్రేష్ఠిగారి జీవితమును గూర్చి ప్రసంగించిరి.

ది 14-11-28 తారీఖున వేటపాలెం పురవాస్తవ్యులును, ఐకమత్యవిద్యాధురంధరులును, పరోపకార పరాయణులును అగు రావు సాహెబు బండ్ల రామయ్య శెట్టిగారు కీర్తిశేషులైనందుకు గ్రామస్థులు సంతాపము వెలిబుచ్చిరి. శ్రీవారి కుటుంబమునకు సానుభూతి పంపబడెను.

16-వ పేజీ చూడుము

సుభాస్ బోసు భృతులకు 1 సంవత్సరము కఠినశిక్ష

ఆత్మగౌరవమునకు భంగకరమగు షరతులతో కూడిన జామీనును నిందితులు అంగీకరింపకుండుట "నిరోధము ప్రజల ఉత్సాహమును అణపజాలదు"

నాయకుల సానుభూతి

కలకత్తా, జనవరి 23 —రాజకీయ నిర్బంధితుల దినోత్సవముల సందర్భమున ఊరేగింపు జరిపినందులకు వంగరాష్ట్రీ కాంగ్రెసు సంఘపు అధ్యక్షులగు బాబు సుభాస్‌చంద్రబోసు, కార్యదర్శి కిరణ శంకరరాయి, డాక్టర్ జె. యం. దాసుగుప్త, 9 మందిమీద తేబడిన రాజద్రోహనేరపు కేసునందు అలిపూరు అసిస్టెంటు మాజిస్ట్రేటుగారు నిందితులందరును ఒక సంవత్సరము కఠినశిక్ష విధించిరి

హైకోర్టులో జామీనుపెటిషను

నిందితులందరిని జామీనుపై విడుదల చేయవలయునని హైకోర్టులో పెటిషను పెట్టబడెను ప్రభుత్వమువారి పక్షమున డిప్యూటి లీగలు రి మెంబ్రెన్సరు జామీను పెటిషనును ఆక్షేపించుచు ఇట్లు చెప్పెను:—

జనవరి 26 వ తేదిన స్వాతంత్ర్యదినోత్సవములను జరుప ఏర్పాటులు గావింపబడుచున్నవి స్వాతంత్ర్య దినోత్సవములు ఏవిధమున జరుపబడునో ఊహించుటకు వీలులేదు. కాని ఈ దినమున విప్లవప్రారిత మగు వాక్యములతో కూడిన పతాకములను తీసికొని వాలంటరీలు ఊరేగింపులను జరిపెదరని చెప్పవచ్చును. ఇట్టిపరిస్థితులలో నిందితులను హైకోర్టువారు జామీనుపై వదలదలచిన సభలయందును ఉత్సవములందును నిందితులు పాల్గొనకూడదను షరతుపై వారిని విడుదల చేయవచ్చునని సూచించుచున్నాను."

"అవమానకరమగు షరతులను మేము అంగీకరింపజాలము"

ప్రభుత్వ న్యాయవాది ఇట్లు చెప్పగనే బోసు, రాయి, దాసుగుప్తగార్లు మరి నలుగురు నిందితులు న్యాయమూర్తి వద్దకు వచ్చి ఇట్లుచెప్పిరి:—"మా ఆత్మగౌరవము, ప్రతిష్ఠ, హోదా ననుసరించి ఇట్టి అవమానకరమగు షరతులను అంగీకరింపజాలము" మిగిలిన 5 మంది జామీను పెటిషను అంగీకరింపబడెను కాని వారుకూడ జామీను ఇచ్చుటకు అంగీకరింప సుభాస్‌బోసు ప్రభృతులతో కారాగృహమునకు వెళ్లి నిశ్చయించుకొనిరి. నిందితులు న్యాయమూర్తి సూచించిన షరతులను అంగీకరింపనందున శిక్షను అనుభవించుటకై అలిపూరు సెంట్రలు జెయిలునకు తీసికొనిపోబడిరి

ప్రజలలో ఉత్సాహము

మాజిస్ట్రేటు సుభాస్ ప్రభృతులకు శిక్షవిధించి రను వార్త నగరమునందంతయు వ్యాపింపగ కోర్టు ఆవరణమంతయు ప్రజలతో నిండిపోయెను హైకోర్టునందు జామీను పెటిషను ఏమగునోయని ప్రజలు ఆతురతతో నుండిరి. సాయంకాలము 5 గంటలకు హైకోర్టువారు జామీను పెటిషనును కొట్టివేసిరను వార్త వచ్చెను. ప్రజాసమూహమునుండి "విప్లవము చిరస్థాయిగ వర్ధిల్లుగాక" "సామ్రాజ్యతత్వము నశింపవలయును" అను కేకలు బయలుదేరెను. ఆసహాయోద్యమ దినములందు దేశబంధు దాసు శిక్షపొందినప్పుడు ప్రజలలో ఏర్పడిన ఉద్రేకమును నేటి దృశ్యములు స్ఫురణకు తెచ్చెను. కారాగృహమునకు పోవు సుభాసు ప్రభృతులు కారాగృహ మోటారు బండి నెక్కినసమయమున అలీపూరు కోర్టు న్యాయవాదులందరు నిందితులను పుష్పమాలలతో నలంకరించిరి. జయజయధ్వానములు నలుదిక్కుల మ్రోగగను బండలకొలది పూలదండలు నిందితు లెక్కిపోవుచున్న బండిపై విసరివేయబడెను. కారాగృహమువరకు జనసమూహము నాయకులను అనుసరించి పోయిరి.

సుభాస్ బోసుగారి సందేశము

కారాగృహమునకు పోవుటకు పూర్వము సుభాస్ చంద్రబోసుగారు క్రిందిసందేశము నొసగిరి:—వంగరాష్ట్రీయ ప్రజలు తమలోతమకు గల భేదములను మరచి ఐకమత్యముతో మెలంగవలయునని కోరుచున్నాను. కఠినమగు నిరోధవిధానము నవలంబించ ప్రభుత్వమువారు సంకల్పించుకొని యున్నారు ప్రభుత్వమువారు, యొక్కని నిర్మూలనము గావించ పట్టుదలతో పనిచేయునప్పుడు మనము స్వాతంత్ర్య స్థాపన ప్రయత్నము లందు ఒక్కనిశ్చయముతో శ్రీఘ్రముగా పట్టుదలతో పనిచేయవలెను. ప్రభుత్వము నిరోధవిధానమువల్ల శిక్షపొందువారి కుటుంబములను పోషించుటకును, బందిఖానా సత్యాగ్రహమును కొనసాగించుటకును ప్రజలు విరాళములను విరివిగ పంపవలయునని కోరుచున్నాను.

ఈ సంవత్సరమే సేన్ గుప్తయూనియను కాంగ్రెసు అధ్యక్షుడుగ ఎన్నుకొబడిరి. ఇంత శీఘ్రముగ నాకు కారాగృహవాసము ప్రాప్తించుటచే గుప్తయూనియను కాంగ్రెసు తరపున ఎట్టిపని చేయజాలకపోతిని. కార్మికసోదరులారా! ఇది గొప్ప సందిగ్ధసమయము. ప్రభుత్వమువారి ఆగ్రహమునకు మనము గురియైతిమి కావున మీరు మీ భేదములనుమరచి నిర్మాణమును బలపరచుకొని ఐకమత్యముతో మెలంగవలయునని కోరుచున్నాను. కార్మికుల పక్షము ధర్మపక్షము, కార్మికులకే తుదకు విజయము లభింపగలదు. సామ్రాజ్యవాదుల నిరోధము నిష్ఫలము కాగలదు అసమయమున పట్టుదలతో ధైర్యమును విడనాడక కార్మికులు తమపనులను నిర్వహించుచుండవలెనని కోరుచున్నాను.

26 వ తేది ముందుగ మమ్ములను కారాగృహమునకు పంపిన స్వాతంత్ర్య దినోత్సవపు ఏర్పాటులకు అవాంతర మేర్పడవచ్చునని ప్రభుత్వమువారు తలచినట్లున్నది. కావున కలకత్తా పౌరులు మేము లేనిలోటును చూపక కలకత్తా కీర్తిని నిలువబెట్టెదరని నమ్ముచున్నాను.

సేనుగుప్తగారి ప్రకటన

కలకత్తా, జనవరి 23 —అనారోగ్యముతో సంపూర్ణవిశ్రాంతి తీసికొనుచున్న జె. యం. సేనుగుప్తగారు వైద్యులసలహాపై కేపటౌనకు సింగపూరునకు ప్రయాణముగుటకు అన్ని ఏర్పాటుల గావించుకొనియుండిరి. కాని సుభాసుబోసు ప్రభృతులు శిక్షింపబడిరను వార్త వినగానే స్వాతంత్ర్యదినోత్సవము ముగియువరకు అనగా 26 వ తేది వరకు కలకత్తాయందే యుండుటకు వీరు తీర్మానించుకొనిరి. సేనుగుప్తగారు పడకపట్టి యుండుటచే లోనుప్రభృతులను చూచివచ్చుటకై తనకుమారుని కోర్టునకు పంపిరి.

జె. యం. సేనుగుప్తగారీక్రిందిప్రకటనను గావించిరి:— శత్రువులను స్వాధీనపరుచుకొంటిమని ప్రభుత్వమువారు కొంతకాలమువరకు తలపవచ్చును. కాని ప్రభుత్వమువారు స్వాధీన పరచుకొనినది వారిదేహములను గాని ఉత్సాహమును గాదు. మన మిత్రులు మరల కారాగృహమునుండి తిరిగివచ్చి మనతో కలసి పనిచేయు శుభదినమును మన మెదురుచూచుచుందెదము. ఈ లోపుగ నాయకులు శిక్షింపబడుటచే ఏర్పడిన ఖాళీకనుపడకుండునట్లుగ మనము పనిచేయవలెను. మన మిత్రుల త్యాగము మనయందు నూతనోత్సాహమును పురికొల్పవలెను.

పత్రికల వ్యాఖ్యలు

నాయకుల శిక్షనుగురించి లిబర్టీపత్రిక ఇట్లు వ్రాయుచున్నది:—"సుభాస్‌బోసుప్రభృతులను కారాగృహమునకు పంపినచో దేశమునందలి స్వాతంత్ర్యవాంఛ నశించిపోవునని పోలీసువారు తలచుట వెర్రితనము

అమృతబజారుపత్రిక ఇట్లు వ్రాయుచున్నది — ఇట్టి నిరోధమువల్ల స్వాతంత్ర్యోద్యమము అణచవచ్చునని ప్రభుత్వమువారు తలచుట పొరపాటు. నిరోధము ఈ ఉద్యమమును అణచివేయుటకు బదులు దీనికి బలమునొసగగలదు.

అడ్వాన్సపత్రిక ఇట్లువ్రాయుచున్నది — కారాగృహమునకు పోవుచున్న నాయకుల దివ్యతేజము కొన్ని నెలలవరకు దేశమునకు వెలుగొసగ నుండగలదు. ఏమైననుసరే ఈ పోరాటమును కొనసాగింపవలయునను ప్రజానిశ్చయము నానాటికి అధికమగుచున్నది. (ఫ్రీ ప్రెస్)

సంపూర్ణస్వాతంత్ర్య మహోత్సవము

చిత్తూరుజిల్లాలో ఏర్పాట్లు

తిరుపతి, జనవరి 24 — యం. శ్రీనివాసాచారిగారు తిరుపతినుండి యిట్లు తంతివార్త నంపుచున్నారు. చిత్తూరుజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి యగు శ్రీనివాసాచార్యులుగారు చిత్తూరుజిల్లా మంతటను సంపూర్ణస్వాతంత్ర్య మహోత్సవమును జరుపుటకై ఏర్పాట్లు చేయుచున్నారు. వర్కింగు కమిటీ తీర్మానముయొక్క ప్రతులను ప్రజలకు పంచిపెట్టుచున్నారు తిరుపతిలో గాంధీపీఠికలో శుద్ధఖద్దరుస్వాతంత్ర్య జాతీయ పతాకము ఆవిష్కరణ ప్రతిష్ఠింపబడును. మూడు విద్యుత్‌దీపములందు పాటపండుగలు జరుగును. రేపింటిసాయంకాలమువద్ద సాయంకాలము బహిరంగసభ జరుపబడును.

అందరూ ఆనాటికి ఖద్దరు ధరించి కాల్వలయొక్క అవస్థలు యిందు కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి. (తంతివార్త)

చెన్నపురి శాసనసభ

జిల్లా మ్యునిసిపాలిటీల చట్టముపై చర్చ (నిన్నటి ఉపాహారానంతరము)

నిన్నటి మధ్యాహ్నము ఉపాహారానంతరము చెన్నపురి శాసనసభ్యులు తిరిగి సమావేశమైన పిదప జిల్లా మ్యునిసిపాలిటీల సవరణచట్టముపై మరల చర్చ ప్రారంభింపబడెను.

మ్యునిసిపల్ ఉద్యోగుల వేతనములలో సగభాగము ఖర్చు ప్రభుత్వమువారే భరింపవలెననియు, నిబంధనలు శాసనసభవారిచే ఆమోదింపబడవలెననియు, దివాన్ బహదూర్ కుమారస్వామి రెడ్డియారుగారు గౌ॥ ప్రధానమంత్రిగారి యుపపాదనకు సవరణ నుపపాదించిరి. ఆసవరణపై మరల చర్చజరిగెను.

ఆర్. నాగన్న గౌడగారు సవరణను బలపరచుచు పురపాలకసంఘోద్యోగులకు సౌకర్యము లొసంగు విషయములో ప్రభుత్వమువారు తోడ్పడుట ముఖ్యమని నుడివిరి.

గౌ॥ మంత్రిగారు మాట్లాడుచు మ్యునిసిపల్ ఉద్యోగములను రాష్ట్రీయోద్యోగములుగ జేసినచో ప్రభుత్వమువారు అందులకై కొంతధనము చెల్లించునట్లు జాచెదమనియు, కొండవ సవరణ నామోదింపజాలమనియు పల్కిరి

అంతట గౌ॥ ప్రధానమంత్రిగారి వాగ్దానముపై దివాన్ బహదూర్ కుమారస్వామిరెడ్డిగారు తమ సవరణ నుపసంహరించుకొనిరి.

ప్రభుత్వ రైల్వేభవనములపై పన్ను

అద్దెవ్వబడనియట్టి ప్రభుత్వమువారి లేక రైల్వేవారి భవనముల సందర్భములో భవనముండెడి భూమి ఖరీదుతో కలసి మొత్తము ఖరీదునందు 100 కి 5 దవవంతు సంవత్సరవిలువగా పరిగణింపబడును.

(2) అద్దెకివ్వబడెడి ప్రభుత్వమువారియొక్క లేక రైల్వేవారియొక్క భవనముల సందర్భములో ప్రభుత్వమువారు లేక రైల్వేవారు నిర్ణయించెడి సంవత్సర బాడుగ యేభవనము యొక్క సంవత్సర విలువగ పరిగణింపబడును. సంవత్సర బాడుగలో నూటికి 10 వంతులు రిపేరు ఖర్చులు మాత్రము దీనినుండి తగ్గింపబడును."

అను సవరణను 81 వ క్లాజులో 11. (ఎ) సబ్‌క్లాజునకు బదులు చేర్చవలసినదిగా శ్రీ యస్. యి. జేమ్సుగా రుపపాదించిరి.

మొదటిభాగములో 100 కి 5 వంతులు బదులు 6 వంతు లుండవలెనని గౌ॥ ప్రధానమంత్రిగా రుపపాదించిన సవరణను జేమ్సుగారంగీకరించిరి.

శ్రీ సి. యస్. రత్నసభాపతి మొదలియారుగారు సవరణ నాక్షేపించుచు ఈ సవరణవలన పురపాలక సంఘములకు చాలా ఆదాయము తగ్గిపోవునని పల్కిరి.

శ్రీ బి మునిసామినాయుడుగారు సవరణ నాక్షేపించుచు ఇదివరకుండిన చట్టములో రెండువిధములగు భవనములకైనను మ్యునిసిపాలిటీలవారు ఒకేవిధముగ పన్నును వసూలు చేయుచుండిన పక్షమున వారిని ఆలోచింపకుండ, సవరణబిల్లులో నీ సవరణను చేర్చుటవలన మ్యునిసిపాలిటీలకు చాలావరకు ఆదాయము తగ్గిపోవునని పల్కిరి.

దివాన్ బహదూర్ కె. వి. రామునినాయర్‌గారును సవరణ నాక్షేపించిరి.

దివాన్ బహదూర్ ఆర్. యస్. ఆరోగ్యసామి మొదలియారుగారు సవరణ నాక్షేపించుచు ఈప్రభుత్వభవనములపై వచ్చెడి పన్ను చాలా స్వల్పముగానున్నదనియు, అది పూర్వప్రధరం ననుసరించి నిర్ణయింపబడెననియు, హెచ్చు ధరలననుసరించి దానిపై పన్ను హెచ్చింపబడియుండలేదనియు, కావున్నా శ్రీ భవనము గమనించియుండలేదనియు పల్కిరి.

శ్రీ యల్. కె. తులసీరాముగారు సవరణ నాక్షేపించుచు రైల్వే, ప్రభుత్వభవనముల విషయములో మాత్ర మిట్టి ప్రత్యేకముగయాదిరణను జూపరాదని పల్కిరి.

సర్ ఏ. పి పాత్రోగారు సవరణ నాక్షేపించుచు పక్షపాతియుతమగు శాసనములను గావింపరాదనిరి.

పిదప సవరణ వోటుకుపెట్టబడి నిరాకరింపబడెను.

సహకారసంఘభవనము

88 వ సెక్షను (1) సబ్‌క్లాజునందు "1912 సహకారసంఘ చట్టముక్రింద రిజిష్టరుకాబడి సహకారసంఘమువారిచే ఆక్రమింపబడియున్న లేక వారికి చెందియున్న భవనములు" అను పదములను తొలగింపవలసినదిగా గౌ॥ ప్రధానమంత్రిగారు సవరణ నుపపాదించిరి.

ఆర్. నాగన్నగౌడగారు సవరణ నెదుర్కొనుచు ప్రభుత్వమువారు సహకారసంఘములకు తోడ్పడుటకు యత్నించవలెనే గాని వారి హక్కుల నెక్కువచేయరాదనిరి.

యల్. కె. తులసీరాముగారు సవరణ నాక్షేపించుచు, సెలెక్టుకమిటీవారు తీవ్రముగానే పూర్తివిచారణ జేసియే నిర్ణయించియుండిరనియు, సవరణ అనావశ్యకమని పల్కిరి.

వి. ఐ. మునిసామిపిళ్లెగారును సవరణ నాక్షేపించిరి.

పిదప సవరణ వోటుకుపెట్టబడి నిరాకరింపబడెను.

మరికొన్ని సవరణలు చర్చింపబడినపిదప సభ ముగింపబడెను.

చెన్నపురి శాసనసభ

రాజప్రతినిధిపై దౌర్జన్యమును ఖండించుట

అధికారేతర సభ్యుల ప్రతిపాదనలు

చెన్నపురి, జనవరి 24.—చెన్నపురి శాసనసభవారు నేడుదయము 11 గంటలకు తిరిగి సమావేశమైనప్పుడు, అధికారేతర సభ్యుల ప్రతిపాదనలపైనను, చట్టములపైనను చర్చ జరిగెను.

ప్రశ్నోత్తరముల యనంతరము శ్రీ ఆర్. వెంకటరామయ్యరుగారు "వ్యభిచార వ్యాపార, వ్యభిచారగృహముల నిషేధముల చట్టము"పై సెలెక్టు కమిటీవారి నివేదికను ప్రవేశపెట్టుచు దీనిని ఉపసంఘమువారి విచారణార్థము తిరిగి పంపవలసినదని ప్రతిపాదించుచు అట్టి ఆవశ్యకతను వివరించిరి. ప్రభుత్వమువారు కొన్ని శరణాలయముల నేర్పరుపవలసినదని సెలెక్టుకమిటీవారు శిఫార్సు చేసిరి. ఇది ప్రభుత్వము వారి ఆదాయవ్యయములకు సంబంధించిన దగుటచే ప్రభుత్వమువారి అనుమతి అవసరము. కాని వారందు కనుమతినొసగలేదు. అందుచే, సెలెక్టుకమిటీవారు శరణాలయముల యేర్పాటునకు సంబంధించిన శిఫార్సుల సవరింపవలసియున్నది. ఇందుకొరకును, మరికొన్ని స్వల్ప సవరణల గావించుటకును చట్టమును తిరిగి ఉపసంఘమువారి విచారణార్థము పంపుట అవసరము.

దివాన్ బహద్దూర్ కేశవపిళ్లగారు ప్రతిపాదనను బలపరచిన పిమ్మట సభవారిచే నంగీకరింపబడెను.

ఉపసంఘపు అధ్యక్షులగు హమీదుఖాన్‌గారు రాజీనామా నొసగుటచే డాక్టరు ముత్తులక్ష్మిరెడ్డిగారిని సెలెక్టుకమిటీకి అధ్యక్షులుగ—శాసనసభాధ్యక్షులు నియమించెను.

హిందూ దేవాదాయ శాసనమునకు సవరణ

1926 సంవత్సరపు హిందూ దేవాదాయ చట్టమునకు దా మసపాదించిన సవరణ చట్టమును చర్చకు తీసికొనవలసినదని ఏ మునుస్వామినాయుడుగారు ప్రతిపాదించిరి.

శ్రీ ఆర్. వెంకటరామయ్యరుగారు ప్రతిపాదన నెదుర్కొనుచు, ఈ చట్టమును చర్చించుట కొరకు సెలెక్టుకమిటీని నియమింపవలెననియు, ప్రజాభిప్రాయమును గనుగొనుటకు ప్రకటింపవలెననియు నుడివిరి.

అర్జునస్వామి ఉడయారుగారు ప్రతిపాదనను బలపరచిరి. ఎ. రంగనాథ మొదలియారుగారు, వెంకట్రామయ్యరుగారు సూచనలను బలపరచుచు ఈబిల్లునందు చాల అవాంఛనీయములగు నిర్ణయములు గలవని నుడివిరి. హిందూ దేవాలయ చట్టమునందలి లోపముల సవరించుటకు తాను మంత్రిగనున్నప్పుడు ఒక చట్టము తయారుచేయబడెననియు కాని ప్రభుత్వము వారింతవరకును దానిని ప్రవేశపెట్టలేదనియు సెలెక్టుకమిటీని నియమించినయెడల వారు లోపముల సవరించుటకు సమగ్రమగు శిఫార్సుల చేయగలరు. ప్రస్తుతము ప్రతిపాదింపబడిన చట్టమునగూడ ప్రమాదకరములగు సూచనలుగలవు. అందొకటి దేవాలయములనుండి కమిటీకి రావలసిన బాకీలను భూమిపన్ను బాకీలవలె వసూలుచేయుట కధికారమొసగుట. ఇట్టి అధికారమొసగుట ప్రజలలో చాల ప్రాతికూల్యమును గలుగజేయును అని రంగనాథ మొదలియారుగారు నుడివిరి.

శ్రీ వి. రామనిహీమణ్యం, శివరావుగార్లు బలపరచిరి.

కుమారస్వామిరెడ్డిగారు ప్రతిపాదనను బలపరచుచు, రంగనాథమొదలియారుగారు ఆక్షేపించిన, సూచనను బిల్లునుండి వదలుకొనుటకు ప్రతిపాదకు డంగీకరించెననియు, అందుచే వెంకటరామయ్యరుగారు తమసవరణను వదలుకొనవలెననియు గోరిరి.

డా. సుబ్బరాయనుగారి ప్రతిపాదనపై, మునుస్వామినాయుడుగారి ప్రతిపాదనపై చర్చ ఫలహారసంతరము వరకు నిలిపియుంచబడెను.

ఆటల చట్టము

మదరాసు ప్రజల ఆటలచట్టమును చర్చించుటకు ఎఫ్. ఇ. జేమ్సుగారు ఒక సెలెక్టు కమిటీని నియమింపవలెనని ప్రతిపాదింపగా నంగీకరింపబడెను. ఈ క్రిందిసభ్యులు ఉపసంఘముగ నియమింపబడిరి (1) గౌ॥ సర్ మహమ్మదు ఉస్మాన్ సాహెబు, (2) అడ్వకేటు జనరలు, (3) శ్రీ ఎ. సాల్దానా, (4) వెంకటపట్టి జమీందారు, (5) రామన్నాయుడు, (6) డేవిస్, (7) సర్ ఏ. పి. పాత్రో, (8) రత్నసభాపతి మొదలియారు, (9) అబ్దుల్ రహీం, (10) జేమ్సుగార్లు.

ఇతర చట్టములు

హిందూ దేవాలయములయందు స్త్రీలను దేవదాసీలుగ దీక్షనొసగుట నంద చేయుట కొక చట్టము నుపపాదించుటకు డా. ముత్తులక్ష్మిరెడ్డిగారు అనుమతిని గోరగా నంగీకరింపబడెను.

మదరాసు ప్రాపైటరీ ఎస్టేటుల గ్రామోద్యోగుల సర్వీసు చట్టము మదరాసు, గ్రామాధికారుల వంశపరంపర్య చట్టమును సవరించుటకుగా నొక చట్టము నుపపాదించుటకు ఎ. రంగనాథ మొదలియారుగారు అనుమతిని గోరగా సభవారనుమతి నొసంగిరి.

దరిద్రుల సహాయ శాసనమును సవరించుటకుగాను ఒక చట్టము నుపపాదించుటకు శ్రీ ఎ. సాల్దానాగారు అనుమతిని గోరగా సభవారంగీకరించిరి.

మదరాసు సిటీ మునిసిపలు శాసనమును సవరించుటకు ఒక చట్టము నుపపాదించుటకు అనుమతి నొసగవలెనని ఎస్. సత్యమూర్తిగారు నోటీసు నొసగియుండిరి. మదరాసు లోకలు బోర్డుల శాసనమును సవరించుటకు నొక చట్టమును ప్రవేశపెట్టుటకు అనుమతి నొసగవలెనని ప్రతిపాదించుటకు ఎ. కాళేశ్వరరావుగారు నోటీసు నొసగియుండిరి. మదరాసు ఎస్టేటులయందు అద్దెలు వసూలుచేయుటకు ఒకచట్టము నుపపాదించుట కనుమతిని గోరుటకు శ్రీమాన్ విశ్వనాథదాసుగారు నోటీసు నొసగియుండిరి. కాని వీరు కాంగ్రెసు ఉత్తరువుల శిరసావహించి, తమ శాసనసభ్యత్వములకు రాజీనామాల నొసగుటచే, వానిని ప్రతిపాదించువారు లేకపోయిరి.

తిరుమంగళయందలి కుష్ఠరోగశరణాలయము

గతసమావేశమున డాక్టరు టి. ఎస్. మల్లయ్యగారుపపాదించిన ఈ క్రిందితీర్మానముపై చర్చ సాగింపబడెను "తిరుమంగళయందలి కుష్ఠరోగశరణాల నిర్వహణమును వెంటనే ప్రభుత్వమువారు తీసికొని, అచ్చటికివచ్చు రోగులకు తగిన వసతులను, వైద్యసహాయమును ఏర్పరుపవలసినదని ఈ సభవారు శిఫార్సు చేయుచున్నారు". కాంగ్రెసుమహాసభ శాసనసభల బహిష్కరింపవలెనని ఉత్తరువుచేయుటచే సభ్యులు రాజీనామా నిచ్చియుండుటచే, మల్లయ్యగారు సభకు వచ్చియుండలేదు.

జేమ్సుగారు ప్రతిపాదనను ఎదుర్కొనుచు, ప్రస్తుతము సదరు శరణాలయమును నిర్వహించుచున్నవారు సరిగనే నిర్వహించుచున్నారనియు, వారిపై మల్లయ్యగారు గావించిన ఆక్షేపణలలో చాలవరకు నిరాధారములైనవనియును నుడివిరి.

దివాన్ బహద్దూర్ ఆరోగ్యస్వామి మొదలియారుగారు, ప్రతిపాదన నెదుర్కొనుచు, శరణాలయమున నన్నరోగులలో చాల అసంతృప్తి వ్యాపించియున్న విషయము నిజమేననియు, అయినను మల్లయ్యగారు శరణాలయ నిర్వాహకులపై గావించిన ఆక్షేపణలలో కొన్ని నిరాధారములైనవనియు, అయినను అవి అంత తీవ్రముగ విమర్శింపదగినవి గావనియు నుడివిరి.

శ్రీ ఎ. సాల్దానాగారు, ప్రతిపాదనపై మాటలాడుచు, ప్రతిపాదకులారోపించిన ఆక్షేపణలలో చాల నిజము గలదనియు, అవి నిరాధారములైనవని జేమ్సుగారూరక పల్కుటలో ప్రయోజనము లేదనియు నుడివిరి. శరణాలయాధికారుల క్రూరదౌర్జన్యములపై రోగులచే నొకరోగి ఆత్మహత్య చేసుకొనెనని మల్లయ్యగారీసభలో నారోపించిరి. వారి ఆరోపణలు నిరాధారములైనవని చెప్పుటకు, ప్రభుత్వమువారింతవరకేవిధమైన నిట్టి విచారణను గావింపక పోవుట చాల అనుమానాస్పదముగ నున్నదని నుడివిరి. ఈశరణాలయముకొరకు ప్రస్తుత మీశరణాలయమునకు నిర్వాహకులున్న క్రైస్తవమిషను కెంత ఎంతయో ఖర్చు పెట్టిరి. ధర్మముకొరకు చేయుచున్నారని జేమ్సుగారు నుడివిరి. ఇది పొరబాటు. ఈ శరణాలయముపై ప్రభుత్వమువారు లక్షలకొలది ద్రవ్యమును ఖర్చు పెట్టుచున్నారు. మిషనరీ లొక్క కాసైనను ఖర్చుపెట్టలేదు.

డా. నటేశ మొదలియారుగారు ప్రతిపాదన నెదుర్కొనుచు మిషనరీలు దప్ప ప్రభుత్వమువారట్టి వైద్యశాలలను నిర్వహింపజాలరని నుడివిరి.

గౌ॥ ఎస్. ముత్తయ్య మొదలియారుగారు ప్రతిపాదన నెదుర్కొనుచు మల్లయ్యగారు గావించిన ఆక్షేపణలో ప్రతి నిరాధారమనియు, మల్లయ్యగారికి సేవా ప్రపంచమున కలుగజేయు శక్తి అపారముగ గలదనియు నుడివిరి.

దివాన్ బహద్దూర్ కేశవపిళ్లెగారు మల్లయ్యగారీ సభలో లేరు గనుక, మంత్రిగారు జేమ్సుగారును అవినయముగ వారిని విమర్శించుట సభ్యమా?

అధ్య — ఆ విషయము గౌరవనీయ సభ్యుల వివేకమునకు వదలి వేయవలెను. శాసనసభ్యుల స్వగౌరవములకు కేశవపిళ్లెగారి వాక్యములను మంత్రిగారు గమనించెదరుగాక.

గౌ॥ ఎస్. ముత్తయ్య మొదలియారు తీవ్రముగాను ఆగ్రహముతోడనే మాటలాడిరి. యథార్థముగ జరిగిన విషయములదప్ప మరేమియు నుడువలేదు.

మంత్రిగారింకను మాటలాడుచు, మిషనరీల పరిపాలన సంతృప్తికరముగనే యున్నదని నుడివిరి. తిరుమంగళయందు, శ్రీ తిగా నొక "వార్డు" నిర్మింపబడెననియు అందు 300 మందికి వసతిగలదనియు, గనుక నికముందు క్రొత్తగా చాలమంది రోగులను చేర్చుకొనుటకు అవకాశము గలుగనున్నదని.

ప్రతిపాదనను వోటునకు పెట్టగా నిరాకరింపబడెను.

రాజప్రతినిధి రైలును భగ్నమొనర్చు ప్రయత్నము

దివాన్ బహద్దూర్ కేశవపిళ్లెగారీ క్రిందితీర్మానము నుపపాదించిరి "రాజప్రతినిధి రైలును భగ్నపరచుటకు గావింపబడిన ప్రయత్నము నీసభవారు ఖండించుచు, రాజప్రతినిధియు వారి అనుచరులును దైవకృప ఉపద్రవమునుండి తప్పించుకొని బయటపడినందులకు కృతజ్ఞతను వెల్లడించుచున్నారు."

కేశవపిళ్లెగారి ప్రతిపాదనను గావించుచు భారతీయుల విజ్ఞానము అహింసాత్మకమైనదనియు, హింస భారత విజ్ఞానమునకు విరుద్ధమైనదనియు, రాజప్రతినిధి రైలుపై జరుపబడిన "బాంబుపేలుడు" దౌర్జన్యము ప్రతివారిచేత ఖండింపదగినదనియు, కాంగ్రెసు నాయకులగు గాంధిమహాత్ముడు గూడ ఖండించెననియు నుడివిరి.

వి. మునుస్వామినాయుడుగారు ప్రతిపాదనను బలపరచుచు ఇర్విను ప్రభువు భారతదేశమునకు మిత్రుడని ప్రశంసించిరి. ఆర్. ఎన్. ఆరోగ్యస్వామి మొదలియారు, బెర్డ్లీ, శ్రీ ఎ. సాల్దానా, వి. ఐ. మునుస్వామిపిళ్లె, ముత్తులక్ష్మిరెడ్డి, పిఠాపురం మహారాజా అబ్దుల్ రహీం, గౌ॥ ఎ. పైట్. శాంబెల్లు, డాక్టరు సి. నటేశమొదలియారుగార్లు బలపరచిరి.

ప్రతిపాదనను వోటునకు పెట్టగా ఏకగ్రీవముగ నంగీకరింపబడెను.

అనాథశరణాలయములు-ప్రభుత్వము

దివాన్ బహద్దూర్ వి. మునుస్వామినాయుడుగారు హాజరులేకపోవుటచే వారికి బదులు సభవారియనుమతిపై, పిఠాపురమహారాజాగారీ క్రిందితీర్మానము నుపపాదించిరి

"ఈ రాష్ట్రమునందలి దిక్కులేని బాలబాలికలను అనాథులైనవారికి, జీవితాధారముల కల్పించుకొనజాలని సకల వయస్కులకును, శరణ్యము నుకల్పించుట కర్తవ్యమను మార్గము నుసరించి విచారణచేసి నివేదిక నంపుటకుగాను వెంటనే ఉపసంఘమును నియమింపవలెనని ఈ సభవారు ప్రభుత్వమువారికి శిఫార్సుచేయుచున్నారు."

డా॥ నటేశమొదలియారుగారు ప్రతిపాదనను బలపరచిరి. సభవారంతట ఫలహారములకు లేచిరి.

దేశీయ ప్రార్థనసమాజము.—ఈ నెల 26 తేది ఆదివారము ఉదయము 8 గం॥లకు పెరంబూరులో బ్రాహ్మసమాజ 19 వ వార్షిక సమావేశము సంబంధముగ ప్రార్థన సలుపబడును 11 గంటలకు బార్గిటవున్ గోవిందనాయునిపేటలో 20 వ వార్షిక సమావేశ సౌందర్యమహాలక్ష్మీ దేవాలయములో విద్యార్థులకు ప్రార్థనకరగతి సమావేశమగును.

ఫోర్టు సెంటుజార్జి గెజట్టు

21—1—1930

పోలీసుశాఖ

రా. సా. టి. ఆర్. నారాయణయ్యంగారు పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం సబ్ డివిజనుకు పోలీసు డిప్టీసూపరింటెండెంటుగా నియమింపబడిరి.

రా. బ్రా. హెచ్. డి. శార్మనగారు మద్రాసు హైకోర్టు [illegible] గా. ఎల్. చార్లెస్ [illegible] గారిస్థానే నియమింపబడిరి.

టి. ఎన్. ఎస్. రాఘవనుగారు కర్నూలుజిల్లా గుంటూరు [illegible] డిప్యూటి కలెక్టరుగా నియమింపబడిరి

ఇ. హెచ్. ఎం. బవర్ గారు లెజిస్లేటివ్ అసెంబ్లీ మెంబరు పదవికి రాజీనామా గవర్నరుజనరలుగారు అంగీకరించిరి.

న్యాయశాఖ

లెజిస్లేటివు అసెంబ్లీ సభ్యత్వమునకు శ్రీయుత టి. ప్రకాశంగారొసగిన రాజీనామా గవర్నరు జనరలుగారిచే అంగీకరింపబడినందున, వారిస్థానే సంకొరకిని 20-3-1931 తేదిలోగా యెన్నికోవలసినదిగా తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల [illegible] మహమ్మదీయేతర నియోజకవర్గమునకు గవర్నరు జనరలుగారు ఉత్తరవు గావించియున్నారు.

లెజిస్లేటివు అసెంబ్లీ సభ్యత్వమునకు శ్రీయుత ఎస్. శ్రీనివాసయ్యంగారొసగిన రాజీనామా గవర్నరు జనరలుగారిచే అంగీకరింపబడినందున, వారిస్థానే సంకొరకిని 20-3-1930 తేదిలోగా యెన్నికొవలసినదిగా మద్రాసు నగర మహమ్మదీయేతర నియోజకవర్గమునకు గవర్నరు జనరలుగారు ఉత్తరువుగావించియున్నారు

పై యెన్నికలకు యీక్రింది తేదీలు నిర్ణయింపబడినవి

అభ్యర్థుల నామినేషను	31-1-30 తేది లోగా
నామినేషనుల పరిశీలన	3-2-30
పోలింగు	6-3-30

లెజిస్లేటివు అసెంబ్లీ సభ్యత్వమునకు రాజీనామానొసగిన లెఫ్టినెంటు కర్నలు ఎచ్. ఎల్. [illegible] గారిస్థానే [illegible] అలెగ్జాండరు గారు మద్రాసు యూరోపియను నియోజకవర్గముచే ఎన్నుకోబడిరి.

రివిన్యూ శాఖ

కె. ఎస్. [illegible] గారు సర్వే డైరెక్టరుగా నియమింపబడిరి.

[illegible] శాఖ

కె. రంగస్వామి నాయుడుగారు ఏలూరు [illegible] సబ్ డిప్టీ రిజిస్ట్రారు ఉద్యోగముతో పాటు రాజమండ్రి డిప్టీ రిజిస్ట్రారు ఉద్యోగముకూడ నియమింపబడిరి.

ఎస్. శ్రీమూర్తిగారు అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసరుగా నియమింపబడిరి

పరిశ్రమల బోర్డు సభ్యత్వమునకు రాజీనామా నొసగిన [illegible] టి. రైట గారి స్థానే [illegible] కంపెనీకి చెందిన ఎ. హెచ్. [illegible] గారు మద్రాసు [illegible] ఎన్నుకొనబడిరి.

స్థానికస్వపరిపాలనశాఖ

లెఫ్టినెంటు [illegible] గారు మద్రాసు [illegible] ఈ జనవరి [illegible] తేదీవరకు నియమింపబడిరి.

ఖాన్ సాహెబ్ మహమ్మదు అబ్దుల్ [illegible] గారు [illegible] మునిసిపలు కౌన్సిల్లరుగాను, సి. వి. నరసింహయ్యగారు [illegible] ప్రభుత్వమువారిచే నియమింపబడిరి.

ఎన్. పంచపకేశగారు అనంతపురం జిల్లా సభ్యునిగా [illegible] బోర్డుచే ఎన్నుకోబడిరి.

రావు బహదూర్ వెంకటరంగరాయణింగారు చంద్రగిరి తాలూకా బోర్డు ప్రెసిడెంటుగా ఎన్నుకోబడిరి

విద్యాశాఖ

ఎం. కృష్ణమోహనుగారు మద్రాసు లా కాలేజి ప్రిన్సిపాలుగా నియమింపబడిరి

కె. రాఘవేంద్రగారు మద్రాసు యూరోపియను స్కూల్సు ఇన్స్పెక్టరుగాను, అమెంబాలు రామారావుగారు చిత్తూరు జిల్లా ఎడ్యుకేషనలు ఆఫీసరుగాను నియమింపబడిరి.

ఎమ్. జె. ఆర్. [illegible] గారు గుంటూరుజిల్లా [illegible] ఎన్నుకోబడిరి

ఇన్కంటాక్సు శాఖ

[illegible] గోపాలయ్యరుగారు ఇన్కంటాక్సు అసిస్టెంటు కమీషనరుగా నియమింపబడిరి.

దేశీయవార్తలు

తిరువాంకూరు శాసనసభ

బాల్యవివాహ నిషేధ శాసనమును గురించి తీర్మానము

తిరువనంతపురము, జనవరి 23 — రేపు తిరువాంకూరు శాసనసభా సమావేశము ప్రారంభించును. ఈ సమావేశములో గొనిరాబడు తీర్మానములలో ముఖ్యమైనది, శ్రీయుత ఏ. జే. జానుగారిచే ప్రతిపాదింపబడునదియే. బ్రిటీషు ఇండియాలో విధిగా గావింపబడిన బాల్యవివాహ నిషేధశాసనమును తిరువాంకూరు సంస్థానములో కూడా అమలుపెట్టుటకు ప్రభుత్వమువారు వెంటనే ప్రయత్నింపవలెనని తీర్మానము కోరుచున్నది.

జనసామాన్యమునకు [illegible] భాషలన్నిటిలోను పత్రికలను [illegible] తీర్మానము గొనిరాబడెను

తిరువాంకూరు వార్తాపత్రికా శాసనమును రద్దుపరచవలయునని శ్రీయుత ఏ. ధనుపిళ్లెగారొక తీర్మానము గొనిరా సంకల్పించియున్నారు (అ. ప్రె)

మణిలాల్ కొఠారిగారి సత్యాగ్రహము

మార్వీ సంస్థానాధికారుల విచిత్రవర్తనము

జన 23 వ తేదీని వంకనేరు నుండి శ్రీయుత మణిలాల్ కొఠారీగారు అసోసియేటెడ్ ప్రెస్సు వారికి క్రిందిసంగతులు తంతిమూలకముగా దెలియజేసినారు. — మణిలాల్ కొఠారీగారును, వారి సత్యాగ్రహులును 22 వ తారీఖున వంకనేరు సంస్థాన పోలీసువారిచే నా సంస్థానము నుండి బలవంతముగా బయటకు గొనిపోబడిరి. అంతట మార్వీసంస్థాన సరిహద్దులకడనున్న అనియారీ గ్రామమునకు చేరువను గల ధర్మశాలలో కొఠారీగారును మిత్రులును విశ్రాంతి కైకొనిరి. ఆ గ్రామములో ప్రవేశింపవలదని యధికారులు వీరల కాజ్ఞ యొసంగిరి. రాత్రి పోలీసుయుద్యోగస్థుడొక డరుదెంచి సంస్థానమునుండి వెంటనే వెడలిపొమ్మని సంస్థానమువారి యాజ్ఞయని ముఖ్యముగా వీరలకు దెలిపిరి. ఈ యాజ్ఞకు తాము కట్టుబడియుండజాలమని కొఠారీగారు యుద్యోగస్థునికి దెలియజేసిరి. అంతట నొక పోలీసుయుద్యోగస్థుడేతెంచి వారిని వెంటనే వెడలిపొమ్మని బలవంతపెట్టసాగెను. కాని కొఠారీగారు లొంగలేదు.

ప్రాతఃకాలముననే లేచి కొఠారీగారును మిత్రులును [illegible] గ్రామపోలీసులు వారికి యడ్డునిలచి, ముందుకు పోనియ్యలేదు. 10 గంటలసమయమున సంస్థాన పోలీసు యుద్యోగులు [illegible] కొఠారీగారిని [illegible] అప్పటికిని [illegible] కొఠారీగారు [illegible] లేదు. అంతట వీరందరును [illegible] ప్రాతఃకాలమునందే [illegible] అప్పుడు రెండుగంటలసేపు [illegible] విడిచి, విడిగా [illegible] సాపమునకే [illegible]. (అ. ప్రె)

[illegible] శాఖ

[illegible] బెజవాడ [illegible] డి. ఎస్. కృష్ణస్వామయ్యరుగారు కృష్ణా సెంట్రలు [illegible], సి. బాలకృష్ణమూర్తిగారు గోదావరి [illegible] నియమింపబడిరి.

13-వ పేజి తరువాయి

ది 15-12-29 తేదీని శ్రీరామ [illegible] గ్రంథాలయములో బ్రహ్మశ్రీ డాక్టరు కోకా వెంకట సుబ్బారావు నాయుడుగారి అధ్యక్షతను [illegible] మహాసభ జరుపబడెను.

ది 26-12-29 తేదీన కోయంబత్తూరు జిల్లా ఎడ్యుకేషనల్ కౌన్సిల్ ప్రెసిడెంటుగారగు బ్రహ్మశ్రీ సి. యం. రామచంద్ర శెట్టియారుగారు [illegible] ఉపన్యసించిరి.

ది 5-1-30 తేదీని బ్రహ్మశ్రీ శాస్త్రి వీరభద్రయ్యగారి అధ్యక్షతను పౌరమహాజనసభ జరుపబడెను. రాజమహేంద్రపురవాస్తవ్యులగు [illegible] ఘంటాకంకణ బిరుదాంకితులును, ఆంధ్రభాగవతోత్తములు నగు బ్రహ్మశ్రీ శ్రీమురదాసుగారు స్వదేశీ వస్త్రధారణము గురించి గంభీరోపన్యాసము నొసంగిరి

ఈ గ్రంథాలయాభివృద్ధికై వివాహాది శుభకార్యములయందు ధర్మము లొసంగిన దాతలకును, పుస్తక రూపమున విరాళము నొసంగిన యీక్రింద వ్రాయబడిన మహనీయులకును గ్రంథాలయ పక్షమున కార్యదర్శి [illegible] పూర్వక వందనము లర్పించుచున్నాడను.

హిందీవ్యాసంగసభ - కాకినాడ

హిందీసంభాషణాభివృద్ధికొరకు ప్రతిచాంద్రమాన శుద్ధ పాడ్యమినాడు రాత్రి 7-30 మొదలు 9 వరకు హిందీ [illegible] శ్రీ పెండ్యాల [illegible] రామకృష్ణయ్య వెంకటనారాయణ సోదర [illegible] హిందీ భాషాభిమానముగల ప్రతివారికిని ఈ భాషయందు సంభాషించుటకు అవకాశము గలదు.

కావున దేశీయభాషయగు హిందీయందు ఉత్సాహముగల వారందరు, ఈ సభకువచ్చి భాషాభ్యాసము చేయుటయేగాక మా ఉత్సాహవర్ధకులగుదురుగాక యని కోరుచున్నాము.

కె. ఎం. కృష్ణమాచారి (విశారద్)

భవిష్యత్ ప్రాథమిక విధానములు

[illegible] ప్రగతి [illegible] చిన్న తనము నుండియు, యిట్టి [illegible] అలవాటుపడిన వారిని, [illegible] వారికి చేతనైన పని చేయించుటచే నుండిరి. కాంగ్రెసువారి విధానము [illegible] ప్రజలలో [illegible] గ్రామములలోని [illegible] వారినిగూడ [illegible] సహాయపడునట్లు చేయవలయును. ఎల్ల ప్రజ [illegible]

[illegible]

[illegible] వారు దొరకదురా లేదా [illegible] బాధించు చున్నది

వల్లూరి సూర్యనారాయణరావు

సౌత్ ఇండియన్ రైల్వేకంపెనీ లిమిటెడ్

(ఇంగ్లాండులో ఇన్‌కార్పొరేట్ చేయబడినది)

టెండరు నోటీసు

1930 సం॥ ఏప్రిల్ 1 వ తేదీ నుండి 12 మాసములవరకు కడప లేక నక్కీర్లను సప్లయి చేయుటకు కంట్రాక్టు —

1930 సం॥ ఏప్రిల్ 1 వ తేదీనుండి 12 మాసములు కడప లేక నక్కీర్లను సప్లయిచేయుటకు కంట్రాక్టు ఇవ్వబోను బడినవారికి తమ టెండర్లను, సౌత్ ఇండియన్ రైల్వేకంపెనీ లిమిటెడ్, తిరుచినాపల్లి చీఫ్ ఇంజనీరుగారికి 1930 సం॥ ఫిబ్రవరి నెల 12 తేది సాయంకాలము 3 గంటలలోగా పంపవలెను. వివరములు టెండరుఫారములు చీఫ్ ఇంజనీరుగారివద్ద రు 2/-లకు దొరకును. వసూలుసొమ్ము మాత్రం తిరిగి యివ్వబడదు.

చీఫ్ ఇంజనీయరుకు ప్రత్యేకముగ గాని, యున్న టెండర్లలోగాని లేక కొన్నింటిని గాని త్రోసివేయుటకు సంపూర్ణ యధికారము కలిగి, తక్కువలేక ప్రత్యేక టెండరు అంగీకరింపవలెనను నిర్బంధములేదు. కొన్నింటిని గాని లేక యన్నిటిని టెండర్లను అంగీకరించరు.

తిరుచినాపల్లి,
17 జనవరి 1930

కావలెను

పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరు తాలూకాబోర్డు ఏరియాలోనున్న యూనియన్ నడుపబడుచున్న రూరల్ డిస్పెన్సరీలో పనిచేయుటకు నెం. 1కి 30-0-0 లు జీతముమీద మగ్గురు మంత్రసానులు కావలెను. వీరు యోగ్యతకలవారు మాత్రమే దరఖాస్తులు చేయవలెను. గవర్నమెంటువారు మంత్రసానులకు ఏర్పాటుచేసిన క్లాసు కోర్సు గాని పూర్తిచేసి పనిచేసిన యోగ్యతాపత్రములు దరఖాస్తులో వారి వారి యోగ్యతలు, వారికి యిదివరలోనున్న అనుభవము, వయస్సు, కులము మొదలగు వివరములు తెలుపవలెను. దరఖాస్తులు ది 31-1-30 తేది సాయంకాలములోపుగా యీదిగువ చిరునామాకు చేరవలెను.

1 పూళ్ల
2 గుండుగొలను
3 దర్శిపర్రు } బుందా వెంకటసుబ్బాయి,
ప్రెసిడెంటు,
ఏలూరు తాలూకాబోర్డు

జాతక మార్తాండము

8వ భాగము అచ్చు తయారైనది. యిందు ఏలగ్నమందు ఏగ్రహము ఎక్కడనుండిన యే యే ఫలములనిచ్చునో అదియంతయు మేషలగ్నమాదిగాయిదు మీనలగ్నము అంతవరకు యావత్తు ఫలములు సంపూర్ణముగా శ్లోకార్థములతో వ్రాయబడినవి. వెల రూ 1-8-0. పోష్టు ఖర్చులు వేరు.

ఆకెళ్ల వెంకటశాస్త్రి, గోపాలపురం,
కొత్తపేటపోష్టు, గోదావరిజిల్లా.

105-2

మదరాసు మార్కెట్ రిపోర్టు

(24-1-30)

సీమదిగుమతి దినుసులు

ఇరుపది గజముల పీస్ ధరలు రు.అ.పై

గ్లాసుతెల్ల.—"మాంచెస్టరురకం" 22 × 22 (బి) రు 7-15-0 సాధారణరకము రు 7-5-0 "సింహము" 22 × 22 (బి) రు 7-11-0 సాధారణరకము రు 7-1-0 "ఇంజను" 22 + 22 (బి) రు 7-11-0 "సింహము పాము" 22 + 22 (బి) రు 7-10-0 సాధారణరకము రు 7-0-0 "ఆమెరికా" 22 + 22 (బి) రు 7 11-0

దళసరి.—"మాంచెస్" 22 + 22 (బి) రు 9-0-0 సామాన్యరకము రు 7-15-0 "సింహము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-10-0 "సింహము, పాము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-9-0 "ఆమెరికా" 22 + 22 (బి) రు 8 6-0 సామాన్యరకము రు 7-8-0 "ఏనుగు" 22 + 22 (బి) రు 8-5-0 సామాన్యరకము రు 7-7-0.

వలయములు.—1708 (సెట్) రు 12-0-0 1508 రు 11-8-0 1808 రు 10-10-0 నై 4 రు 6-7-0 నై 5 రు 7-8-0 78078 రు 7-9-0 టి. టి 78 రు 7-10-0

నూలు

40 నెంబరు (సీమ 5 పౌ కట్టలు)—టూలి రు 5-6 6 చలువ (కోరా) చలువ (ఎసిటి క్యాట్) రు 6-12-0 చలువ (నాగరకం) రు 6-0-0 చలువ (గుస్తి) రు 6-5-0 చలువ (గ్రద్దతెంచా) రు 6-0-0 వస్త్రగుత్తము (ఎఱ్ఱ) రు 7-6-0 జే. రల్ ఓక్ స్ట్రీట్ అనాని రు 8 1-0.

40 జపాను (పదిపౌనులకట్ట) అయిదు నక్షత్రముల గోల్ బార్ రు 10-10-0. రెమటి రు

60 సీమ (5 పౌనులకట్టలు)— అవర తెర రు

జే. (ఎఱ్ఱ) "సాల్టెంతల" మూర్కు రు

పరమగారంము రు 8-3-6 ఎద్దుగడిచియురము	రు 7-10 0
పాల్లుపట్టు	రు 8 0 0
పెన్సిలు	రు 7-12 0
సిరాబుడ్డి	రు 8-0-0
తెల్ల "కంగారు"	రు 9-13-0
ఇండియా (బిటాని మూరుక్కు తెల్ల	రు 9-13-0
2/64's Rs 8-6-0	
ఇత్తడిరేకులు—(డిడ్ తెల్)	రు 244-0-0
డిటో (బ్రూవ రకం)	రు 238-0-0
రాగిరేకు	రు 329-0-0
డిటో	రు

సిమెంటుపీపా వెల:—

సిమెంటు ("సెయ్యి") రు 11-2-0 జర్మన "స్టార్" రు జర్మన "టవర్" రు 9 8 0

దక్కారమూలరయొక్క ధర:—

జావా "కబి" రు 23-15-0, ఫిబ్రవరి 23-12-0, మార్చి రు 23-12 0 ఏప్రిల్ రు 23-12-0

వేరుసెనగ నూనె

సీసా ఆఱు రు 90

ఆముదము

(మిల్ టెలిపి) రు 99, టు రు 100.

పదునుచేసినతోలు రతి 1-కి ధరలు

ఆవుతోలు (8 టు 9) "ఆఫ్‌కంట్రేడ్"	రు 0-14-0	టు	0-14 6
" (కేరళ) "	రు 1-0 9	టు	1-1-0
" (7-9) తెంగుకూర్చు	రు 0-14-6	టు	1-0-0
" (కేరళ)	రు 1-1-8	టు	1-1 6
" 6½ టు 8½ దెబ్బలచ్చు	రు 0-14 6	టు	1-0 3
" (6 టు 7½) విజయనగరము	రు 0-15-0	టు	1-0 6
" (7 టు 7½) ఏలూరు	రు 0-15 0	టు	0-15-3
గొర్రెతోలు	రు 0-9-6	టు	0-9-9
గొర్రెపిల్లతోలు	రు 1-0 9	టు	1-1-6
పులితోలు	రు 1 9 6	టు	1-11-6
మేకతోలు (పదునుచేసినది) "ప్రైము"	రు 2-6-0	టు	2-8 6
" " "మీడియము"	రు 2-5-0	టు	2-6 0
గొర్రెతోలు " "ప్రైము"	రు 2-10-0	టు	2-11 0
" " "మీడియము"	రు 2-4-0	టు	2-7-0
" " "మటివాడ మీడియము"	రు 2-0-0	టు	2-3 0

వెండి బంగారముల ధరలు

సవరను 1 కి (టోకుధర)	రు 18-6 0
బంగారము (ఇంగ్లీషుబార్) తులం 1 కి	రు 21-11-0
" (మిటు బార్)	రు 21-6-0
వెండి బార్ 100 తులములు	రు 50-10-0

శ్రీ తిరుపతి తిరుమల వేంకటేశ్వరస్వామి కైంకర్యవిజయము

రథసప్తమినాడు తిరుపతిలో వైశ్యులకు సమారాధన

చిత్తూరు జిల్లాయందు గల కలియుగవైకుంఠమనదగిన శ్రీతిరుపతి తిరుమలయందు శ్రీ వేంకటేశ్వరస్వామివారికి రథసప్తమి రోజున జరుగు బ్రహ్మోత్సవ వాహనసేవల సందర్భమునకు విచ్చేయు యాత్రికవైశ్యసోదరులకు కీర్తిశేషులైన శ్రీ బావాజీగారి సత్రమునందు యిదివరకు 11 సంవత్సరములుగ జరిగిన ప్రకారము యీ 1930 సంవత్సరం ఫిబ్రవరినెల 4, 5, 6, తేదులందు సమారాధనము జరుపబడును. అప్పుడు వైశ్యబాలురకు ఉపనయనములు జరుపబడును. ఇష్టముగలవారు 1 2 30 లోపల సంపూర్ణ వివరములకు శ్రీ తిరుపతి గారి పేరిట విన్నపము పంపవలెను. ధనసహాయము చేయగోరువారు కూడ పంపప్రార్థితులు.

కడచిన సంవత్సరపు జమఖర్చు లెక్కలు 1930 వ సంవత్సరపు కాలెండరుగా ఆ ప్రింటింగు చందాదారుల కందరకు పంపబడినది. ఇతరులకు కావలెనన్న వారికి పోస్టేజి ఖర్చులకు 3 అణాలస్టాంపులు పంపినచో పంపబడును.

ఆర్యవైశ్యసంఘమువారు, చిత్తూరు.

కడప

(మా విలేఖరి)

కడప తాలూకాబోర్డు

జనవరి 20 — పై తాలూకాబోర్డు మీటింగు 17-1-30 తేదిన కడపతాలూకాబోర్డు ఆఫీసు హాలులో మ-రా-రా-శ్రీ ... సుబ్బారెడ్డిగారి అగ్రాసనమున జరిగెను ప్రోగ్రాము ప్రకారము తమ బోర్డులో పనిచేయు ఆనేకమంది అనుభవములకు ... 1930-31వ సంవత్సరపు బడ్జెట్టును కడపజిల్లాబోర్డు ప్రెసిడెంటువారికి పంపుటకు పాస్ చేయబడెను

పంచాయతికోర్టు ఎలెక్షను

కడప పంచాయతికోర్టులో ఖాళీగా నుండిన రెండు ... పదవులకు యీవరకే నలుగురు నిలచిరి వారిలో పోటీకాయిన యిద్దరును పోలింగు... అప్పటికప్పుడే తాను నోటీసు లేక పూర్వమయినవన్ని ... సరిగా యియ్యలేదనియు మరివారిలో నొకరి పేరు కాండిడేటు లిస్టులో చేరలేదనియు అప్పీలుచేసిరి ఆయాన పై రెండు స్థలములకు ఎలెక్షను 18-1-30 తేదిన యేర్పాటు చేయబడెను ముందు గెలిచిన యిద్దరును యీసారి నిలువనందున ... గోవిందస్వామి ... యున్నట్లు ...

డిస్ట్రిక్టు కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్

18-1-30 తేదీ పూర్వము 8 గంటలకు పై ఫెడరేషన్ యొక్క (డైరక్టర్లు) బోర్డు అఫ్ మ్యానేజిమెంటువారు ఫెడరేషన్ ఆఫీసులో కూడిరి. ఫెడరేషన్ అధ్యక్షులగు మ రా శ్రీ ... పరశురామరావుగారు రాజీనామా ఇచ్చినందున మ రా శ్రీ ... నారాయణస్వామిగారిని మీటింగుకు అధ్యక్షులుగా ఎన్నుకొనిరి

ప్రోగ్రాములోని విషయములు చర్చింపబడినవి ... ... గురించి విశేషచర్చ జరిగినది అనంతపురములో ... రాయలసీమ కో ఆపరేటివు ట్రైనింగు యిన్స్టిట్యూటు యొక్క ఖర్చులకుగాను యీ ఫెడరేషన్ సంవత్సరమునకు రు 50-0-0 లు యిచ్చుటకు సమ్మతించినది 1930-31 సంవత్సరమునకు ప్రాతివారగు మ. రా శ్రీ పరశురావు ... సుందరరావుగార్లను ప్రెసిడెంటు, కార్యదర్శిగా ఎన్నుకొనిరి మ రా. శ్రీ సత్యనారాయణ, వెంకటాచారి, శేషాచార్లు మరి ప్రెసిడెంటు, కార్యదర్శిగార్లు ఎక్జిక్యూటివు కాడిగా ఎన్నుకొబడిరి.

సాయంత్రము 3 గంటలకు పై ఫెడరేషన్ జనరల్ బాడీ మీటింగు మ-రా-రా శ్రీ ... అధ్యక్షతన జరుగగా బోర్డు అఫ్ మానేజిమెంటు సమ్మతించిన విషయములు ఆమోదింపబడినవి ... కొన్ని మార్పులు చేయబడినవి

మ-రా-రా-శ్రీ ... తాలూకాబోర్డు ప్రెసిడెంటు ... శేషారెడ్డిగారును, రాజంపేట తాలూకాబోర్డు ప్రెసిడెంటు ... రెడ్డిగారున్ను కడపజిల్లా ... 1930-31 గాను నిలుచుచున్నారు విశేష ప్రయత్నము చేయుచున్నారు

... తాలూకా బోర్డు ప్రెసిడెంటు మ-రా-రా-శ్రీ ... గారు ... కలెక్టరుగారు ... తెలియుచున్నది

... హత్యకేసు

కడప ... జరిగిన హత్యకేసు 15-1-30 కిని ముగింపబడి ... ప్రతివాదులలో ... విధింపబడెను

నోటీసు

బెజవాడ గాంధినగరములో నివేశనస్థలములు

పురపాలక యెస్టేటువారికి చెందిన ... నివేశనస్థలము ... 8-0 ల మూలాన 50 గజముల చొప్పున ... లాట్లుగా ది 20-1-30 తేదీనుండి ప్రతిదినం వుదయం 7 ఘంటలనుండి 11 ఘంటలవరకు, సాయంత్రము 4 గంటలనుండి 6 గంటలవరకు ... వేలం వేయబడును

ముఖ్యముగనింపు ... కను వివరములు తెలిసికొనదలచువారు, ... కృష్ణమూర్తిగారు, ... బెజవాడ ... తెలిసికొనవచ్చును.

పురపాలక యెస్టేటు, మా ... } అంగర లక్ష్మీపతిరావు, ... ఆర్సిస్టెంటు.

Printed and published by K. Nageswara Rao Editor Andhrapatrika Power Press, 6 & 7 Thambu Cherty Street Madras